
ఆంధ్రసచిత్రవ … పత్రిక



ప్రత్యేక **త్రిగుణాచర్యతో**

గూడియున్న **మెక్లీన్స్**


పెరాక్సయిడ్ టూత్ పేస్టు



1

చాలా బాగుగా
* శుభ్రపరచును!


ప్రత్యేకంగా మెక్లీన్స్‌లోనున్న 'లైపాయిడ్' సాల్వెంట్ మీ పళ్ల మీద యేర్పడుచుండే—మురికిని క్రిములను గలిగియుండే పాచి పొరను నిర్మూలించును. ఈ పొరను కరిగించుటవల్ల మెక్లీన్స్ మీపళ్లను బాగుగా శుభ్రపరచును.



2

చాలా బాగుగా
* తెలుపుజేయును!

మెక్లీన్స్‌లోనున్న ప్రసిద్ధమైన "పెరాక్సయిడ్" మీ పళ్లకు గల వికృతమైన డాగులను, గారపట్టిన రంగును తొలగించును—అందువల్ల వాటిని మెరిసేటట్లు తెల్లగా జేయును.



3

* బాగుగా కాపాడును!

మీరు మెక్లీన్స్‌ను స్వయముగా వాడి దానియొక్క సుప్రసిద్ధమైన రుచిని తాజాదనమును కనుగొనండి. ఇది పనుచిగుళ్లను ఉత్తేజ పరచి, దంతక్షయమును కలిగించే క్రిములను నిర్మూలించును.



బాగుగా పరిశుభ్రపరచును + బాగుగా తెలుపుజేయును + బాగుగా కాపాడును

ఈ మూడు గుణముల సుప్రసిద్ధమైన కూడిక మీకు త్రిగుణ చర్యను గలిగించును, ఇది మెక్లీన్స్‌లోమాత్రమే ఉన్నది!

అతి శుభ్రమైన, అతి తెల్లని, అత్యారోగ్యవంత మైన పళ్లకోసం.. నేడే మెక్లీన్స్ కొనండి!


హైదరాబాదు విశేషాలు

ప్రాంతీయభాషలో పరిపాలన: ప్రభుత్వ వైఖరి మారాలి

క్రొత్త మంత్రులు ఇప్పుడిప్పుడే పదవుల వహిస్తున్నారు, కొంతకాలంగా క్లిష్టంగా పరిణమించిన కొన్ని సమస్యలను ధైర్యంగా, సాహసంగా ఎదుర్కోవలసి వున్నది. ఆకాశాన్నంటుతున్న ఆహార ధాన్యాల ధరలు, హారతి కర్పూరంలా అదృశ్యమవుతున్న పంచదార, భూమ్యాదాయానికి గరిష్ఠ పరిమితి, రివిన్యూబోర్డు రద్దు, ప్రాంతీయ కమీషనర్ల నియామకం, నిర్లక్ష్యం చేయబడిన కోస్తాజిల్లాలు—ఈ సమస్యలన్నీ కొంతకాలంగా ప్రభుత్వాన్ని వెంటనంటుతున్నాయి, తుదినిర్ణయాలు చేసే బాధ్యత వీరి పాలనే పడింది. అయితే ఆకలిబాధ అంటే ఎటువంటిదో, పేదసాదల కష్టాలంటే ఎటువంటివో ఆకళింపుచేసుకున్న శ్రీ సంజీవయ్య ఇప్పుడు ముఖ్యమంత్రి. వీరి ఆధ్వర్యాన పరిపాలనా నిర్వహణకు ఉపక్రమించిన మంత్రివర్గం. కొత్తవ్యక్తిత్వంతో పరిష్కార మార్గాలను రూపొందించుకుంటుందని ప్రజలు ఆశించడంలో వింతఏమీ లేదు.

శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రి అవడంతోటే ఇతరవర్గాలకన్నా రాజధాని నగరంలోని పేదసాదలు, హరిజనులు, కార్మికులు, ఎంతో సంతోషించారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక గతమూడేళ్ళలో రాజధానిలో ఆయనచూడని పేదల వాడలేదంటే అతిశయోక్తికాదు. తీరిక వెళ్ళమానీ, వెళ్ళితే అందరిలాగానే ఆయన్నీ వాళ్ళు చూసేవారు. చూసినచోటల్లా ప్రజల వీధి గతులు బాగుపడటానికి, పాఠశాలకో, ఆస్పత్రికో, సమాజమందిరానికో తృణమో పణమో మంజూరుచేయించారు. మంత్రిగా ఉన్నప్పుడు ఎవ్వరువెళ్ళినా దర్శనానికి వీలు లేదనలేదు. ముఖ్యమంత్రిగా కూడా సమాజం పక్షానగాని, వ్యక్తిగతంగాగాని, తనను కలిసి, కష్టసుఖాలను మనవిచేసుకుంటే 'వీలులేదు' అనేమాట 'నానోటవెంబడి రాదు' అనే అనుకుంటున్నాను, అని ఆయన నిర్మాణ కార్యకర్తల సభలో ప్రకటించారు. ఆయన ముఖ్యమంత్రి కావడం వర్గోదయ సమాజస్థాపన జయంగా భావిస్తున్నామన్నవారికి ఆయన చెప్పిన సమాధానం: 'వ్యక్తి ఎవరువచ్చినా సిద్ధాంతాలు ప్రధానం. పవిత్రమైన సిద్ధాంతాల విజయమే ప్రధానంగాని వ్యక్తులు నిమిత్తమాత్రులు.'

ఒకటి రెండు సందర్భాల్లో తప్ప తొలుత మీద కొత్త మంత్రులు ఇంతవరకు వాక్స్వాతంత్ర్యత ప్రదర్శించక, కార్యశూరతను ప్రదర్శించడానికి చిత్తశుద్ధితో యత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. ఆహారధాన్యాల ధరలు తగ్గించడానికి, పంచదార లభ్యమయ్యేట్లు చెయ్యడానికి, ఆహారశాఖామంత్రి తంటాలుపడుతున్నారు. అయితే ఎందరో మహామహులు పిల్లిమంత్రాలు కొట్టిన ఈ సమస్యల్లో వీరు ఎంతవరకు కృషితో జయాన్ని సాధిస్తారో శ్రద్ధగా నిరీక్షించ



రిపబ్లిక్ దినోత్సవంనాడు సికింద్రాబాదు పెరేడ్ గ్రౌండ్సులో సైనిక విన్యాసాలు తిలకిస్తున్న

ఆంధ్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచార్

★ హైదరాబాదు విశేషాలు ★


జరిపించే గాని తొందరపడి ఏమీ చెప్పడానికి లేదు.

రాష్ట్రంలో సర్వసర్వత్రా 22 కోట్ల రూ. లతో తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలానికి ఉచిత నిర్బంధవిద్య ప్రవేశపెట్టడానికి విద్యా మంత్రి సంకల్పించారు. సంకల్పం ప్రశంస నీయమే. ఆచరణమీద ఈ కార్యక్రమ సాఫల్యం ఆధారపడి ఉంటుంది. ఉన్నత పాఠశాలల్లో విద్యను ప్రాంతీయభాషలో గరపుతున్నా, విశ్వవిద్యాలయాల స్థాయిలో గూడా తెలుగులో బోధనకు విద్యామంత్రి పూనుకోవలసి వుంటుంది. వీరు ఇంతవరకు ప్రకటించిన అభిప్రాయాలు చూస్తే, విశ్వవిద్యాలయాల స్థాయిలో ప్రాంతీయ భాషలో బోధనకు ఇంతలో సంసిద్ధమయ్యేట్లు లేదు. పాఠ్య గ్రంథాలు, పారిభాషిక పదాలు లేవని వీరి వాదము. 'పెళ్ళి అయితే కాని పిచ్చి కుదరదు. పిచ్చి కుదిరితే కాని పెళ్ళి కాదు.' అన్నట్లు ఉంది ఈ సమస్య.

ఇంతవరకు ఈ విషయంలో విద్యాశాఖ ఈ పని తమదిగాదనీ, విశ్వవిద్యాలయాలదే పని చెబుతున్నారు. ఈ వైఖరిని మార్చుకుంటే తప్ప రాష్ట్రములో తెలుగులో పరిపాలనను సాగిస్తామని చేసిన పవిత్రమైన నిర్ణయము సార్థకము గాజాలదు.

రాష్ట్రములోని పన్నెండు జిల్లాలలో తాలూకా స్థాయిలోను, అంతకు తక్కువ స్థాయిలోనూ తెలుగులో ప్రజలతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ప్రశంసనీయమైనది. అయితే ఇది సరిగా జరగాలంటే జిల్లా స్థాయిలో గూడా పరిపాలన తెలుగులో జరగాలని ఇంతవరకు ఈ సందర్భములో ప్రభుత్వము చేస్తున్న కాలహరణ విధానానికి స్వస్తి చెప్పాలి. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రము వచ్చి ఆరేండ్లు, అయినా, భాషా రాష్ట్ర స్థాపన ఉద్యమములో ఆంధ్రులదే అగ్రతాంబూలమయినా తెలుగులో పరిపాలన జరపడానికి సరియైన ప్రయత్నాలు జరగలేదు. తెలుగు సంక్షిప్త లిపి సంస్కరణకు ప్రభుత్వమువారు నియమించిన సంఘం నివేదిక ప్రభుత్వంవారి అలమార్లలో నిద్రపోతోంది. ముద్రణ లేఖిని సంస్కరణకు సంఘాలమీద సంఘాలు పడుతున్నా శీఘ్రమైన నిర్ణయం జరగలేదు. లిపి విషయములో ఇప్పుడు నియమించిన సంస్కరణ సంఘంవారి సిఫార్సు ప్రకారము కన్నడం లిపికి, తెలుగు లిపికి ఒకటే లిపి కావాలంటే ఏండ్లు తరబడి ఆగాలి. తెలుగులో పరిపాలన సాగించడానికి ఏమి చర్యలు తీసుకోవాలో తెలపడానికి ప్రభుత్వము ఇంతవరకు నియమించిన అధికారుల తెలుగుపాండిత్యాన్ని చూస్తే, నిజముగా తెలుగులో పరిపాలనజరగడానికే ఈపని ప్రభుత్వము చేసిందా, లేక జరగకపోవడానికి చేసిందా అని సందేహపడక తప్పదు. వ్యవహార పదకోశ నిర్ణయములో గూడా ఆ సంఘంవారు శీఘ్రంగా కాక, ఆధునికతను ప్రదర్శిస్తారని ఆశించాలి. ప్రభుత్వమువారు చేసిన ప్రకటనను శ్రద్ధాపూర్వకముగా అమలు చేయాలంటే ఇంతవరకు అనుసరించిన మార్గంనుండి భిన్నమైన మార్గము అవలంబించక తప్పదు.

ఇక రివిన్యూబోర్డు, ప్రభుత్వ రథానికి అయిదో చక్రమని జాతీయవాదులు తరతరాలుగా ఉపన్యాసాలు చేసేవారు. ప్రభుత్వవ్యవహారాల జాప్యానికి ఈ బోర్డు ఉనికే కారణమని ఈనాటికీ చెబుతూ ఉంటారు. ఈబోర్డు సభ్యులకు ఇప్పటిదాకా దేశములో జరుగుతున్న దేశాభ్యుదయకార్యాలతో ప్రసక్తిలేదు. ఇందులో కొందరు లేని సమస్యలను ప్రభుత్వానికి కల్పిస్తూవచ్చారు. లేదా వారిలోవారు తగాదాలాడుతూవచ్చారు. ఈబోర్డును రద్దుచేసి దానిస్థానే ప్రాంతీయ కమీషనర్లను వేయాలనే విషయములో ప్రభుత్వము సత్వరమైన నిర్ణయముచేయగలదని ప్రజలు భావిస్తున్నారు. —శర్మ ★



న్యూఢిల్లీ లేఖ

కృష్ణ

ప్రగతిపథంలో దశాబ్దపు మైలురాయి దాటిన భారతరిపబ్లిక్

భారత రిపబ్లిక్ అభివృద్ధి యాత్రా మార్గంలో పదేళ్ళ మైలురాయి గడచి పోయింది. ఈ పదేళ్ళూ 30 ఏళ్ళ సమరం లోంచి పుట్టాయి.

సంపూర్ణ స్వాతంత్ర్యసిద్ధికి అంకురార్పణ జరిగింది లాహోర్ లో. దేశాన్ని రెండు ఖండాలు చేయాలన్న వాదం కూడా అక్కడే పుట్టడం విశేషం. ఇది చారిత్రిక చమత్కారం. 1929 నాటి లాహోర్ సభలో "స్వరాజ్యం అంటే సంపూర్ణ స్వాతంత్ర్యం" అని స్పష్టపరుస్తూ కాంగ్రెసు తీర్మానం చేసింది. పదేళ్ల తరవాత ముస్లింలీగు లాహోర్ లోనే సమావేశమై, ముందట దేశాన్ని విభజించడానికి అంగీకరిస్తేనేతప్ప ముస్లింలీగు దానికి కలిసి రాదని ప్రకటించింది.

ఇదంతా పాతకథ. కొత్తకథ ఆరంభమయే నాటికి అఖండ భారతదేశం రెండైపోయింది. నొచ్చుకున్నవారు నొచ్చుకున్నారు. కాలమే అన్ని నొప్పులకు దివ్యౌషధం. దేశాన్ని ఖండించడంవల్ల కలిగిన గాయాలన్నీ మానిపోతున్నాయి. కాశ్మీరు విషాదగాథ సవ్యమై వుంటే, గాయాలన్నీ కుదుటపడేవికూడా.

కాశ్మీరు వ్యవహారంలో భారతదేశం తప్పులో కాలేసింది. ఇది పొరబాటన్న మాటను రేపు చరిత్ర ఇంకా గట్టిగా స్పష్టంగా ఋజువుచేసి చెబుతుంది.

కాశ్మీరుపై జనవాక్యసేకరణకు ఒప్పుకోవడం మొదటి తప్పు. రెండో తప్పు ఈ వ్యవహారాన్ని ఐక్యరాజ్య సమితిదాకా తీసుకువెళ్ళడం. ఈ రెండూ జరిగిఉండక పోతే భారతదేశం కాశ్మీరుపై సంపూర్ణాధికారం కలిగి ఉండేది.


ఈ దేశాన్ని పూర్వం గోమాత పాలించింది, దేశానికి దాస్యం ప్రాప్తించిందికూడా గోవు మూలంగానే. మహమ్మద్ ఘజనీ సోమనాథ్ దేవాలయం మీదికి విరుచుకుపడ్డ రోజున రాజపుత్ర వీరులు ప్రాణాలు ఒడ్డి ప్రతిఘటించారు. అధాటున ఘజనీ దండు ఓడిపోయేదే. ఆ దుర్ముహూర్తంలో, మహా మేధావి ఎవరో-బహుశా హైందవులే కావచ్చు—ఘజనీకి ఉపాయం చెప్పారు—సైన్యంముందు వరసలో ఆవులను నిలపవలసిందని. అపుడు రజపుత్రులకి ధర్మసందేహం వచ్చింది—కోవెలకోసం గోవును చంపాలా, గోవులకోసం కోవెలను వదులుకోవాలా అని. గోవులే నెగ్గాయి, పర్యవసానం 1947 ఆగస్టు 15 వరకూను. ఆనాడు ఘజనీవల్ల ఐన సోమనాథ దేవాలయం ధ్వంసం అయిపోయింది. అంతే కాక జూనాగడ్ నవాబు ఆ స్థలంలో మరుగుదొడ్డు ఏర్పాటుచేయించాడు. 1948వరకూ అంతే ఆదర్శాలకోసం స్వాతంత్ర్యాన్ని ఒడ్డడంవల్ల ప్రాప్తించే దుస్థితికి దొక నిదర్శనం. అలాగే జనవాక్యం తీసుకోవాలని ప్రకటించడమూను.

ఏ స్వదేశీ సంస్థానంలోనైనా సంస్థానాధీశుడు ఒక మతంవాడు, సంస్థాన ప్రజలు మరొక మతానికి చెందినవారైతే బ్రిటిష్ వారు చెప్పినట్లు కేవలం ఆ సంస్థానాధిపుడు భారతదేశంలో చేరుతున్నానని ఒప్పుకున్నమాత్రాన చాలదని జనవాక్యం నిర్ధారణ ద్వారానే సంస్థానం చేరిన సంగతి తేలాలని భారత ప్రధాని ఒక ప్రకటన కూడా చేశారు.

అలాటి సంస్థానాలు హైదరాబాదు, రాంపూర్, జూనగఢ్, కాశ్మీర్. మొదటి మూడు సంస్థానాలకు ముస్లిం పాలకులు, ముస్లిమేతర పౌరులు ఉన్నారు. హైదరాబాదు, రాంపూర్ ప్రజలను 'మీ అభిమతం ఏమిటి?' అని అడగకుండా ప్రధాన మంత్రి మంచిపనే చేశారు. దీని ఫలితంగానే ఈ రెండు సంస్థానాల అధిపతులకు భరణాలు ముడుతున్నవి. జూనగఢ్ సంగతి వేరు. జూనగఢ్ ప్రజలు తమ నవాబును భారత్ లో చేరవలసిందని అడిగారు. అతడు నిరాకరించి, పాకిస్తాన్ కు తన పెంపుడు కుక్కలతో సహా పారిపోయాడు.

ఇక్కడొక చిన్న తమాషా చెబుతాను. నిష్పాక్షికమైన పత్రిక అని పేరుపొందిన లండన్ "టైమ్స్" మొన్న డిసెంబరు 31వ తేదీన ఒకకీర్తిక ప్రకటించింది. అందులో, 1959 లో చనిపోయిన ప్రముఖ వ్యక్తుల పేర్లు ప్రచురించింది. ఆ పత్రిక అభిప్రాయంలో తరతమప్రాముఖ్యంపొందిన వ్యక్తుల పేర్లలో మొదటిది కన్నాట్ ప్రిన్స్ ఆర్థర్ ది. తర్వాత లావోస్ రాజు పేరు, తరవాత తోహాగి సుల్తాన్ పేరు, నాలుగో పేరు జూనగఢ్ నవాబుది. మొదటి శ్రేణిలో ఒకటే పేరు. రెండో శ్రేణిలో మూడు పేర్లు. మూడవ శ్రేణిలో సింహళ ప్రధాని బండారనాయకే పేరు, అమె




పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్
రోజంతా హాయిగా మరియు సువాసనా
వెదజల్లుతూ ఉండేలా ఉంచుతుంది
పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడరును ఒళ్లంతా జల్లుకొంటే తీక్షణమైన ఎండలుగల వాతావరణములో కూడ మీకు చల్లగా, హాయిగా ఉంటుంది. దీనిని జల్లుకొని ఉత్సాహమును మరియు పూల పరిమళపు హాయిని రోజంతా అనుభవించండి!
POND'S
DREAMFLOWER TALC
DREAMFLOWER TALC
POND'S
DREAMFLOWER TALC
DREAMFLOWER TALC
ఇప్పుడు పెద్ద మరియు మధ్యమ రకపు రెండు అనువైన సైజులలో లభిస్తోంది
చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో సంస్థాపితము

న్యూఢిల్లీ లేఖ

రికాకు చెందిన జాన్‌ఫాస్టర్ డలెస్ అనే ఆసామీ పేరు ఉన్నాయి. భారత దేశపు వ్యక్తులుగా సర్ మహారాజ్ సింగ్, సర్ మీర్జా ఇస్మాయిల్ పేర్లు ఉన్నాయి. "టైమ్స్" దృష్టిలో డలెస్‌కంటె జునగఢ్ నవాబు ప్రముఖుడన్నమాట. సహజమే. డలెస్ నవాబుకాదు జునగడ్ నవాబు అంతభారత ద్వేషీ కాదు. ఇది "టైమ్స్" నిష్పాక్షిక వైఖరి!

స్వాతంత్ర్యంవచ్చాక భారతదేశం చాలా అభివృద్ధిఅయిందనే మాట ఎవరూ కాదనలేరు. మానవులను కీటకాలుగా చేయటం తేలికే. ప్రజాస్వామిక వ్యవస్థలో మానవులను ఉత్తమపౌరులుగా చేయటమే కష్టమైనపని. అవినీతి ప్రబలిందని ప్రతిచోటా, ప్రతినోటా వినబడుతోంది. కాని ఈ అవినీతిని గూర్చి జాతీయస్థాయిలో బహిరంగచర్చ జరుగుతూ ఉండడం, ఉన్నతపదవులలో ఉన్న వారిపై కూడా అనుమానాలు వ్యక్తంచేయగలగడం ఇదంతా ఈ దేశపు ప్రజాస్వామ్యవ్యవస్థకు గౌరవకరమే గాని, మరొకటి కాదు. "వెయ్యి రకాల పువ్వులు పూయనిస్తాం" అని మావ్ సేటుంగ్ ఒకసారి ఒక ప్రకటన చేశారు. దీనిఫలితం అందరికీ తెలిసిందే. వెయ్యి పువ్వులూ ఒకటేరకానివి పూయసాగాయి. మిగతా రకాల పువ్వుల్ని, అంటే మితవాదులను ఏరిపారెయ్యటం జరిగింది. కాని భారత్‌లో ఎక్కడచూసినా లక్షల రకాలపూలు పూస్తున్నాయి.

అయితే ఒకచిక్కు ఉంది. బ్రిటిష్ మార్కు ప్రజాస్వామ్యానికి రెండుపక్షాల ప్రాతిపదిక ఉంది. ఒకపక్షం అధికారంలోనూ, ఒకటి ప్రతిపక్షంగానూ ఉంటాయి. ఈ ప్రతిపక్షం ఎప్పుడవసరమైతే అప్పుడు అధికారంలోకి ప్రవేశించటానికి సిద్ధంగా ఉంటుంది. స్వాతంత్ర్యం రాకముందు కాంగ్రెస్ మిగతా పక్షాలన్నిటినీ తలెత్తకుండా చేసింది. దీనికి ముఖ్యకారణం అగ్నిపర్వత సన్నిభమైన మహాత్మాగాంధీ నాయకత్వం. కాంగ్రెస్ ఒక్కటే సంఘటితంగా ఉన్న పెద్దపార్టీ కనుక బ్రిటిష్‌వారు 1947 ఆగస్టులో అధికారాన్ని కాంగ్రెసుకి అప్పగించి వెళ్ళిపోయారు. ఆ తరువాత రెండు ఎన్నికలలోను కాంగ్రెసుపైనే తమవిశ్వాసం వెల్లడించారు ప్రజలు.

సంస్థగా కాంగ్రెస్‌పార్టీ, ముఖ్యంగా ప్రధాన మంత్రి ప్రజాస్వామ్యంలో తమ అచంచల విశ్వాసం ప్రకటించారు. కాని చిత్రమేమిటంటే—ఒక కొత్త రాజకీయ పక్షం లేవనెత్తిన నాయకులపై దుమ్మెత్తి పోసిందీ కాంగ్రెసు నాయకులే.

ప్రజాసోషలిస్టుపార్టీకి బలమైన నాయకత్వంలేదు. జనసంఘాన్ని మతవాద పక్షంగా పేర్కొనవచ్చు. జమైయత్-ఉల్-ఉలేమా-ఇ-హింద్ సరే. ఇక పోతే కమ్యూనిస్టులున్నారు. వీరి పార్టీ గడచిన అయిదేళ్ళలో చాలా బలపడింది.

సోషలిస్టు వేషం వేసుకున్న కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు పార్టీని దాదాపు నిర్మూలం చేసిందనే చెప్పవచ్చు. నాగపూర్ తీర్మాన త్రయం అనే ఆయుధంతో కమ్యూనిస్టులను కూడా నిర్మూలం చెయ్యాలనీ కాంగ్రెసు ఆశిస్తోంది.

కమ్యూనిస్టు ఓవర్‌కోటు తొడుక్కున్నందుకు కాంగ్రెస్ ను స్వతంత్రపార్టీ సవాల్ చేసింది. ప్రజాస్వామ్యంలో నమ్మకం ఉండి, రాజ్యాంగ సమ్మతమైన పద్ధతిలో ఒక కొత్తపార్టీ వస్తే ఎవరైనా ఎందుకు అభ్యంతరం చూపాలి?

చరిత్ర పునరావృత్తమవుతుందంటారు. జిన్నా గారికి తన సిద్ధాంతాన్ని ఇంగ్లీషులో ప్రచారంచేసే పత్రికేదీ 1945 వరకూ లేకపోవటం ఇబ్బందిగా ఉండేది. ఆ లోటును కాంగ్రెసు పత్రికలు తీర్చాయి. జిన్నా ఏదైనా ఉపన్యాసం ఇవ్వటం ధియం-వెంటనే దాన్ని సాంతంగా ప్రచురించి, వ్యాఖ్యానించేవి కాంగ్రెసు పత్రికలు. అంటే జిన్నాను గొప్పనాయకుడుగా చేసిపెట్టింది, ముస్లిములకు పాకిస్థాన్ నిర్మించి ఇవ్వటంలో ఆయనకు తోడ్పడింది కాంగ్రెసు పత్రికలే నన్నమాట. ఇప్పుడూ అంతే. స్వతంత్ర పార్టీకి ప్రచారం చేసిపెడుతోంది కాంగ్రెసు పత్రికలే. ఆ పార్టీని అందరి దృష్టిలోకి తెస్తోంది ప్రధాని నెహ్రూయే.

భారతదేశ విభజన మంచిదా, కాదా అని సందేహాలు వచ్చాయి. కీ॥ శే॥ మౌలానా ఆజాద్ తన స్వీయకథలో దేశ విభజనకు తాను వ్యతిరేకినని చెప్తున్నారు. గడిచిన పదేళ్ల చరిత్ర చూస్తే, విభజనవల్ల భారత దేశానికి, ముఖ్యంగా హిందువులకు మేలే జరిగిందని చెప్పవచ్చు. భారతదేశం ఏకఖండంగానే ఉంటే. హిందివాదులు హిందీని జాతీయభాషగా చేయించగలిగి ఉండేవారా? పంచవర్ష ప్రణాళికలు రెండూ సంభవమై ఉండేవా? జాతీయాదాయం క్రమంగా పెరగటం, సర్వతోముఖంగా అభివృద్ధి కావటం బదులు, ప్రభుత్వంలోనూ, ప్రభుత్వం బయటా మత ఘర్షణలతోనే సరిపోయేది.

భారత రిపబ్లిక్ మొదటి దశాబ్దపు మైలురాయిని దాటుతున్న ఈ సమయంలో దూరభూరేఖమీద రెండు కాలమేఘాలు కనిపిస్తున్నాయి. ఒకటి చైనా. రెండోది అకాలీ ఉద్యమం. అకాలీల సంగతి చూద్దాము. విభజనకు ముందు జాతీయ ముస్లిములు అధిక సంఖ్యాకులున్నట్టే, కాంగ్రెస్‌లో జాతీయ సిక్కులు ఇప్పుడు ఉన్నారు. జాతీయ ముస్లిములకు ఉన్నట్లే జాతీయ సిక్కులకూ కాంగ్రెస్ సంస్థ రక్షణచ్ఛత్రం ఉన్నది. సరిహద్దు రాష్ట్రమైన పంజాబులో ఇప్పుడు అకాలీలు ఏకమై బలపడి తమకు వేరే రాష్ట్రం కావాలంటున్నారు. పంజాబీ అనేది ఒక ప్రత్యేకభాష అయినట్లు పంజాబీ సుభా కావాలంటున్నారు.

సిక్కులను మొదటినుంచీ వేరుగా, ఒక ప్రత్యేక హోదాతో చూడకుండా ఉన్నట్లయితే, హిమాచల్ ప్రదేశ్‌ను పంజాబు నుంచి వేరుచేసి డా॥ పార్మార్ ఒత్తిడికి లొంగకుండా ఉన్నట్లయితే ఇప్పుడీ ప్రత్యేక రాష్ట్రం ఆందోళన వచ్చేదికాదు. ప్రభుత్వానికి స్థిరమైన అభిప్రాయాలంటూ లేవని అకాలీలకు తెలుసు. తెలిసి పరిస్థితిని ఉపయోగించుకుంటున్నారు.

కాని భారతదేశం సువిశాలమైనది. బ్రహ్మాండమైనది. ఈ తుఫానులు ఎన్నో వస్తాయి ఎన్నో పోతాయి. భారత విభజన అనంతరం రక్తపాతం జరగలేదా? అది మన స్మృతినుంచి చెరగలేదా? [illegible] ★

తెలుగు వెలుగులు 21



ఆంగ్ల వాఙ్మయంలో శామ్యూల్ జాన్సన్‌కున్న ఉన్నతస్థానం లాంటిది, ఆంధ్ర వాఙ్మయంలో ఒక్క ఒకరికి దక్కిందనీ, ఆ ఒకరు శ్రీ తల్లావఝ్ఝల శివశంకర శాస్త్రి గారనీ అనేవారు. శ్రీ శాస్త్రిగారికి ఆ స్థానం దానికి అది రాలేదు. దాన్ని ఆశించారు. దాని కోసం కృషి చేశారు. ఉత్సాహోద్రేకాలుగల పదిమంది పిన్నలను దగ్గరకు చేర్చారు. వారిని ఒక బాటపై నడిపించారు. వారి ఆ ఘనత మరువరానిది; మరుపురానిది; చెరిగిపోనిది.

శ్రీ శాస్త్రిగారు పండితులు. బహు గ్రంథ ద్రష్ట. పాదప్రక్షాళనం దగ్గరనుంచి పతంజలి కుండలినీయోగం దాకా ఏ విషయమైనా తమ స్వంత ఫక్కీలో చెప్పగల యోగానందులు.

'సాహితీసమితి' అనే సాహిత్యకూటానికి నాటికీ నేటికీ ఆయన సభాపతి. మూడు దశాబ్దాల క్రింద సాహిత్యంలో కొత్తమార్గాలను అనుసరించిన వారికి అండగా నిలబడి, నవ్య సాహిత్యాచార్యులనే పీఠాధికారం సంపాదించారు. పద్యగద్య రచనలో కొత్త నడకలకు పట్టుగొమ్మ. సాహితీసమితి సాహితి, సఖి అనే పత్రికలు ఎందరెందరో నిలబడడానికి కారణాలైనవి.

మొదట శివశంకరుడు, తరువాత తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రి, ఆపైన శ్రీశివశంకర శాస్త్రి, చివరకి శివశంకరస్వామి. ఇలా మారుతూ వచ్చినా ఆయనను ఆదినుంచీ నడుపుతున్నది – మాహేషా భాషా యోషా మనీష.

శ్రీ శాస్త్రిగారు చక్కని గ్రంథాలను బహు చక్కగా అనువదించినవారు. కుంకుమ భరిణె, కాంచనమాల, సుందరి మొదలైనవి అందమైన అనువాదాలు. అనువాద రచనలతో సమానంగా స్వతంత్ర రచనలూ చేశారు.

గొప్ప గ్రంథకర్తలు ఎన్నెన్ని గ్రంథాలు వ్రాసినట్లుగా కనిపించినా, ప్రధానం ఒక్కటే. శాస్త్రిగారు ఎన్నెన్ని పద్యకృతులు నిర్మించినా, వారి ప్రధానకావ్యం – హృదయేశ్వరి! మిగిలినవి, ఆ కావ్యానికి అలంకారాలు.

శాస్త్రిగారి రచనలు చదవరిని సాధించి వేధించవు. హాయిగా అలరిస్తవి. రీతి శయ్యా పాకాల మర్మమెరిగినవాడాయన. శాస్త్రిగారు కోరేదెప్పుడూ శయ్యాసౌఖ్యం. అర్థగాంభీర్యంమీద అంతకంటె మక్కువ. అందుకే వారి కావ్యాలు ఉద్రేకపరచి ఉర్రూతలూగించవు.

శాస్త్రిగారు కవీశ్వరులు; సభారంగాన నిలిచి తన కావ్యాలను మధురంగా గానం చేసి రంజింపచేయలేదు. బహుభాషా విషయాలు తెలిసిన పండితులు; శిష్యులకు విద్యాప్రదానం చేసి, శిష్యప్రశిష్యులతో తనవిద్యావంశం కలకలలాడుతూంటే చూచి సంతోషించే ఇది లేదు. సాహిత్య వ్యాసంగంలో ఆయనదీ అని ఒకపదవి ఎక్కిరాలేదు. ఏమైనా శివశంకరస్వామిగారు తమ పేరును చిరస్థాయిగా చేసుకొన్నారు. పద్య-గేయ నాటికలకు తమ కృతులలో ప్రాధాన్యం ఇచ్చి ప్రాభవం గడించుకొన్నారు. కవిత్వంమీద కంటె కవులమీద ఆయన చూపిన శ్రద్ధాసక్తులవల్ల ఆయన బహుమిత్రవాన్! శాస్త్రిగారు దేశభక్తులు. మహాత్ముని సత్యాగ్రహోద్యమంలో శ్రీకృష్ణజన్మస్థానం అలంకరించిన శతసహస్ర నరనారీమూర్తులలో ఒకరు.

కవితాప్రాంగణంలోకి చొరబడాలని వచ్చిన ఉత్సాహపరులను ఆయన ప్రోత్సహించకుండా వదలలేదు. సాహిత్యపరంగా ఈపనిని సాధిస్తామని వచ్చినవారిని ఆశీర్వదించక వదలలేదు. వ్రాసి చూపించిన రచనలను సంస్కరించి పెట్టి వెలుగుచూపడంలో వెనుదీయలేదు. సాహిత్యసభలకు అండగా నిలబడకుండా ఉండలేదు. శివశంకరస్వామిగా ముముక్షువై వుంటున్నారు గాని, 'సాహితీసమితి సన్యాసి' అయిపోలేదు. ఆయన ఏమిచేసినా, ఎవ్వారికేగినా, ఎందు కాలిడినా, సాహితీసమితి సభాపతే. ఆనాడూ సాహితీసమితి సభాపతే. ఈనాడూ సాహితీసమితి సభాపతి! ★



ఎన్. జీ. వో.

పెద్దిభొట్ల సుబ్బరామయ్య

వేగంగా పరిగెత్తుకొంటూ వచ్చిన జీపు 'కీచు'మని శబ్దం చేస్తూ ఆగింది. అందులోనుంచి తోలుసంచి చేతులో పుచ్చుకుని కాళిదాసు కిందికిదిగి, జీపులో వున్న ఆఫీసరుకు 'గుడ్ డే' చెప్పాడు. ఆఫీసరు కాళిదాసుతో 'రేపు లారీలో అవసరమైన సామానంతా వొస్తుంది,' అని చెప్పాడు ఆతర్వాత జీపు కదిలి వేగంగా కనుమాపుమేర దాటిపోయింది.

కాళిదాసు యీలవేసుకుంటూ నడవటం ప్రారంభించాడు. ఉదయం పదిగంటల వేళ. సూర్యుడు మరీ మండిపడటం లేదు. ఆకాశంలో నాలుగైదు మేఘశకలాలు మెల్లిగా కదులుతున్నాయి. ఏదో పిట్ట విచిత్రంగా కూస్తూ, హడావిడిగా ఎగిరిపోతోంది. మరోపక్కన నాలుగైదు గోరువంకలు పల్లటీలు కొట్టుకుంటూ క్రమశిక్షణతో ఎగిరిపోతున్నాయి. కాళిదాసు సరివి చెట్లతోపుల మధ్యగా నడిచిపోతున్నాడు.

అతడు మహా ఉత్సాహంగా వున్నాడు. బి. ఎ. పరీక్షా ఫలితాలు తెలిసి, తాను గ్రూపులో సెకండుక్లాసులో ప్యాసవటం వల్ల కలిగిన నిర్భరానందంలోనుంచి తేరుకోకముందే, నేషనల్ ఎక్స్టెన్షన్ ఆఫీసరుగా ఉద్యోగం దొరికి అతణ్ణి ఉక్కిరిబిక్కిరి చేసింది. గవర్నమెంటువారు పంపించిన అప్పాయింట్ మెంట్ ఆర్డరు చేతులో పుచ్చుకుని తండ్రికి నమస్కరించగానే, ఆయన లోపల మహా గర్విస్తూనే పైకి గాంభీర్యం నటిస్తూ, 'శే శే' అన్నాడు. కాళిదాసుకు తల్లిదగ్గర చనువుజాస్తి. ఆమె కొడుకు మరో వారంరోజుల్లో ఉద్యోగంలో చేరాలని తెలుసుకుని అతన్ని ఆ వారంరోజులూ గడప దాటనియ్యక ఉదయమూ, సాయంత్రమూ నేతితో గారెలు చేసి ప్రీతిగా తినిపించింది. అతడు ఉద్యోగంలో చేరేందుకు బయలుదేరుతుండగా అతనితండ్రి ఒక ఉత్తరమేదో వ్రాసి కవరులోవుంచి అతనికిచ్చి, 'దీన్ని విప్పి చూడకు. అక్కడికివెళ్లి కరణంగార్ని కలుసుకుని యీ ఉత్తరం ఆయన చేతికివ్వు', అని చెప్పాడు. కాళిదాసు స్నేహితులందరూ అతనికొక పార్టీ యిచ్చి, 'ఇలాంటి ఉద్యోగం రావడం ఎంత అదృష్టం వుంటేనో! అమాయకులైన పల్లెప్రజల మధ్య, వారికెన్నో విషయాలు నేర్పుతూ, వారికి అక్షర జ్ఞానం కలిగిస్తూ, వారితో ఆడుకుంటూ, వాళ్లలో ఒకడుగా హాయిగా కాలం గడపవొచ్చు. పల్లెటూళ్లు స్వచ్ఛమైనవి. అక్కడి ప్రజలు మోసమంటే ఏమిటో ఎరగని అమాయకులు. ఆ పల్లెప్రజలలో విజ్ఞానం రగిల్చి సమాజవికాసం సాధించేందుకు యింత చక్కని అవకాశం దొరకడం అదృష్టం. మన కాళిదాసును అదృష్టం వరించింది.' అని ఉపన్యాసాలు యిచ్చారు. కాళిదాసుకు యిప్పటికీ ఆ క్షణాలు తలుచుకుంటే వొళ్లు పులకరిస్తున్నది.


అలా, ఊహాప్రపంచంలో తేలియాడుతూ హుషారుగా యీలవేసుకుంటూ నడుస్తున్న కాళిదాసు, వెనకనుంచి ఏదో కేక వినిపించగా, అదిరిపడి కాలిబాట వొదలి పక్కకు పరుగెత్తాడు. తెల్లమబ్బులవలె వున్న రెండుఎద్దులు వేగంగా లాక్కుపోతున్న రెండెడ్లబండి ఒకటి అతని పక్కనుంచి దూసుకుని ముందుకు పోయింది. ఎద్దుల నదిలిస్తూ ముందు కూర్చున్న వ్యక్తి నోట్లోవున్న చుట్ట నవతల విసిరిపారేస్తూ కాళిదాసు నుద్దేశించి, 'ఏం దొరగారూ! ఇంట్లోగాని మళ్లీ రావని చెప్పి వొచ్చినారా యేంది?' అన్నాడు. వెంటనే బండిలోనుంచి 'గలగల' మని నవ్వు వినిపించింది. కొద్ది క్షణాల్లోనే ఆ బండి సరివితోటల మధ్య మలుపుతిరిగి అదృశ్యమై పోయింది. కాళిదాసు నివ్వెరపోయాడు. అతనికి తన స్నేహితులమాటలు జ్ఞాపకం వచ్చాయి. అయినా యీ బండివాడి కెంత పొగరు! తనెవరో తెలిస్తే ఎవడైనా అలా అనగలడా?

కాళిదాసు త్వరత్వరగా నడిచి కొద్దిసేపట్లోనే ఊరు చేరుకున్నాడు. ఆ వూరు చాలా ప్రశాంతంగా వుంది. వీధుల్లో జనమే లేరు. ఒకకోడి, తన సంతానం 'కిచకిచ' లాడుతూ వెంటరాగా చాలా హడావిడిగా వీధిలో తిరుగుతోంది. ఒకయింట్లో గుంజకు కట్టివేయబడివున్న ఆవు 'అంబా' అని అరిచింది. ఇద్దరు ముగ్గురు పిల్లలు కావిరంగు లాగుచొక్కాలతో గోలీకాయలాడుకుంటున్నారు.

కాళిదాసు ఆపిల్లల దగ్గరికిపోయి 'ఏమోయ్! కరణంగారి యిల్లెక్కడ?' అని అడిగాడు. వాళ్లు అతని ప్రశ్నవిని మొహాలు చూసుకున్నారు. ఒక్కక్షణం తర్వాత వాళ్లలో ఒకడు ముక్కు తుడుచు

ఎస్. ఇ. వో.

కుంటూ, జారిపోతున్న లాగును పైకి లాక్కుంటూ, 'అదుగో. ఆయిల్లే' అని ఒక ఇంటిని చూపించాడు. కాళిదాసు 'ఆల్ రైట్' అనుకుంటూ ఉత్సాహంగా నడిచి పోయి ఆ ఇంటితలుపు తట్టాడు. ఒకముసలాయన లోపలినుంచి వచ్చి తలుపుతీశాడు. కాళిదాసు తనజేబులోనుంచి తండ్రి వ్రాసియిచ్చిన ఉత్తరం బయటికితీసి 'కరణం గారు మీరేకదూ! నేను ప్రసాదరావుగారి అబ్బాయిని. మీరు మానాన్నగారి స్నేహితులట. నన్నీ వూళ్లో గవర్నమెంటువారు నేషనల్ ఎక్స్టెన్షన్ ఆఫీసరుగా వేశారు. మా నాన్నగారు మీకీ ఉత్తరం ఇవ్వమన్నారు' అని ఒక్కగుక్కలో చెప్పాడు.



ఆ ముసలాయన కొద్దిగా ఆశ్చర్యపోయి 'అదేమిటి! కరణంగారి ఇల్లు అవతలివీధిలో వుంది. ఈఇల్లని ఎవరుచెప్పారు?' అన్నాడు. కాళిదాసు గతుక్కుమని తనకా యిల్లు చూపించిన పిల్లలవంక చూశాడు. వాళ్ళు ముగ్గురూ తనవంకనే చూస్తూ నవ్వుకుంటున్నారు. కాళిదాసు తడబడుతూ 'పొరపాటయింది. ఆపిల్లలు ఈఇల్లేనని చూపించారు. క్షమించండి' అంటూ మళ్ళీ వీధిలోకి వొచ్చాడు. అతనికి తన స్నేహితులమాటలు మళ్ళీ గుర్తుకువొచ్చాయి.

కరణంగారి యింటిని కనుక్కొనేందుకు తర్వాత ఎంతోసేపు పట్టలేదు. అదో పెద్ద పెంకుటిల్లు. ఇంటిముందు పెద్దవరండా వుంది. ఆవరణలో ఒకపక్క పావడిలో, తనకు దోవలో రెండెడ్లబండిలో తారసిల్లిన వ్యక్తి ఎడ్లకు మేతవేస్తూ కనిపించాడు. అతడు కాళిదాసునుచూసి "ఎవరికోసం?" అని అడిగాడు. కాళిదాసు అతనితో "కరణంగారెక్కడ వున్నారు? వారిని చూడాలి..." అన్నాడు. ఆవ్యక్తి నోట్లోవున్న చుట్టనలిపి గూట్లోవుంచి, 'అపక్క పంచలోవుండారు. నాయెంట రండి' అని అతన్ని తనవెంట తీసుకుపోయాడు.

కరణంగారు ఏబైయేళ్ళ వ్యక్తి. ఆయన కాళిదాసునుచూసి లేచికూర్చుని 'ఎవరూ' అని అడిగాడు. కాళిదాసు ఆయనకు నమస్కరించి "నేను బెజవాడనుంచి వచ్చానండీ. మానాన్నగారికి మీరు స్నేహితులట. ఆయన మీకీ ఉత్తరం ఇమ్మన్నారు" అంటూ జేబులోనుంచి ఉత్తరంతీసి ఆయనకిచ్చాడు. ఆయన అతన్ని కూర్చోమని ఆ కవరుచించి ఉత్తరం చదువుకున్నాడు. ఆ ఉత్తరం చదువుతూవుండగా ఆయన ముఖంలో సంతోషం వెల్లువగాకనిపించింది. ఆయన దాన్ని చదవటంపూర్తి చేసి "అరె! నువ్వు ప్రసాదరావు కొడుకువా? ఎంత వాడివయ్యావోయ్,' అని ఆశ్చర్యపోయి, వెంట వెంటనే పాలేళ్ళను కేకలుపెట్టాడు. ఇద్దరుపాలేళ్లు సంభ్రమంతో పరిగెత్తుకుంటూ వొచ్చి "ఏంది బాబుగారూ!" అని అడిగారు. కరణంగారు "ఒరేయ్! అప్పన్నా! ఈబాబుగారి సంచి తీసుకుపోయి ఆదక్షిణంవేపుగదిలో వుంచు. ఆ గది శుభ్రంగా వూడ్చి బాగుచేసి కావలసినవన్నీ అమర్చండి. త్వరగా' అని ఉత్తరువులిచ్చి కాళిదాసును లోపలికి తీసుకుపోయాడు.

అపూట ఆ యింట్లో ఎంతో సంచలనం కనుపించింది. నౌకర్లూ పాలేళ్ళూ కాళిదాసు వెంట వెంటనే తిరుగుతూ కావలసినవన్నీ అమర్చిపెట్టారు, రెండెడ్ల బండిలో కాళిదాసుకు కనిపించినఅప్పన్న పాలేరు.

అతను కాళిదాసు వెంటనే వుండి ఏం కావాలో కనుక్కుంటున్నాడు.

కాళిదాసు వేడి వేడినీళ్ళతో స్నానం చేసి చలువలుంగీ కట్టుకుని కరణంగారితో మాట్లాడుతూ కాస్సేపు కూర్చున్నాడు. తర్వాత కొద్దిసేపట్లోనే భోజనానికి పిలుపు వొచ్చింది. కమ్మని నెయ్యీ, గడ్డపెరుగుతో భోజనంముగించేసరికి కాళిదాసుకు నిద్రముంచుకు వొచ్చింది. ఆ గదిలో తెల్లని పక్క పరచివున్న మంచంమీద పడుకుని గాఢంగా నిద్రపోయాడు.


అతను లేచేసరికి పొద్దు గూకుతోంది. అతనికి మెలకువ వొస్తూవుండగా, ఆ గుమ్మం ముందు ఎవరో పధ్నాలుగేళ్ల అమ్మాయి పాలేరుతో, "అప్పన్నా! ఆ అయ్యగారు లేచారేమో చూడరా. అమ్మ కాఫీయిస్తుందిట." అంటున్నది. పాలేరు లోపలికివొచ్చి కాళిదాసును చూసి "లేచారా, బాబుగారూ, కాఫీకి రమ్మంటుండారు" అని చెప్పాడు. కాళిదాసు లేచి పెరట్లోకి వెళ్ళేసరికి అరుగుమీద సున్నిపిండి, నీళ్ళూ తయారుగా వున్నాయి. అతను సున్నిపిండితో ముఖం రుద్దుకోవటం యిష్టంలేక వొట్టినీళ్ళతోనే ముఖం కడుక్కుని లోపలికి పోయాడు. కరణంగారది చూసి 'సబ్బుతో మొహం కడుక్కునే అలవాటల్లే వుంది. వోరి అప్పడూ! కోమటి విశ్వనాథంయింటికిపోయి సబ్బులున్నయ్యేమో కనుక్కుని వుంటే తెండుపట్టుకురా" అని పాలేరుకు పురమాయించాడు.

కాళిదాసు కాఫీ త్రాగి, వరండాలో కుర్చీలో కూర్చున్నాడు. పడమటి సూర్యుడస్తమిస్తున్నాడు. ఆ దిక్కంతా ఎర్రరంగు పులిమిన కాయితంవలె వున్నది. పక్షులు గోలచేస్తూ గూళ్ళకు తిరిగిపోతున్నాయి. పెరట్లోవున్న వేపచెట్టు కొమ్మలలోనుంచి గాలి రొదచేస్తూ వీస్తోంది

అప్పన్న దీపంవెలిగించి తీసుకువొచ్చి వరండాలో వుంచాడు. మరోనిముషంలో కరణంగారు పంచలోకివొచ్చి కాళిదాసును పలకరించారు. కాళిదాసు లేచినుంచుని ఆయన మరోకకుర్చీలో కూర్చున్న తర్వాత తనుకూడా కూర్చున్నాడు. అతను కరణంగారితో 'రేపు ఉదయమే సామానుతో లారీ వొస్తుంది. ఆ సరంజామా అంతా సర్దుకోవాలి." అన్నాడు. కరణంగారు గంభీరంగా "నువ్వేమీ దిగులుపడకు. ఈ దక్షిణం వైపు రెండుగదులూ నీ ఆఫీసుకింద మార్చేస్తే సరిపోతుంది. సామాన్లన్నిటినీ సర్దేందుకు నౌకర్లున్నారు. నువ్వల్లా వెంట వుండి ఏవస్తువు ఎక్కడవుంచాలో చెబితే చాలు," అన్నారు.

మర్నాడు ఉదయం పదిగంటలకు సామాను మోసుకుని లారీవొచ్చింది. అప్పటి

బహుమతిపొందిన కార్టూన్



[illegible]: ఎస్. రామారావు, [illegible]

వరకూ అక్కడేవున్న పాలేర్లు వెంటవెంటనే సామాన్లన్నిటినీదింపి ఇంట్లోకి చేరవేశారు. కాళిదాసు అన్నిటినీ లెక్కచూసుకుని లారీ వాళ్లను పంపించివేశాడు. ఆతర్వాత గంటసేపటివరకూ ఆ సామాను సర్దటంతో సరిపోయింది అప్పటికి ఇన్ డోర్, అవుట్ డోర్ రోగులకు కావలసినవన్నీ వొచ్చాయి తాను ఎక్కడవుంచవలసిన వాటిని అక్కడ సర్దుతూవుండగా పక్కభాగంలోనుంచి కరణంగారి అమ్మాయి ప్రమీల తనపెద్ద కళ్ళను మరింత పెద్దవిగా చేసుకుని ఆశ్చర్యపోతూ చూడటం కాళిదాసు గమనించాడు.

ఆ అమ్మాయి కదిలితే మెరుపు మెరిసినట్లూ, నవ్వితే నవరత్నాలు రాలుతున్నట్లూ, మాట్లాడితే మావిడిచిగుళ్లు తిన్న కోయిల పలికినట్లూ వుంటుంది. అందువల్లనే అన్ని వస్తువులూ సర్ది కాళిదాసు 'తనహృదయం ఏమైందో'నని గాభరాపడవలసి వచ్చింది.

ఆనాడు మధ్యాహ్నం కాళిదాసు కరణంగారితో 'ఇవ్వాళ సాయంకాలం ఊళ్లో

★ ఎన్. ఇ. వో. ★

అందరూ ఇక్కడికి వొచ్చేవిధ్యాటు చెయ్యాలి.' అన్నాడు. కరణంగారు "ఓ! దానికేం! దివ్యంగా వస్తారు. పట్టివాణ్ణి పిలిపించి టముకు వేయిస్తేసరి." అంటూ పాలేరుచేత పట్టివాడికి కబురుపెట్టారు.

పదినిముషాల్లోనే పట్టివాడు వచ్చి 'దండాలు బాబూగారూ!' అంటూ దూరంగా నుంచున్నాడు. అతడు నలతైదేహం కలవాడు. నల్లగా పొడుగ్గావుండి తలకో పెద్దపాగా చుట్టుకుని వున్నాడు. కరణంగారు అతనితో "నువ్వు వూళ్లో తిరిగి టముకు వెయ్యాలిరా అబ్బిగా!" అన్నారు. వాడు చేతులుజోడించి "అదేంతో సెలవిప్పించండి బాబయ్యా" అన్నాడు.

కాళిదాసు అతనితో "ప్రభుత్వంవారు మనవూళ్లో నేషనల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసు పెట్టారు. కాబట్టి ఇవ్వాళ సాయంకాలం అయిదున్నర గంటలకు అందరూ కరణంగారి యింటికి రావలసిందని టండోరా వెయ్యి." అని చెప్పాడు. పట్టివాడు తల గోక్కుని "అదేందో బాబయ్యా! నాకు నోరుతిరగదు." అన్నాడు. కాళిదాసు కొత్త పలుకుతూ "నేషనల్ ఎక్స్‌టెన్షన్" అన్నాడు. వాడు మళ్లీ పలుకుతూ "నేషనల్ ఎక్స్‌టెన్షన్" అన్నాడు. వాణ్ణి సంస్కరిద్దామని కాళిదాసుచేసిన ప్రయత్నం వ్యర్థమయింది. వాడంతకంటే బాగా అనలేకపోయాడు. కాళిదాసు విసుగుతో "పోనీ తెలుగులో చెప్పవోయ్! ఎలాగో చెప్పి వాళ్లందరూ యిక్కడికి వొచ్చేట్టు చూడు." అన్నాడు. పట్టివాడు "చిత్తం బాబయ్యా!" అంటూ ఆ మాటలు వల్లించుకుంటూ వెళ్లిపోయాడు. మరికొద్ది సేపట్లోనే టప్పెట్లమోత వినిపించింది.

తర్వాత ఒక అరగంటలో పట్టివాడు తిరిగి వొచ్చి కాళిదాసుకు దణ్ణంపెట్టి నుంచున్నాడు. కాళిదాసు, [illegible] కుకు యిచ్చి పంపించి "ఏమయ్యా! ఏం జరిగింది?" అని ప్రశ్నించాడు. కరణంగారుకూడా అప్పుడే యింట్లోనుంచి వరండాలోకి వొచ్చారు. పట్టివాడు చేతులు నలుపుకుంటూ "దొరా! మీరు చెప్పినట్టే టముకేశానండి! అందరూ కొత్తగా చూశారండి. వాళ్ల పెద్ద రామన్న అరుగుమీద కూకుని 'ఏందిరా అబ్బిగా! కరణంగారి యింట్లో ఇయాళ భోజనాలుంటాయా ఏందిరా?' అని అడిగాడండి. నే నేమో 'నాకు తెలవదూ, ఎక్స్‌టెన్షన్ వారి ఇకాదమంట. కాబట్టి కరణంగారింటికి రమ్మని' చెప్పినానండి బాబయ్యా." అన్నాడు.

కరణంగారు ఇదివిని నవ్వుకుంటూ ఇంట్లోకి వెళ్లిపోయారు. కాళిదాసు నిర్విణ్ణుడైనాడు. 'వాళ్లంతా నిజంగానే భోజనాలనుకుని తయారైవస్తే ఎలా' అనుకున్నాడు. పట్టివాడు, కరణంగారు లోపలికిపోవడం గమనించి, వెంటనే వెళ్లిపోక నెమ్మదిగా, వినయంగా "నా మాటవిప్పించండి బాబయ్యా! ఇంటికెళ్లి గంజినీళ్లు తాగుతాను" అన్నాడు.

కాళిదాసుకు నవ్వు వచ్చింది. అతనికి తన స్నేహితులు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి. పల్లెటూళ్లలో వుండేవారంతా అమాయకులనీ, మోసాలూ అన్యాయాలూ ఎరగరనీ, వారిచ్చిన ఉపన్యాసాలు జ్ఞాపకం వచ్చాయి. కాళిదాసు జేబులోనుంచి పావలా బిళ్ల తీసి పట్టివాడి చేతుల్లో విసిరేశాడు. వాడు దాన్ని తలపాగాలో దాచుకుని "అయ్యగారికి చెప్పకండి బాబుగారూ! అయ్యనకు తెలిస్తే నాకోలుంబలికించేస్తారండి" అంటూ వెళ్లిపోయాడు. కాళిదాసు లోపలికి పోగానే కరణంగారు వొచ్చి "ఏమోయ్, పట్టివాడు నిన్ను డబ్బడిగితే యిచ్చావా? మా అమ్మాయి చూసి చెప్పిందిలే. అయినా ప్రతిసంవత్సరం వాడికి పొడుగోలవలు? లేదూ? ఏం ధర్మానికి పనిచేస్తున్నాడా? అయినా వీళ్లకు యీ మధ్య కొత్తగా బుద్ధిలేకుండా పోయిందిలే." అని విసుక్కున్నారు. కాళిదాసు "ఫరవాలేదు లెండి" అని సమర్థించి, "ఈ పిల్ల కొంగదాటుగా అన్నీ చూస్తున్నదన్నమాట" అనుకున్నాడు.

తర్వాత కాళిదాసు చాలాసేపు వాళ్లకు ఏం చెప్పటమా అని ఆలోచించాడు. కొందట్లోనే ప్రపంచ రాజకీయాలూ, పంచవర్ష ప్రణాళికలలో మెంబలు చెడితే వాళ్లకు రుచించకపోవొచ్చు. అంతేగాకమన దేశాన్ని గురించి తెలుసుకునే ముందు యీ భూమిని గురించి తెలుసుకోవటం అవసరం. కాబట్టి వాళ్లకు మ్యాపులు చూపించి, భూమిని గురించీ, మనదేశం ఉనికిని గురించీ తెలియచెప్పటం మంచిదనుకున్నాడు.

అనుకున్నట్టే అయిదున్నరగంటలు కాగానే జనం రావడం ప్రారంభించారు. 'పిల్లలు కరణంగారింట్లో సినిమా వేస్తున్నారంట!' అని ఒకరికొకరు సమాచారం చేరవేసుకుని అక్కడికి చేరారు. అప్పన్న అందర్నీ అక్కడికి చేర్చి కూర్చోబెట్టాడు.

కరణంగారూ, కాళిదాసూ వొచ్చేసరికి అంతా నిశ్శబ్దంగా వున్నారు. కరణంగారు వాళ్లందరికీ కాళిదాసును పరిచయం చేశారు. 'ప్రభుత్వంవారు ఈయన్ని మనవూళ్లో పని చెయ్యమని పంపించారు. ఈయన మనకు తెలియని విషయాలను తెలియచేస్తారు. ఇప్పటి రాజకీయాలను గురించీ, మనదేశాన్ని బాగుచేసేందుకు ప్రభుత్వంవారు అమలు జరుపుతున్న ప్రణాళికలను గురించీ తెల్సుకోవలసిన అవసరం మనకెంతైనా వుంది. కాబట్టి ప్రతిరోజూ అందరూ యిట్లాగే వచ్చి ఆయన చెప్పే విషయాలను వినవలసిందని చెప్పి కరణంగారు కూర్చున్నారు.

తర్వాత కాళిదాసులేచి తన జీవితంలో యింతటి అదృష్టయోగం వస్తుందని తను ఎన్నడూ అనుకోలేదనీ, అమాయకులైన పల్లె ప్రజలమధ్య యీ విధంగా సేవచేస్తూ గడపటం నిజంగా మహాభాగ్యమనీ, భావి భారత భాగ్యం అంతా పల్లెవారిమీదనే ఆధారపడి వున్నదనీ, రైతు లేకపోతే దేశమే లేదనీ, రైతు దేశానికి వెన్నెముకవంటివాడనీ అనర్గళంగా చేసిన ఉపన్యాసం విని కరణంగారు 'బోర్' అని మనస్సులోనే వేలం వేసుకున్నారు. కిటికీలోనుంచి చూస్తున్న కరణంగారి అమ్మాయి కళ్లు మిలమిల మెరిసినయ్. కరణంగారి భార్య మారురు పక్కనే నుంచుని అంతా చూసి, 'ఏమి పుత్రవాడు ముచ్చటగా వున్నాడు!' అనుకున్నా?.

ఆనాటికి సమావేశం ముగిసింది. అందరూ యిళ్లకు పోయారు. మర్నాడు ఉదయం

(68 వ పేజీ చూడండి)



సమాజ శ్రేయస్సు దృష్ట్యా

సెక్సు సమస్య

సెక్సుసమస్యపై "చంద్ర" వ్రాసిన వ్యాసాలలో ఇది మూడవది, ఆఖరుది. దీనిలో సెక్స్ ఎందుకింత సమస్యగా పరిణమించిందనే విషయం చర్చించారు.

కామప్రవృత్తి జీవి సామాన్య సహజమన్నారు; సృజనకారణమన్నారు; గార్హస్థ్యం జోడెడ్లబండి అన్నారు; ఇద్దరూ సరిసమానంగా గృహ నిర్వహణ బాధ్యత వహిస్తూ జీవయాత్ర సాగించాలన్నారు; దీనికి లాంఛనంగా వివాహసమయంలో కాడి కూడా నూతన వధూవరుల మెడలపై మోపి, ఇద్దరూ సమానం సుమా అని పదిమందిపెద్దల ఎదుటా ఋజువు చేశారు; ఈ సమానధర్మాన్నే ఉపనిషత్తులూ "మాతాపూర్వరూపం, పితోత్తరరూపం, ప్రజా సంధిః, ప్రజననగ్ం సంధానం" అని భార్యాభర్తలలో ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అనే భేదమీ లేదు, ఒక నాణెపు రెండుపక్కలే అని ఉద్ఘోషించాయి; ధర్మశాస్త్రాలు, కావ్యాలు ఇద్దరూ ఒక్కటేనని పదేపదే ప్రకటించాయి. ఇద్దరూ సమానమే అయితే, మరి సెక్స్ ఎందుకింత తీవ్రసమస్యగా పరిణమించింది? పెనుభూతంగా పలువురికి కనిపిస్తున్నదిది?

దీనికికారణం పురుషునిస్వార్థచింతే నని, అధికారబలమేనని నిర్ణయించవలసివస్తుంది. స్త్రీదేహంలో కొంతవయసు రాగానే కలిగే మార్పులను చూస్తూపోయి, తనంత స్వరూపం అకస్మాత్తుగా కడుపుచించుకొని ఎదుటపడి కేరుమన్నందుకు కారణం తెలీక, అదేదో మాయ, శక్తిఅనుకొని స్త్రీకిప్రాధాన్యమిచ్చిన మాతృలీనసంఘవ్యవస్థనాటి సంగతి వేరు. స్త్రీ తన సహజశారీరక పరివర్తనంతో సాలీడులాగ తనచుట్టూ మోహజాలం అల్లుకొని, పురుషులను ఆకర్షించి, దగ్గరచేరిన వారిని, బిగువుగాపట్టుకొని గుప్పిట్లో పెట్టుకునేది. అప్పుడామె దేవత; శక్తి; కాళి; సృష్టిస్థితిలయకారిణి అయింది. కాని పురుషుడు తన కాయబలం గుర్తించి, ప్రజనన కర్మలో తనకూ ప్రధానభాగం ఉంది, తను లేనిదే సుఖం, సృష్టి కలుగవు—అని పదిలపరచుకొన్న తరువాత పరిస్థితి తారుమారైంది; మాతృలీన వ్యవస్థ ముక్కచెక్కలయింది.

పురుషుడు తన శరీరబలంతో సాధ్యమైనంత మంది ఆడవారిని అదుపులో పెట్టుకోసాగాడు. వారంతా తన ఉపభోగంకోసమే నని నమ్మకం ఏర్పరచుకున్నాడు. తను పురుషుడు, సృష్టికర్త. తను అనుకుంటే అన్నీ చేయగలడు. స్త్రీ తనకు అపూర్వానందం కలిగించి, తనపిల్లల,పాలన చేస్తున్న మాట నిజమే. అయినా ఇల్లు కదిలి కష్టపడి సంపాదించి తెచ్చేవాడు—అది అనాగరక కాలంలో వేటతో కావచ్చు, తర్వాత కృషి మున్నగు వాటితో కావచ్చు—తనే అన్న ఆత్మవిశ్వాసం కలుగగానే స్త్రీని కట్టుదిట్టం చేసుకోడం ప్రారంభించాడు. ఆమె తన ఆస్తి; తనకు ఉపయోగించే గుర్రం, ఎద్దు, ఆవు వంటిది అని నిశ్చయించుకొన్నాడు. సంపాదించే కష్టం కొంచెమైనా లేక తన చుట్టూ అందరినీ చాంద్రాయణం చేయించగల స్త్రీ శారీరకంగా పురుషునికంటే శక్తిహీనురాలు కావడంవల్ల క్రమముగా తన అధికారాలు కోలుపోయి, పాణిగృహీతి, ద్వితీయ, సహధర్మచారిణి అయివున్న ఆమె కేవలం భార్యగా (భరించబడేదిగా), జాయగా కేవలం(పిల్లలు కనేదిగా) దిగజారిపోయి, పురుషునికి లొంగవలసి వచ్చింది. ఇక ఆమెను చట్టాల చట్రంలో బిగించివేసే మేధావులకు కొదవా?

"యత్ర నార్యస్తు పూజ్యంతే
రమంతే తత్ర దేవతాః"

అన్న మనుమహాభాగుడే "అస్వతంత్రాః స్త్రియః కార్యాః" అని తెగేసి చెప్పాడు. తోబుట్టువైనా, తండ్రైనా, కొడుకైనా అందంగాఉంటే సరి ఆడది నోరూర్చుకుంటుంది. కనుక జాగ్రత్తగా ఉండు అని హెచ్చరించాడు. మనకు అనుకూలముగా, చెప్పిన మాట వినే స్త్రీని పూజిస్తాము; ఎదురు తిరిగితే ఊరుకుంటామా? కదలనివ్వం. చిన్నప్పుడు తండ్రిపాలుగున, వయసులో మొగుని పక్కన, ముసలిముప్పులో కొడుకు పంచన పడిఉంటుంది. ఉండాలి—అన్నాడు మనువు. నేను సంపాదించి పెడుతున్నాను గదా, నీ కెందుకు శ్రమ! ఇల్లు ఎందుకు కదులుతావు? ఎవరైనా లాక్కుపోతే నాలాగా నిన్ను చూచుకోరు. నా దగ్గరే ఉండు. నాలో సగం నీవు. నీకేం తక్కువ చేశాను. నేను మరొకతెను తెచ్చి పెట్టుకుంటే నీదేం పోయింది?—ఇది స్త్రీకి అధికార ప్రాధాన్యం అంతరించిన తర్వాత పురుషునికి కలిగిన మార్పు. ఇదే సెక్స్ సమస్యగా, ప్రకోపకంగా పరిణమించడానికి ప్రధాన కారణం.

ఒకప్పుడు మానవునికి సంతానమే లక్ష్యం ఆదర్శం, ప్రయోజనం, పురుషార్థమూను. తనగుంపు పెరగాలి. తనకు అండగా ఉండే వారు కావాలి. తనేకాదు, తన గుంపులోని వారు. ఎవరు తన వంశంలోని ఆడవారికి సంతానం కలిగించినా తనకు సంతానం కలిగినట్టే; తన బలగం పెరిగినట్టే. దేవర న్యాయంతో కాని, నియోగంతో కాని, మరేవిధంగా గాని సంతు కలగాలి. ఈ భావం ప్రబలంగా ఉన్నప్పుడు

"ఔరసః క్షేత్రజశ్చైవ
దత్తః కృత్రిమ ఏవచ,
గూఢోత్పన్నో పవిద్ధశ్చ"

అని పలువురు పుత్ర రత్నాలను పరిగణించి, క్షేత్రజునికి రెండవ స్థానం ఇచ్చిన సంఘంలో, క్రమంగా దేవర న్యాయంపై రోత కలిగి, అన్న భార్య తల్లి అనే భావం పెంపొందించబడింది. శూర్పణఖ ముఖం ముద్దుగా చూచి, ముక్కు ఎక్కడుందో పసిగట్టి పట్టుకొని చక్కగా చెక్కివేసిన లక్ష్మన్న "సీతనగలు అనవాలుపట్టగలవా" అని రామన్నయ్య అడిగితే "అన్నయ్యా నీతోడు! ఈ దండ కడియాలసంగతి, కుండలాల కథ నాకు తెలీదు. నిత్యం పాదాభివందనం చేసే వాణ్ణి గనుక ఈ అందెలు మాత్రం వదినెవే" అని పలికాడు వాల్మీకి చెప్పినట్టు. ఎందుకు? అంతవరకు ఇంటికంతా ఉమ్మడిగాఉన్న వధూటిక—తనకోసం ఇంట్లోవున్న అన్నదమ్ములంతా ఈర్ష్యాద్వేషాలతో తన్నుకొని చావడంవల్లనో ఏమో—తల్లిలాంటి పెద్ద మనిషిఅయింది. తనకిక పోటీ లేకపోవడం వల్ల పెద్దన్న తమ్ములను ప్రేమతో చూడడూ మరి? సౌభ్రాత్రం సహస్రదళాలుగా వికసించదూ? ఈ సౌభ్రాత్రం ఎంతవరకు వచ్చిందంటే, "పశుపత్నీ సుతులు ఋణానుబంధ రూపేణ వస్తారు. పెండ్లాం పోతే మరొక పెండ్లాం వస్తుంది. కొడుకులు ఎంతమందైనా కనవచ్చు. తమ్ముడుపోతే, మరొక తమ్ముడు వస్తాడా!" అని వాల్మీకి రాముని వంటి అవతారపురుషునితోనే పలికించే వరకు. పెండ్లాం, పిల్లలు కొత్తగా వచ్చినప్పుడు, తమ్ములు రారేమో? అంటే, దేవరన్యాయానికి ప్రతికూల ప్రచారం అంత ఎత్తున—పెద్ద ఎత్తున—అవసరమైం దన్న

★ సెక్సు సమస్య ★

మాట. (అయినా, నేటికీ ఉత్తరాపథంలోని కొన్ని రాష్ట్రాలలో దేవరన్యాయం, అన్న అంతరించగానే వదినను పెండ్లాడడమనే ఆచారం పెద్దకులాలలోనూ పోలేదు.) ఈ ప్రచారంకోసం పత్నిస్థానం పశువుకు–ఇంటిలోని గొడ్డుగోదకు–తర్వాతనే అన్నంతగా దిగజారడం ఎందుకో! కామిలాకాగి అంతా పచ్చగానే కనిపించినట్లు పురుషుని చూపుమారడంతో ఆడవారు ఆస్తిగా మారిపోయారనీ, అప్పటినుంచి సెక్సు ఏదో గడ్డు సమస్యగా కరుడుగట్టుకొన్నదనీ స్పష్టం చేయడంకోసమే ఇంతగా వివరించాను ఇదంతా. పురుషుడు బహుదారలను పొంది కూడా సమానుడుగా, దక్షిణ నాయకుడుగా ప్రవర్తించగలడనీ, స్త్రీమాత్రం సాపత్నికం (సవతిపోరు) కలిగినా, నాయకుడు ఇలాటి అపచారాలు మరోకచోటచేసినా కలుషితం కాక పల్లెత్తుమాట పలుకరాదనే నిర్ణయాలు ఎంత అన్యాయపూరితమైనవో తెలుపడానికే ఇంతగా చర్చించాను.

మరొక వింతేమిటంటే, మగవాడు తను కామిని అంటే ప్రలోభపడడం పొరపాటనుకోవడం పోయి, స్త్రీ విషావర్తమని నిందిస్తూ, ఆమెకొరకే తిరుగుతూ కొట్టుకులాడడం. ఇవన్నీ నాగరకత, సభ్యత అవతరించి ప్రబలిన మధ్యయుగాల తర్వాతనే. అంతకుముందు కామప్రవృత్తి నిషిద్ధమేమీ కాదు; సెక్సు సమస్యే కాదు. సెక్సును సభ్యంగా, సహజంగా చూపిన గాథలు పురాణేతిహాసాలలో ఎన్నో ఉన్నాయి. (రాజరికపు నాగరికత, సంస్కృతి సెక్సును రాజులకు, రాజాశ్రితులకు మినహా నిషిద్ధం చేయడంవల్ల లేనిపోని బెదురు పుట్టుకువచ్చింది.) ఇప్పటిలాగ ప్రజననాంగాలను ఉచ్చరించడం పాపమేమీ కాదు. బూతులిట్లు కూడా స్త్రీలు స్వంత ఆస్తి, అన్యాక్రాంతం కాకూడదనేభావంవల్ల పుట్టుకువచ్చినవే. కామప్రవృత్తి నీచమనే భావం తరతరాలుగా మనలో నాటుకుపోవడంవల్ల దాని ఎడ మనకు ఏవగింపు చిన్ననాటనుండే కలిగే కట్టుదిట్టాలు సంఘంలో ఏర్పడ్డాయి. ఈ ఏవగింపును పాశ్చాత్య నాగరికత మరింత పట్టిబిగించింది. మనం పిల్లలను అటు చూడరాదు, ఇటు చూడరాదు, అటుపోరాదు, ఇటుపోరాదు అని గిరిగీచి పెంచుతాము. దీనివల్ల వారిలో సెక్సు అంటే ఏమిటో తెలియకముందే ఏవో దురభిప్రాయాలు, భయసంకోచాలు జనిస్తాయి. ఆడపిల్లలలో ఇవి మరీ నాటుకుపోతాయి. వారు గట్టిగా మాట్లాడరాదు; పెదవి విప్పి నవ్వరాదు; కళ్ళెత్తిచూడరాదు; కాలు సాచి నడవరాదు. ఇవి ఉల్లంఘిస్తే, నీవు ఆడదానివేమి, ఏమిటే నీ మగరాయుడితనం—అని పెద్దల పెత్తనాలు.

నిజానికి పిల్లల ఆటలే వారి భావి జీవితానికి ప్రతిబింబాలు. అప్పుడే, అజ్ఞానంగానే, సెక్సు పుడుతుంది. అమ్మాట, నాన్నాట, పంతులాట, వారి భావోద్వేగానికి, ఆవేగానికి నిదర్శనాలు. బాల్యంలో బీజప్రాయంగా ఉన్న ఈ సెక్సు బాలబాలికలకు 12, 18 ఏండ్ల బాల్య యౌవన మధ్యస్థమైన వయసులోనే శరీరంలో సహజ వికారాలు పొటమరించి, మనోవికారాలు ముప్పిరిగొనగా, అంగవికారాలవల్ల స్ఫుటం కాజొచ్చుతుంది. సెక్సు అప్పటికి పరిస్ఫుటంగా రూపుదిద్దుకొంటుందని అంటాం. అదేమిటో వారికి తెలీకముందే, వారిని మనం నిరుత్సాహపరుస్తాం. ఈ దశలోని మన తత్వం వ్యక్తులనుబట్టి విభేదించవచ్చు. ఈ సమయంలో ఉద్బుద్ధమైన భావాలే వారి పరిణయజీవితాన్ని పరిణతం చేస్తాయి గనుక, వారి కామప్రవృత్తిని సవ్యమైన మార్గంలో పెట్టవలసిన బాధ్యత, అదను ఇప్పుడే. ఇదంతా దాంపత్య జీవిత ఫలాస్వాదనం కోసమే. ఆ సుఖాన్ని మనసారా కోరాలన్నా, సంఘానికి హితకరంగా ప్రవర్తించాలన్నా సెక్సు విజ్ఞానం వారికి అవసరం. ఆ వయస్సంధిలో పెదవారి పట్టినవారు

జీవితమంతా కాకపోయినా, కొంతభాగమైనా వ్యర్థం, విషాదమయం చేసుకొనే దురవస్థ ఏర్పడుతుంది. సెక్సు దుర్జ్ఞేయంగాను, గహనంగాను ఉండి కేవలం ఔత్సుక్యంతో దారితప్పేవారూ ఉన్నారు. దీనికి కూడా విరుగుడు సెక్సు పరిజ్ఞానం. జ్ఞానం కలిగితే భయం, ఔత్సుక్యం, ఉద్రేకం అదుపులో వుంటాయి. విషయం విడమరిస్తే ఏ చిక్కూ ఉండదు. అజ్ఞానం కంటే జ్ఞానం మెరుగు గదా! అజ్ఞానంతో అంధకారంలో పడతారు! జ్ఞానం కలిగి కాలుజారినా మరలా గట్టు ఎక్కగలుగుతారు.

మన ప్రాచీనులకు కూడా సెక్సు విజ్ఞాన తెలియజేయాలనడంలో విప్రతిపత్తి యేమీ లేదు. తన విషయం, స్త్రీలవిషయం బాగా ఎరిగి, ప్రవర్తించినవాడు సఫలుడౌతాడని వాత్స్యాయనుడన్నాడు:

"స్థరతా మాత్మనో జ్ఞాత్వా
లింగా మన్యాయ యోషితః,
వ్యావృత్తి కరణోచ్ఛేదీ
నరో యోషిత్సు సిద్ధ్యతి."

ఈ విజ్ఞానం అరయనివారు పెడదారిపట్టి ఈ విషయం రహస్యం కావడంవల్ల, మనస్సు చంచలం కావడంవల్ల ఎవరు ఎప్పుడు ఏమి చేస్తాడో తెలుసుకోలేము గనుక, ప్రతివాడూ, ఇతరవిషయాల జ్ఞానం లేకపోయినా, కామ విజ్ఞానానికి సంబంధించిన, రాగవివర్ధనమైన చతుష్షష్టి కళలు తెలుసుకొన్నవాడై మెప్పుపొంది, జీవితం సుఖమయం చేసుకొంటాడని వాత్స్యాయనుడన్నాడు:

"వర్జితోప్యన్య విజ్ఞానైః
ఏతయా యస్త్వలంకృతః,
గోష్ఠ్యాం నరనారీణాం
కథా స్వగ్రం విగాహతే."

ఈ జ్ఞానం కోసమే దేవాలయాలపై బూతు బొమ్మలు, పండుగలు, పర్వాలలో శృంగార చేష్టలు, గర్భాధాన మంత్రాలలో తంతు వివరణమూను. చెప్పకపోతే అబ్బాయికి ఎలా తెలుస్తుంది అని—మన మంత్రద్రష్టలు అభాగతాన్ని దర్శించి "అరోహోరుం ఉపబర్హస్వ బాహుం, పరిష్వజస్వ జాయాగ్ం సుమనస్యమానః" అని స్పష్టంగా సంప్రయోగప్రక్రియను ఉపదేశించారు. పూర్వం గురుకులాలలో విద్యార్థి స్నాతకుడు కావడానికి ముందుగా, గురుపత్నియంగా కామపురుషార్థాన్ని ప్రవచించే వాడట.

చిన్ననాడే ఈ విషయం తెలియకపోతే, ఉత్తరోత్తరా వారి జీవితం కష్టమయం కాగలదన్నా తప్పలేదు. నేడు పారిశ్రామిక నాగరికత విస్తరిస్తున్నది. వివిధ స్వభావాల వారు, మన స్తత్వాలవారు నిర్బంధంగా ఒకచోట కలిసి పనిచేయవలసి వస్తున్నది. అలాటివారిలో పరశతి అవసరమౌతుంది. కామప్రవృత్తి అసంతృప్తంగానో, అసహజంగానో ఉన్నవారు తనతోటివారితోను, కిందివారితోను సహజంగా, సరళంగా ప్రవర్తించక విషమ చిత్తవృత్తి ప్రదర్శించడం కద్దు. ఊరికే శిక్షించి బాధించడమూ కద్దు. అలాటివారు తమ స్వభావాన్ని మృదుపరచుకొనడానికి చిన్ననాడు సెక్సుప్రవృత్తిని సక్రమంగా సంయతం చేసుకొనవలసి ఉంటుంది. అది సెక్సు విజ్ఞానం లేక సాధ్యం కాదు.

ఈ సందర్భంలో చిన్ననాటి అనుభవాలు ఎలా ఉత్తరజీవితాన్ని ప్రభావితం చేస్తాయో తెలుసుకోవడం అవసరం. సెక్సు పరిపాకానికి తల్లి ప్రాపు ...
మంటారు సెక్సు పండితులు.
...రినీ తల్లిలాగా గౌరవంతో
...వాడు భార్యనుకూడ పెద్ద...
...కాదని, దానితో సంప్ర...
ధ్వజభంగం కలగవచ్చు...
అలాగే ఆడపిల్లలకు ...
లాలన. వారిని సెక్సు
...పరచనీయక, మగరా...
పెద్దవారయిన తర్వా...
ఉద్యోగమే ప్రధాన...
పరమార్థమనుకొని గడ...
అధికారదర్పం కోరే...
లను పెండ్లాడి వా...
యిస్తారు. ఇలా కా...
...ించుకొని, లోపా...
...హీనులైన వారిలో ...
...చిత్తవృత్తి కనిపిస్తాయి.
...సెప్పను బోధించక తప్పదు.

వ్యభిచారం ప్రణయ జీవితానికి చరువు పంటిదని ఇదివరకే చర్చించాము. వ్యభిచారాన్ని అరికట్టడానికి కూడా చిన్ననాటే సెక్సు విషయాలు తెలుసుకొనడం అవసరం. కాపురంలో పొందిక లేకపోవడమే కాక తక్కిన వ్యభిచారానికి కారణాలు కావచ్చు. తప్పులు చేయనివాడు ఉండడు, దోషాలు లేనివాడొక పూర్ణ పురుషుడైన పరమాత్మే అన్న తలపు మనసులో పెరిగితే, పొరపాటున కాలుజారినవారిని కనికరించడం అన్యాయం కాదు. ఇంతకూ పెద వా కి

లోక్కువం ప్రేమించడమంత సులభం కాదని ఇదివరకే అనుకున్నాము.

సెక్సు విజ్ఞానం బాల్యంలోనే ఆవశ్యకమనడానికి మరొక బలమైన వాదమూ ఉంది. అది సంతాన నిరోధం. సంతాన నిరోధం, నిష్ఫలమైన సంప్రయోగం భ్రూణహత్యగా నిరసించారు పూర్వులు. కాని, నేడిది శాసన సమ్మతం. ప్రభుత్వమే "తిండి పెటలేను మొర్రో—మన స్సు లు చిక్కబట్టుకోండి" అని ప్రచారం ప్రారంభించింది. పూర్వపు దృష్టి బహ్వ ప్రజ అయితే, ఇప్పటి దృష్టి పరిమిత ప్రజ. కుటుంబ నియంత్రణకు కూడా చిన్ననాటి ... ం ఉప

మీకు నచ్చిన వ్యక్తి!

వ్యాసరచన పోటీ

ఉత్తమ వ్యాసాలకు 150 రూ. బహుమతి

మొదటి బహుమతి రూ. 75

రెండవ బహుమతి రూ. 50

మూడవ బహుమతి రూ. 25

పోటీ ష

1. వ్యాసరచనపోటీకి వ్యాసం పంపేవారు పోటీకూపన్ పూర్తి చేసి రచనతో జతపరిచి పంపాలి.
2. రచన అరఠావుకు మించకుండా, ఒకవైపునే వ్రాసిపంపాలి
3. దస్తూరి స్పష్టంగా, శుభ్రంగా ఉండాలి.
4. ప్రతిరచనకు వెనకవైపున రచయిత పూర్తిపేరు, చిరునామా మళ్లీ వ్రాయాలి.
5. రచనలపై తుదినిర్ణయం సంపాదకులదే. దీని విషయమై ఎట్టి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపవలను పడదు. బహుమతికి నిరాకరించిన రచనలు త్రిప్పిపంపుటకు వీలుపడదు.
6. సజీవులైఉన్న ఏ ప్రముఖ ఆంధ్ర స్త్రీ, పురుషులగూర్చి అయినా వ్రాయవచ్చును.
7. బహుమతి నిర్ణయం వ్యాసాలలో ఎవరినిగూర్చి వ్రాశారనే దానిపై కాక, వ్యాసాలయొక్క మంచిచెడ్డలను బట్టి ఉంటుంది. ఇది ముఖ్యంగా గమనింపప్రార్థన.
8. 13-2-1960 తేదీవరకూ మా కార్యాలయానికి చేరినవాటిని మాత్రమే పోటీకి స్వీకరిస్తాము.
9. రచన పంపే కవరుపైన "వ్యాసరచనపోటీకి" అని వ్రాయాలి.

(పూర్తి వివరాలకు 27-1-60 సంచిక చూడండి)

★ సెక్సు సమస్య ★

సంస్థలు ప్రభుత్వ సహాయంతో ఈ ప్రచారానికి పూనుకోడం శ్రేయస్కరమనుకుంటాను.

ఇంతటి పవిత్రమైన సెక్స్ పరిజ్ఞానం కలగడానికి యౌవన ప్రాదుర్భావంతోనే మనసులో భావాలు నాటితే యౌవనవికాసంతో ఉత్తమ కామ పురుషార్థ దృష్టి, ఆరోగ్యచింతా ఏర్పడుతాయి.

కాపురంలో పొందిక ఏమిటికి విడాకుల చట్టం వచ్చింది. ఎప్పుడుబడితే అప్పుడు తెగతెంపులు చేసుకోవచ్చు—అంటారు కొందరు లోకాయతికులు, పారదారికులు విడాకుల చట్టమే ఎందుకు?

"నష్టే మృతే ప్రవ్రజితే
క్లీబే చ పతితే పతౌ,
పంచస్వాపత్సు నారీణాం
పతి రన్యో విధీయతే."

అని పరాశరుడు చెప్పి ఉన్నాడు. విధవలుకూడా నియోగంవల్ల ఒక్క కొడుకును కనవచ్చునని మను వన్నాడు. కొన్ని కులాలలో విడిచిపెట్టి మారుమనువు చేసుకోవడం భారతదేశమంతటా ఉంది ఎంతోకాలంగా, కొన్ని వీధీ మొదలయిన రూపకోపరూపకాలలో పునర్భవు నాయికగా ఉండడం భరతశాస్త్రసమ్మతం.

కాని, ప్రణయం స్నేహపరాకాష్ఠ అనుకోడంవల్ల అలాంటి ఆచారం గౌణం అనుకోవడంవల్ల సంఘ ప్రాశస్త్యం కాలేదు. నేడు పాశ్చాత్యులుకూడా విడాకులవల్ల వైవాహికజీవితం వ్యవస్థితం కాకపోగా కొత్తచిక్కులు తలఎత్తుతున్నాయంటున్నారు. కనుక విడాకుల చర్చను వదలిపెడదాం.

"ధర్మం ప్రేమ సుఖానుభవ్య కథను
నోక్యం హి తత్త్వావ్యతే"

—చంద్ర.

★



(గతసంచిక తరువాయి)

ఆలస్యంగా స్కూలుకి వెళ్ళిన సుబ్బారావుని హెడ్మాస్టరు పిలిచాడు. ఆయనకళ్లు కోపంతో ఎరుపెక్కాయి.

'మీ ప్రవర్తన ఏం బాగులేదు.'

....

'మీరు క్లాసులకి సరీగ్గా రావడంలేదు. పాఠాలు సరీగ్గా చెప్పడంలేదు. మీమీద అన్నీ కంప్లైయింట్స్—'

'......ఒంట్లో బాగుండలేదండి.'

'వేషాలాగ నమ్మను. ఎప్పుడూ ఆ కోటేశ్వరరావు గారింటిదగ్గరే ఉంటావట—పోనీ యిక్కడ రిజైనిచ్చి అక్కడ వుద్యోగం చెయ్యరాదూ.'

'.........'

'చూడు యీనోట్సు నువ్వు చెప్పినదేనా' అంటూ ఒక పుస్తకం పైకి తీశారు హెడ్మాస్టరు.

'అవునండి.'

'గుండెకాయలో ధమనులూ సిరలూ ప్రేమలూ ఉండును—ఇదేం సైన్సు!'

'.........'

నువ్వు చెప్పినదేనా—ఏమిటి, ప్రేమలుకూడా సైన్సేనా.'

'.........'

'మనస్థిమితం లేదా. మాట్లాడవేం'

'చూడు సుబ్బారావు. నిన్ను చూస్తే జాలి వేస్తోంది. నువ్వేదో బాధ పడుతూన్నట్టుంది. మనిషిని చూస్తే ఆరోగ్యంగానే ఉన్నావు. కాని నీమూలాన పిల్లల చదువు దెబ్బతింటోంది. పోనీ కొన్నాళ్లు, సెలవు పెట్టరాదూ.'

'నేనూ అదే అనుకుంటున్నానండి.'

'జీతనష్టం మీద నీకు సెలవిస్తాను. కావాలా.'

'కావాలండి.'

'ఎన్నాళ్ళు.'

సుబ్బారావు ఆలోచించాడు. 'ఒక నెల అండి.'

'సరే, అప్లైచేసుకో. ఈ నెల్లాళ్ళూ విశ్రాంతి తీసుకుని మందుచ్చుకో మనస్థిమితానికి.'

'చిత్తం.' అన్నాడు సుబ్బారావు. మనసులో మాత్రం 'బావయ్యా. ఇక ముందు మనజాతకం నీకేం తెలుసును' అనుకున్నాడు. పరిశుద్ధమైన ప్రాణవాయువును ఒక్కసారి గుండెలనిండా పీల్చి ఉత్సాహంగా స్కూలు ఆవరణదాటి ప్రపంచంమీద పడ్డాడు.

సెలవు పెట్టిన సుబ్బారావుకి వారంరోజుల్లవరకూ సుమిత్ర కనుపించనేలేదు. ఆమె స్నేహితురాండ్రతో ఏవో ప్రోగ్రాములూ, పిక్నిక్‌లూ మొదలైనవి జరుపుకోవటం వలన ఆమెయింటిదగ్గర లేకుండాపోయింది. తర్వాత రోజున నాలుగు దాటాక వెళ్లాడు సుబ్బారావు.

'మీ అక్కయ్య వుందా.' అని అడిగాడు గోపీని.

'ఓ' అంటూ గోపీ సుబ్బారావుని ఆమె గదిలోకి తీసుకెళ్లాడు. ఆమె అక్కడ లేదు. 'కూర్చోండి. ఎక్కడుందో చూస్తాను' అంటూ గోపీ పరుగుతీశాడు. సుబ్బారావుకి చాలా కోపంగా ఉంది. వారంరోజులు తనని ఇంత విరహవ్యథలో ముంచి చంపడానికి ఆమెకి అధికారం ఎవరిచ్చారు? అనిగాలి అనుకున్నాడు.

గది వానుకునిఉన్న బాత్‌రూమ్ తలుపు తీసుకుని సుమిత్ర వచ్చింది. తువ్వాలు చుట్టబెట్టుకుని 'ఓ-సుబ్బారావ్' అంటూ ఆమె గదిలోంచి బాత్‌రూమ్‌లోకి ఒక్కసారిగా పరుగెత్తి తలుపులు వేసుకుంది. నీటిబిందువులు ముత్యాల్లా వొంటిమీద, ముంగురుల చివరలా మెరుస్తూంటే, తెల్లని వొంటివొంపుల్ని దాచలేని తువ్వాలుతో, గుండ్రని అందమైన పిక్కలతో, అందానికి మోడరన్ ఎడిషన్‌లా

సుందరీ-సుబ్బారావు

జలసుందరిలా ఒక్క నిముషం మెరుపులా మెరపిన ఆమె రూపం అతన్ని మూర్ఛుణ్ణి చేసింది. అలాగే నోరావలించి ఉండిపోయాడు.

బాత్ రూమ్ తలుపు సన్నగా తీసి 'ఆ మంచం మీద చీర యిలా యిస్తావా సుబ్బారావ్' అంటూ నవ్వుతూ సిగ్గుతో అడిగింది సుమిత్ర. గబుక్కున తేరివి తెచ్చుకున్న సుబ్బారావు 'సారీ-సారీ నేను హాల్లో వెయిట్ చేస్తా'నంటూ గదిలోంచి వెళ్ళిపోయాడు కంగారుగా.

తర్వాత కార్లో యిరువురూ బజారుకి వెళ్ళారు. సుమిత్ర షాపింగ్ చేసింది. ఖరీదైన చీరలూ, పౌడర్లూ, ఒక అందమైన నెక్లేసూ కొంది. వాటి కన్నింటికీ ఖరీదు తానివ్వగలిగితే-అనుకున్నాడు సుబ్బారావు. ఒక్క గంటలో అయిదారు వందల రూపాయలు సులువుగా ఖర్చుపెట్టిన సుమిత్ర ధనాన్ని చూసి కొంచెం యీర్ష్యపడ్డాడు సుబ్బారావు. అక్కణ్ణుంచి నది ఒడ్డుకు వెళ్ళారు. తాటిచెట్ల వెనక సూర్యుడు తాగిన వాడిలా ఎర్రగా ఉన్నాడు. తాటిచెట్ల పొడుగాటి నీడలు నదీజలాలమీద పడి కదలుతున్నాయి. సుమిత్ర ఈవేళ ఏదో గంభీరంగా ఉంది.

'ఎల్లుండి నా పుట్టిన రోజు సుబ్బారావ్. పంధొమ్మిది వెళ్ళిపోతాయి,' ఆమె అలా అంటూంటే ఆమె గొంతులో ఏదో బాధ ఉన్నట్టు తోచింది సుబ్బారావుకి. ఆమె పుట్టిన రోజుకన్న పవిత్రమైన దినం పంచాంగంలో ఎక్కడా ఉండదని సుబ్బారావుకి తెలుసును. పవిత్రమైన ఆ రోజున ఆమెనడిగి తన ప్రేమ విషయం తేల్చుకోవాలనుకున్నాడు.

'తర్వాతి రోజున నేనూ నాన్నా అమ్మా అందరం బెంగుళూరు వెళ్ళుతున్నాం'

'బెంగుళూరా!' తలమీద మోదినట్టయింది సుబ్బారావుకి.

'అవును'

'ఎందుకూ'

'మా మేనత్త అక్కడుంటోంది'

'అయితే యిప్పుడెందుకూ. బెంగుళూరు వేసవిలో వెళితే చల్లగా ఉంటుంది-ట'

'మా బావ వొచ్చాడుగా.'

'ఎక్కడినుంచి'

'అమెరికానుంచి. టెక్నాలజీలో ఏదో పెద్ద పరీక్ష ప్యాసయాడు.'

'అయితే మీ రెందుకూ వెళ్లడం'

'ఊరికినే-మా మేనత్త మరీ మరీ రమ్మని వ్రాసింది'

'మీ మావయ్య ఏం చేస్తూంటాడు.'

'అక్కడ టెక్స్టయిల్ ఫాక్టరీ యజ

ఉంటాడు మీ బావ అని అడగాలని 'ఎక్కణ్ణుంటా రక్కడ.' అన్నాడు సుబ్బారావు.

'అబ్బే పదిపదిహేనురోజులు.'

'అయితే నన్ను మర్చిపోతా వన్నమాట.'

'ఛా! అదేమిటి సుబ్బారావ్. నిన్ను కలలో అయినా మర్చిపోతానా, నా ప్రాణస్నేహితుడివి.'

చాలు అనుకున్నాడు సుబ్బారావు. జన్మ ధన్యమయింది. ఇంతకన్న ఏ ఆడది నోరు విడిచి చెప్పగలదు' అనుకున్నాడు.

తర్వాతరోజు సుబ్బారావు ఎక్కగుమ్మమూ, దిగేగుమ్మమూ. సుమిత్రకి పుట్టిన రోజుకి ప్రెజెంటు యివ్వాలంటె డబ్బేదీ, అందుకే ఎరుగున్న వాళ్ళూ, ఎరిగీ ఎరగనివాళ్ళ యిళ్ళన్నీ తిరిగాడు. సాయంత్రానికి అయిదుంబావలా వచ్చింది. చొక్కా మాత్రం చెమటతో తడిసి ముద్దయింది.

తిన్నగా ఒకషాప్‌లోకి వెళ్ళాడు. చేతిలున్న వాచీ తీసి యిచ్చి పాతికరూపాయలు తెచ్చుకున్నాడు. తీసి యివ్వమంటే అమ్మేశాడన్నమాట. తాకట్టు అయితే పదిహేనుకి మించి యివ్వనన్నాడు మరి షాహుకారు. ఎప్పుడో ఎనభైరూపాయలెట్టి కొన్న వాచీకి అంతకన్న యిచ్చేవాడు ఈ పృథివిలో అంటే యీ వూళ్ళో-లేడన్న షాహుకారు మాటల్ని పరమసత్యంగా తీసుకుని అమ్మేశాడు.

ఆరాత్రిఅంతా నిద్రలో దుస్స్వప్నాలూ సుస్వప్నాలు రెండూ కలిసివచ్చి, విశ్రాంతి లేనివాడుగా చేశాయి తను అమ్మినవాచీ గాలిలో ఎగిరిశూన్యంలోకి చుక్కలా దూసుకుపోయినట్టూ, సుమిత్ర దెయ్యం అయి 'నువ్వే కావాలి నువ్వే కావాలి' అని పీక్కుతింటున్నట్టూ, తాను రైలుకింద తల పెట్టినట్టూ, సుమిత్ర జడలో తను పువ్వులు ముడుస్తున్నట్టూ, సుమిత్ర తనని నదివొడ్డున తోటచెట్లు మాటున మసక మసక చీకట్లో ముద్దుపెట్టుకుంటున్నట్టూ......

ఆరోజు బాగా ఆలస్యంగా లేచాడు. వొళ్ళంతా బరువుగావుంది. మొహమైనా కడుక్కోకుండా అద్దంముందు కూర్చుని తన మూడూ బై అయిదవవంతు మొహాన్ని చూసుకున్నాడు. జుట్టు మొహంమీద పడుతోంది. కళ్ళల్లో నిద్రతాలూకు చీకటిరోద యింకొంది. కండలుతిరిగినఛాతీ చేతులూ బలంగా నేసేవాన్న జడంగా ఆ బల్ల వానుకుని అంటుకునిపోయాయి. సుబ్బారావు ఆలోచించుకోవడం మొదలెట్టాడు.

తనలో ఎందుకీ అలజడి!

అస్పష్టమైన భవిష్యత్తుకలన.

ఆమె అంతకన్న తన యిష్టాన్నీ ప్రేమనీ ఎలా వ్యక్తం చేస్తుంది? ఎంత మిలియనీర్ కూతురైనా ఆడదికదా!

తను చాలాకాలం వెయిట్ చేశాడు. వాళ్ళ ప్రేమ తీగలు సాగి, ఆకుతొడిగి పుష్పించడానికి సిద్ధంగావుంది.

కనుక యింక అడిగెయ్యాలి. ఈ పుట్టిన రోజున తేల్చేసుకోవాలి.

తర్వాత బెంగుళూరుకేగాదు బొంబాయి కూడా వెళ్ళమను! తాను అనుమతి యిచ్చేస్తాడు.

పెళ్ళయాక ఎలా ఉంటుంది. హనీమూన్ ఎక్కడెక్కడ! తనుకార్లో తిరుగుతూంటే నూః శరీరరూపరాక్షసుడు-అనగా హెడ్మాస్టరు పాపం ఏమయిపోతాడు...అలా అలా ఆలోచించుకుంటూ ఉండిపోయాడు సుబ్బారావు.

మేడ అంతా అందంగా అరేంజి చేయబడివుంది. అహూతులలో మొదటవచ్చిన సుబ్బారావుని చూసి 'మేష్టారు ముందొచ్చేశారే' అని నవ్వి ఫ్లవర్ వేజులలో పువ్వులు సర్దడంలాంటి చిన్నిపనులు పురమాయించింది. నౌకర్లు పనిలేకపోయినా – లేకపోవడంవల్లనే-మరింత హడావుడిగా యిటూ అటూ తిరుగుతున్నారు. అతిథులొక్కొక్కరే రావడం, నమస్తేలూ, కరచాలనాలూ, తెచ్చికోలునవ్వులూ, గొప్పలూ, డంబాలూ, అత్తరు వాసనలూ-అంత శ్రీమంతుల యిళ్ళల్లో లాగే ఉంది.

హఠాత్తుగా కోటేశ్వరరావుగారు సుమిత్రని పిలిచి 'అమ్మాయి! కిళ్ళీలు రాలేదు' అన్నాడు. సుమిత్రకళ్ళల్లో ఏంతో భయం గోచరించింది. చప్పున సుబ్బారావు దగ్గరకు వచ్చి సైకిలుమీద వెళ్ళి పోలయ్యకొట్లో కిళ్ళీలు తీసుకురమ్మని బతిమాలింది. సుబ్బారావు హాల్లోంచి సైకిలు సీటుమీదకి ఒకే గంతులో దూకడంకూడా సర్కస్ ఫీట్ లాంటిదని కొందరి గట్టినమ్మకం.

కిళ్ళీలు తీసుకు వచ్చిన సుబ్బారావుకి ఏ బల్లముందూ సీటు కాళీలేక పోయింది. సుమిత్ర హడావుడిగా ఆడ మగ స్నేహితులతో ఏవేవో కబుర్లు చెపుతూ అయిస్ క్రీమ్‌ని అంగంగా తింటోంది. సుబ్బారావు కొంచెంసేపు నిలబడి సిగ్గుతో అవమానంతో హాల్లోకి వచ్చి నిలబడ్డాడు. కోపంతో అతని పెదవులు వణుకుతున్నాయి. వెళ్ళిపోదాం అనుకున్నాడు. కాని 'సుబ్బారావ్' అంటూ పరుగెత్తుకు వచ్చింది సుమిత్ర. 'క్షమించు-తొందరలో నీమాట మరచిపోయాను. ప్లీజ్. ఎక్స్క్యూజ్ మి' అంటూ అతని చెయ్యి పట్టుకుని తీసుకువచ్చి తన కుర్చీపక్క మరో కుర్చీ వేయించి 'కాలేజ్ ఫ్రెండ్. (ఆప్తమిత్రులు) సుబ్బారావ్' అని అందరికీ పరిచయం చేసింది. సగర్వంగా సహాసంగా నెపోలియన్ సైనిక వందనాన్ని పొందుతున్నట్టుగా సుబ్బారావు నలుదిక్కులా చూశాడు.

ఛీ—ఎంత అపార్థం చేసుకున్నాడు

★ సుందరి - సుబ్బారావు... ★

సుమిత్ర అమృత హృదయాన్ని. ఎంత అల్పుడు తాను. ఎంత సంకుచిత మనస్సు గలవాడు! సుబ్బారావు సుబ్బారావుని క్షమించమని నిక్కచ్చిగా చెప్పేశాడు. అందరూ బహుమతులు ఇచ్చి వెళ్ళిపోయాక సుమిత్ర ఒంటరిగా ఉండగా చూసి తను తీసుకు వచ్చిన ఉంగరం—ఆమె కిచ్చాడు.

'ఎంత మంచి వాడవ్ సుబ్బారావ్' అంది కృతజ్ఞతతో సుమిత్ర. 'రా, అలా బాదం చెట్టుకింద కూర్చుందాం కాస్సేపు.'

ఆ వచ్చినవాళ్ళెవరో, ఎవరికెన్ని మేడలు లేక కార్లు లేక నగలు ఉన్నాయో ఎవరి

కాదు కొంతకష్టం వచ్చిందో, ఏ యే అమ్మాయిలకి పెళ్లి అయిందో, కొందరి కెందుకవలేదో-ఇటువంటివన్నీ గబగబా ఉత్సాహంగా సుమిత్ర చెప్పేస్తోంది. సుబ్బారావుకి తను అడగాలన్న విషయం ఎలా ప్రారంభించాలా అని అనుమానం, అంతకన్న ఏదో భయం-'నువ్వా సామాన్య మేష్టారువి' అంటుందేమో నన్న దిగులు...

'ఒక పాటపాడు సుబ్బారావ్, ఇందాకటి పార్టీకి తలనొప్పి వచ్చేసింది.'

అంది వెల్లకిలా పడుకుని అందాల యౌవనాంగి సుమిత్ర.

సందేహభారంతో బరువెక్కిన గుండెగల సుబ్బారావ్ 'ఈవేళ పాడలేను సుమిత్రా' అన్నాడు.

'పోనీలే_నేను రేపు వెళ్లిపోతున్నాగా.' అంది బుంగమొహంపెట్టి.

'నువ్వు వెళ్లిపోతే నాకేం తోచదు.' అన్నాడు సుబ్బారావు ధైర్యంచేసి.

'నిజంగా'

'నా కంతా శూన్యంగా ఉంటుంది.' సుబ్బారావు గొంతు గాద్గదికమైంది.

'నీ మనస్సు నాకు తెలీదూ. నాకు మాత్రం? నువ్వస్తమానూ జ్ఞాపకం వస్తూంటావు.'

ఈ సమాధానం మళ్ళీ అతని గుండెని తేలిక పరచింది.

'పాడు, సుబ్బారావు—ఒక్కపాట పాడుదూ.'

ఏదో దీనంగా జాలిగా అడిగినటనిపించింది సుబ్బారావుకి. అతనిలో రాబోయే వియోగ వేదన అంతా యిప్పుడే పెల్లుబికినట్టయింది. సహజంగా విషాదభరమైన గొంతు వచ్చేసింది. ఆ చీకటిలో అతనికంఠస్వరం రాలిపడుతూన్న తారల దుమ్ములాగా, బాదం చెట్టు ఆకులమీదనుంచి జారిపడుతూన్న చిరుగాలి వీడుపులాగా హృదయాన్ని బాధగా సోకుతోంది. 'ఓ వసంతమా, నువ్వు దూరంగా వెళ్ళిపోతున్నావు. నా మనస్సు వర్షాకాలపు దుఃఖపునీటితో నిండిపోయింది. ఇంక భయంకరమైన హేమంతం వస్తోంది. నేను ఆకులనే ఆకులని రాల్చుకుని మోడునై పోతున్నాను. నశించి పోతున్నాను.' అని ఆ పాట అర్థం. ఆ పాట ఒక చెట్టు పాడిన పాటఅని వేరే చెప్పనక్కర్లేదు.

ఆ చెట్టును తానే అనుకున్నాడు సుబ్బారావు. అనుకుంటూనే విలవిలలాడిపోయేడు.

పాట ఆపి మొహంపక్కకి తిప్పడంలో పోర్టికోలోని విద్యుద్దీపపు కాంతి అతనిమీద పడింది. అతని కళ్ళమ్మట అశ్రువులు జారడం సుమిత్ర చూసింది.

'అదేవిటి సుబ్బారావు. ఏడుస్తున్నావా?' అంది సుమిత్ర. సుబ్బారావుకి ఏదో అభిమానం ముంచుకొచ్చింది. ఏడవడంవలన తానుసుమిత్రకిలోకువై పోతాననుకున్నాడు. ఎప్పుడూ గంభీరుడూ ధీరుడూ అయిన నాయకుణ్ణి వరిస్తారుకదా అందమైన సుందరీమణులు, అందుకోసం పెద్దఅబద్ధం ఆడేడు.

'ఇది నాలో ఒక విషాదస్మృతిని రేపింది సుమిత్రా.'

'ఏమిటదీ—'

'నా మిత్రుడు డీ పాటపాడేవాడు. అతని దగ్గరే నేనిది నేర్చుకున్నాను. అతను తర్వాత పాపంచచ్చిపోయాడు.'

'అరెరె!' అంది సుమిత్ర. 'నీది ఎంత సున్నితమైన మనస్సు సుబ్బారావ్,'

కాని సుబ్బారావు చాలా బాధపడ్డాడు. ఆమె సానుభూతిని తనమీదనుంచి తనస్నేహితుడిమీదకి ఫోకస్ చేశాడు. తెలివితక్కువవల్ల. ఈపాట బెంగళూరు వెళ్ళిపోయే ఆమెనిగురించే అనీ, ఆ ముక్కలైపోతూన్న హృదయం అచ్చంగా తనదేనని చెప్పివుంటే— ఈ 'అయితే' అన్నప్రశ్న సుబ్బారావు చరిత్రలో సమాధానంలేని క్లిష్టసమస్య అయిపోయింది.

'నువ్వు బుల్ బుల్ వాయిస్తూ పాడితే ఎంతో బావుంటుంది.' — అంది సుమిత్ర

'నీకు బుల్ బుల్ యిష్టమా.'

'చాలాయిష్టం.'

'అయితే ఒకటి కొంటాను.'

'కొదు కొదు. ఇక్కడ మంచివిఉండవు. బెంగుళూరువెళ్ళగానే కొని నీ పేర పార్సెల్ చేసి పంపిస్తాను. నేను వచ్చేటప్పటికి బుల్ బుల్ మీద నువ్వుపాడాలిసుమా.!'

'ఓ_తప్పకుండా' అన్నాడు సుబ్బారావు.

తర్వాతరోజున మఫర్ మొహానికి చుట్టుకుని, ముంగురులు చిలిపిగా నొసట నాట్యం చేస్తూంటే, తెల్లని పలువరుస కన్పించేలా నవ్వుతూ గుడ్ బై చెబుతూ, చేరుమాలు ఊపుతూ రైలులో కనుమాపుమేరదాకా వెళ్లిపోయే సుమిత్రని చూసి చూసి బరువుగా నిట్టూర్చి అంతకన్నా బరువుగా అడుగులు వేసుకుంటూ వచ్చేశాడు సుబ్బారావు.

> ఒక తత్వశాస్త్రవేత్త పిచ్చాసుపత్రిలో వినోదం సేవిస్తున్నాడు. ఒక పిచ్చివాడిని ఉద్దేశించి "అసలునువ్వేఅశోకచక్రవర్తివని ఎందుకనుకోవాలి?" అన్నాడు.
>
> పిచ్చివాడు: "సాక్షాత్తు భగవంతుడే నాతో చెప్పాడు."
>
> మరో పిచ్చివాడు: "అబ్బే నేనేం చెప్పలేదు."
>
> భమిడిపాటివెంకట్రామయ్య,
> విశాఖపట్టణం.

ప్రకృతీ ప్రజలూ అందరూ నిదానంగా కనిపించారు సుబ్బారావుకి. అదే కాదు, అతని మనస్సు ఓఘాయిత్యంతో నిండిపోయింది.

'చూశావా సుబ్బారావు. ఈ 'లాం. బ్రేటా' మోటారు సైకిల్ మొన్ననే కొన్నాను. ఎలావుంది' అన్నాడొక క్లాసుమేటూ ధనికుడూ అయిన మిత్రుడు.

'తప్పకుండా ఏక్సిడెంట్ అయి చచ్చిపోతావు' అందామనుకున్నాడు కాని పేలవంగా నవ్వి 'బాగుంది' అన్నాడు.

'సుబ్బా నీకోసం కష్టపడి పెట్టానురా వడియాలు.' అంది తల్లి.

'తీసుకెళ్లి గోదావరిలో పడెయ్యి.' అన్నాడు విసురుగా సుబ్బారావు. తల్లి విస్తుపోయింది.

'అన్నయ్యా పువ్వులజడ అల్లుకున్నాను చూడు.' అని జడని ముందుకువేసుకుని గర్వంగా చూపించింది చెల్లెలు.

'చదువూ సంధ్యా లేదుకాని పువ్వుల జడలు! ఊరికే యింతింత జుట్టు పెంచుకోవడమూ, వాటికి అత్తరూ పువ్వులూ— నీకు క్రాపింగ్ చేయించి పారేస్తానుండు.' అని విసురుగా వెళ్లిపోయాడు.

సుమిత్ర ఊళ్లో లేనిదే యింత విప్లవం కలుగుతుందని ఎవరు అనుకుంటారు? ఆహారం రుచించక, ఏ కాంతం పడక, పలుగురిలో తోచక, రాత్రుళ్లు నిద్రపట్టక, పగలు ఎప్పటికీ రాత్రి అవక - చిక్కిపోతున్నాడు సుబ్బారావు. అయిదవ రోజున సుబ్బారావుకి పార్సెల్ వచ్చింది. అతని మొహం కలకల లాడింది. రోజూ నది వొడ్డుకిపోయి అరచోటులో కూర్చుని బుల్ బుల్ సారించేవాడు. పాట పాడేవాడు. తాటితోపు తల ఊపేది. నదిలో నీళ్లు ఆనందంతో జలజలమని చప్పుడు చేసేవి.

సుబ్బారావు ప్రేమికుడు. ఇది ప్రేమతపస్సు.

'ఏరా, అడిగావా ఆ అమ్మాయిని పెళ్లి మాట' అన్నది తల్లి ఒకరోజున. ఏమిటో మధ్యమధ్య ఆమెకి అనుమానం ఎక్కువౌతూంటుంది. ఒక నెల్లాళ్లు సెలవు పెటాడు కొడుకు. తాకట్టు మీద తెచ్చిన డబ్బు అయిపోవచ్చింది. ఎండమావుల్ని నమ్ముకుని ఎన్నాళ్లు బతకడం.—ఇదే ఆమె సందేహం.

కాని ఆమె 'బుల్ బుల్' పంపడమూ, ఆమె ఉత్తరంలో 'మా మేనత్తతోనూ బావతోనూ నీ మాటే చెబుతూంటాను, అని వ్రాయడమూ—ఇది తిరిగి ఆమెకి అతనీ ధైర్యాన్ని కలిగించాయి. ఆ ఏడుకొండల



ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని కొంగ్రొత్త పెస పౌడర్లు!

గోకుల్ శాంటోల్ టాయిలెట్ పౌడరు

శుద్ధమైన చందనపు చెక్కల పొడరుతో (మైక్రోనైజ్డ్) చాల ఇంపైన టాల్కం చేర్చబడి తయారుకాబడిన పౌడరు. మీ ముఖ కాంతిలో మెరుగు చూపును. చెమటను అపును, చాలకాలము వాసన యుండుట దీని ముఖ్య విశేషములు చెమట పొక్కులను అపుచేయును.

గోకుల్ శాండల్‌వుడ్ టాయిలెట్ పౌడరు

శుద్ధమైన చందనపు చెక్కలనుండి తయారుకాబడిన పౌడరు శ్రేష్ఠ పౌడరులకు వలయునంత మర్దితము చేయబడినది

గోకుల్ బ్యూటీ పౌడరు:

పరిశుభ్రమైన పసుపుకొమ్ముల నుండి తయారుకాబడిన పౌడరు. వివిధ చాయలలో గలవు. మీ ముఖవర్చస్సును పెంపొందించుటయేగాక క్రిమి సంహారక సంబంధమగు, వట్టియు గుణములు గలది దీని సువాసన గంటలతరబడి నిలచియుండును

టి.యస్.ఆర్ & కో., కుంబకోణమ్

C. L. Mani

★ సుందరి - సుబ్బారావు... ★

వాడే తీసుకుంటె ఓడలు బళ్లూ బళ్లు ఓడలు అయిపోవా!

అలాగ పాడుకుంటూ, ఆలోచించుకుంటూ రోజులు గడుపుతున్నాడు సుబ్బారావు.

కాని కాలం సరిపోయేది కాదు సుబ్బారావు ఆలోచించుకోవడానికి. కాలం యిరుకుగా పాత కలకత్తా గల్లీలాగ వుంది. పాపం ఎన్ని ఆలోచించుకోవాలి తాను. సుమిత్రతో తానింతవరకూ గడిపిన ప్రతి క్షణమూ జ్ఞప్తికి తెచ్చుకునేవాడు. ప్రతీ మాటా తనలోతను అనుకునేవాడు. ఆమె ప్రతికదలికనూ ఆలోచించుకుని తన్మయత్వం పొందేవాడు

ఇంక ఎన్నాళ్ళకి వస్తుందో సెకనులతో సహా లెక్కపెట్టేవాడు. వచ్చిన తర్వాత బెంగళూరు చల్లనిగాలికి ఆమెవొళ్లూ మొహమూ యింకెంత అందంగా అవుతాయో, తన వివాహ ప్రతిపాదనకి ఎలాగ సిగ్గుపడి ఓరగా చూస్తూ 'అలాగే' అని అంగీకారం సూచిస్తూ నవ్వుతుందో, తమ దాంపత్యజీవితం... ఓ రోజున సుమిత్రకి వేవిళ్లని అమ్మవచ్చి తన చెవిలో ఊదడం కబుర్లు ముద్దులూ కాగ లింతలు సర్దాలు, పాల అలుకలు షికార్లు...

పక్కన నవ్వుకున్నాడు సుబ్బారావు. బల్లమీద అద్దంలో మూడూ బై అయిదవ వంతు అతని ప్రతిబింబం కూడా పక్కన నవ్వింది.

సెకండరీ గ్రేడు స్కూలుటీచరు సుబ్బారావు మిల్ ఓనర్ కోటేశ్వరరావుగారి అల్లుడు.

మూడూ బై అయిదవవంతు అద్దంలోకి అరమోడ్పు కన్నులతో చూశాడు సుబ్బారావు

భవిష్యత్తునిగురించిన ధీమా ప్రాణవాయువులా వెళ్ళి అతని ఛాతీని రెండంగుళాలు పెద్దదిచేసింది.

అతని యౌవనం అందమైన స్వప్నాల్ని దండగా అల్లి అతని మెడలో వేసింది.

స్వప్నాలు నిజాలుకాబోయే క్షణం కోసం అతను జీవితపు మెయిన్ రోడ్డుమీద నిలబడి చూస్తున్నాడు.

అలా చూస్తూ నిలబడివుండగా పోస్ట్‌మన్ ఉత్తరం తీసుకువచ్చి ఇచ్చాడు. ఆతృతతో విప్పి చదివాడు.

"రేపు మధ్యాహ్నం బండికి వస్తున్నాము. సాయంత్రం కలుసుకో.—సుమిత్ర."

అతను చేసిన అప్పుడు ఆనందరవానికి— కంగారుగా వెనకాల తల్లీ చెల్లెలూ వచ్చి నిలుచున్నారు.

"అమ్మా—సుమిత్ర రేపు వస్తోందమ్మా."

'సాయంత్రం నన్ను కలుసుకోమందమ్మా'

"అడిగి తేల్చేసుకుంటా నమ్మా."—గబగబా అనేశాడు సుబ్బారావు.

"ముహూర్తం త్వరగా పెట్టించెయ్యి. ఏకంగా సెలవు పొడిగించవచ్చును. ఆ తరువాతనుంచీ స్కూలుకి మానకుండా వెళ్లొచ్చును" అంది తల్లి.

అమాయకురాలైన తల్లి కేసి ఎంతో సానుభూతితో చూశాడు. "ఇంకా నాకు ఆ వెధవ స్కూలు మేమిటమ్మా"

"అదేమిట్రా, నెలకి కరకులాగా ఎనభై రూపాయలు వస్తూంటే కాదంటావూ... నీకుమాత్రం యేదో పనిలేకపోతే యేం తోస్తుంది" అంది తల్లి.

"ఎనభై రూపాయలంటే నీకూ, నాకూ, పక్కింటి బ్యాంకి గుమాస్తాగారికీ, అవతల ఇంటి టైపిస్టు స్వరాజ్యమ్మగారికి గొప్పగాని—సుమిత్రకేమిటమ్మా. కోటీశ్వరరావుగారింట్లో నౌకర్లకి మూడు వందలకూ పాతుల జీతాలమ్మా. సుమిత్ర పౌడరు నెలకి అయిదువందలయితే యింత తక్కువ ఖర్చు పెట్టుకుంటున్నావేం ఒంట్లో బాగు లేదా అని కూక లేస్తాడమ్మా వాళ్ల ఫాదరూ!" అన్నాడు సుబ్బారావు.

'నిజంగా' అంది ముక్కుమీద వేలుపెట్టుకుని తల్లి.

సుబ్బారావుకి తిరిగీ ప్రకృతీ పరిసరాలూ అన్నీ రమణీయంగా కనుపించాయి. రాత్రి అంతా ఒక్కడూ బుల్ బుల్ మీద హాయిగా విసుగూ లేకుండా ఎన్నో పాటలు పాడుకున్నాడు. తర్వాతరోజున చాలా ఆలస్యంగా పక్క మీదనుంచి లేచాడు. సూర్యకాంతి తెల్లగావెచ్చగా రోడ్డుమీదా, రోడ్డు అవతలి తురాయి చెట్లమీదా, ఆఖరుతురాయి చెట్టు కొమ్మచివర వ్రాలినపాలపిట్ట రెక్కల మీదా పడుతోంది. బెదురూ బెంగా లేనిఏదో కొత్తలోకంలోకి వచ్చాననుకున్నాడు సుబ్బారావు.

అందంగా రెండు గంటలు ముస్తాబై సాయంత్రం వేళ బయులుదేరిన సుబ్బారావు హృదయం కొంచెం సంకోచంతో రెపరెపలాడినా, ఎక్కువగా ధీమాతో నే కొట్టుకుంటోంది. పేరూ ప్రతిష్ఠా, హోదా. సావకాశమూ లేని అతని జీవితం ఈరోజున ప్రేమతో పునీతమై ఉన్నతమై నిలబడింది. ప్రేమించి—ప్రేమకోసం బికార్లైనవాళ్ల చరిత్రని తాను చదివాడు. కాని ప్రేమతో పాటు సిరిసంపదా కూడా పొందబోయే తన

(54-వ పేజీ చూడండి)



తాతయ్యపేరే తనకూ పెట్టారు. ఆయన రమణయ్యగా చెలామణీ అయితే యితను రమణమూర్తి అయ్యాడు. ఆయనలా బుగ్గమీసాలు, తట్టలాంటి తలపాగా, పాటి నూలుపంచా, లాంగుకోటూ యితనికి లేవు. కానీ యితనికి వాటిమీద భక్తి లేక పోలేదు. ఇంతకీ తాతయ్య అంటే అతనికి జాలివేస్తుంది. ఎంత మనస్థైర్యంలేని మనిషనీ! తను విన్నదేమంటే, ఒకనాడు తాతయ్య మంచి యౌవనంలో వున్నప్పుడు తన తోటలోనికి తనపాలేరు కూతురు గడ్డికోసుకోడానికి వచ్చిందట. దాని ఒళ్ళువంపులు చూసి సమ్మోహితుడై, రంభలాంటి భార్య వుండగా, దానికి దాసోహమని ఒక యిల్లు కట్టించి మరీ, అందులో వుంచాడట. తాతయ్యకూ ఆమెకూ కలిగినపిల్లల పిల్లలను చూస్తున్నాడంటే యిందులో అబద్ధం యేమీ లేదు. తను ఆ పేరుగలవాడైనా అంత హేయానికి ఒడిగట్టడం సర్వకల్ల అనుకున్నాడు మూర్తి. వచ్చిన తాతయ్య ఒకే కొడుక్కి ఒక చక్రవర్తికి పెళ్లి చేసినట్లు చేశాడట. ఏడు రోజుల పెళ్ళికి యేడు గ్రామాల ప్రజలకు సంతర్పణ చేశాడు. ఏడు భోగం మేళాలు యేడు పట్టణాల నుండి తెప్పించాడట. పెళ్ళి కొచ్చినవాళ్ళందరికీ బట్టలు పంచిపెట్టాడట. ఆ స్త్రీలో నాలుగోవంతు వూడిపోయినా, యీనాటికీ ఆ చుట్టుపట్ల పల్లెల్లో యీ పెళ్లి గురించే చెప్పుకుంటారు. ఇంత పటాటోపంగా పెళ్ళి జరిగినా యిందరి ఆశీర్వచనాలు పొందిన జంట జీవితకాలమంతా తగువులతోనే గడిపారు. తండ్రిపోయేసరికి మూర్తి పదిహేనేళ్ళవాడు. అంతా తన నెత్తిమీదే పడింది. తన యింజనీరింగు చదువయి ఉద్యోగం చూసుకొని తన పెళ్లి తనే నిర్ధారించుకోవలసి వచ్చింది. అతని తాతయ్య, తండ్రి పెళ్ళిళ్లలో చేసినపనులు తను సమర్థించలేక పోయాడు. పెళ్లి అనేది ఒక పవిత్రబంధం. ఆ బంధం పడే ముహూర్తంలో యెంతో నిశ్శబ్దత వుండాలి. హృదయంనించి వుబికే భక్తిలా ఆ క్షణంలో ఆ పెళ్లి తాలూకు పవిత్రత ఆవరించాలి. అట్టహాసమైనదేదీ అతను సహించలేడు. అన్ని హంగులున్నా ముదురురంగు చీరకట్టినందుకు ఒక అమ్మాయి నచ్చలేదు. ఒక యింటికి పెళ్లిచూపులకువెళ్లి ఆయింట్లో చవకబారు డిటెక్టివ్ నవలలు చూసి తిరిగి వచ్చేశాడు. తన పెళ్లి తనకు తప్పించి మిగతా వారికి ఒక సమస్య అయిపోయింది. వీడికి వచ్చిన పెళ్లాం యెక్కడా దొరకదన్నారు కొందరు.

కానీ ఒకరోజున విధిలేక దూరపుబంధువుల యింట్లో పెళ్లి, అమ్మ బదులు తనే వెళ్లవలసివచ్చింది. ఆ పెళ్లిలో ఒక అమ్మాయిని చూశాడు. ఎందుకో ఆమె వేపు, ఆ అమ్మాయి తన వేపు చూడకపోయినా మరీ మరీ చూడ బుద్ధిపుట్టింది. చిన్న ఒంటి తెల్లరాడితో

ముక్కుపుడక వుంది. వాలుజడకు జడ గంటలు వేసుకుంది. ముఖానికి పౌడరు లేదు. ముఖం స్వాభావికమైన అందంతో కాసింత సిగ్గును కలుపుకొని వుంది. ఆ కట్టిన ఆకాశం రంగు చీరతో ఒక ఉపాధ్యాయనిని చూసినట్లయిందతనికి. చదువుకుందని విన్నాడు. చదువుకున్నా యీమె రంగు మార్చలేదు. ఏ దేశంలో పుట్టిందో ఆ సంస్కృతినించే తన ఆహారం పీల్చుకొని చక్కగా నమ్రతతో మెసలుతోంది లాలిత్యంతో పాటు హుందా, మర్యాద ఆమెలో గోచరించాయి. చలాకీతనం కన్నా కొద్దిపాటి విచారం ఆ ముఖంలో కనిపించగానే యీ పిల్ల తప్పక నా పెళ్ళాం కాబోతుందని నిర్ధారించుకున్నాడు.

కట్నం కానుకలు లేకుండా ఒక ఇంజనీరు అల్లుడుగా వస్తుంటే యెవరు సంతోషపడరు? వేగిరం పెళ్ళి చేస్తే యింకెవరూ మనసు మార్చరని సాధారణంగా పెళ్ళి కూతురు తండ్రి తొందర పడ్డారు. కాని ఈ తొందర తను పడలేదు. "మీ వాళ్ళంతా మా పల్లెటూరు వచ్చి మా మంచీ చెడ్డా చూసుకున్నాక అప్పుడు సంబంధం స్థిరం చేసుకుందాం" అన్నాడు. ఈ మాటలూ, ఈ పెద్దమనిషితరహా తన కెంతో నచ్చింది. పెళ్ళి స్థిరమైంది. అచ్చు తెనుగులో పసుపు రంగు కాగితంమీద హోదాలసంపర్కం లేకుండా శుభలేఖ అచ్చొత్తింపించాడు తనకు నూట్లూ బూట్లూ కాక పాటినూలు పంచెలే కావాలన్నాడు. తన ఉద్దేశాలు, భావాలూ కలవాళ్లు తనకు తారసిల్లకపోవటంవలన తనకు మిత్రులు లేరనే చెప్పొచ్చు. తెలిసిన బహు కొద్దిమందిని తన వెంట తీసుకవెళ్ళటం తనకు యిష్టంలేదు. పెళ్ళిలో యేవేవో పందికొక్కు చేష్టలు చేస్తారు. అవి తనకు నచ్చవు. అంచేత తన యీడువారు తనొక్కడే పెళ్ళికి ప్రయాణమైంది.

ఆ కుగ్రామంలో తన మామగారిది ఒక్కటే పెంకుటిల్లు. మిగతావన్నీ గడ్డితో నేసినయిళ్ళే మామగారు గ్రామకరణం. ఆ వూరు తన కెంతో నచ్చింది. ఒక చిన్న యేరు గలగల పారుతోంది. తూర్పు వేపు ఒక శివాలయం. ఊరిలో మామగారి యింటి దగ్గరలో చిన్న బడికూడా వుంది. వీళ్ళ కిచ్చిన విడిదిలో సంతృప్తిగా కూర్చున్నాడు. ఆ సంతృప్తి తనలో అట్టేసేపు లేదు. ఏ ఆర్భాటం వుండకూడదని అనుకున్నాడో అదే వుంది యీ పెళ్ళిలో! మామగారు మంచి నూటు కొన్నారని విన్నాడు. పెద్ద యింజనీరు కదా పెళ్లిలో అది వేసుకోవాలని పట్టు పట్టున్నాడు. కట్నం పుచ్చుకోకపోయినా ఆ డబ్బు విలువ బంగారం కూతురుకు తగిలిస్తున్నారు. బ్యాండుమేళం పట్నంనించి వచ్చింది. ఊరంతటికీ సంతర్పణ జరగబోతోంది. ఈ వైభవానికి తల్లి సంతోషపడ్తూంటే మూర్తికి చిరాకెత్తుతోంది. ఈ అన్నిటివలన వచ్చిన చిరాకు లౌడ్‌స్పీకరు తొలిసారి వాగగానే ఒక్కసారి పగిలి ప్రజ్వరిల్లింది. ఇదేమిటి పెళ్ళా లేక సంతా అనుకున్నాడు. ఈ యెడ్వర్టైజ్‌మెంటు అంతా దేనికి? పెళ్ళి తాలూకు పవిత్రతనంతా కాల్చేసే కప్పల డప్పుల్లా యీ గందరగోళమేమిటి? ఇంకెంతసేపో ఆలోచిస్తూ కూర్చోలేకపోయాడు. లేచి పెళ్లి పందిరి వేపు నడిచాడు.

ఆ కామిక్ రికార్డు విని సంతోషంతో గంతులేస్తున్న కుర్రకుంకలు అగపడ్డారు. ఆనందంతో తలలూపుతున్న పల్లెప్రజ తారసపడ్డారు. పసందుగా వుందని గురిసి వెలిగే పల్లెపడుచులూ కనపడ్డారు. తొలిసారి పాటల యంత్రాన్ని యీ వూరికి రప్పించి తమ కింత ఆనందాన్ని యివ్వటానికి కారకుడైన ఆ పెళ్ళికొడుకుపై అందరి దృష్టి పడింది.

ఆ పల్లెప్రజల సమూహాన్ని చూడగానే ఆపమని వచ్చే అరుపు బలవంతాన మింగివేశాడు. గొంతుకలో వెలక్కాయపడ్డట్టయిపోయింది.

ఇంతలో అగుంపును తోసుకుంటూ ముందుకువచ్చి నిల్చుంది ఒక యువతి. కొంత అలజడి జరిగినా ఆ చెదరిన జుట్టుతో ఖాతిరు లేనట్లుగా నిల్చుంది. ఆ మరుక్షణంలో పాట విని ముఖం వెలిగిపోతోంది. మబ్బుల బయట నించి వచ్చిన చందమామలా వుంది. ఆశరీరం చాలా పొందిగ్గా, బిగువుగా, నిదానంగా వుండి ఆమెను వుషారుగా వుంచింది. ఇరువేపులనున్న మగవాళ్ళు ఆమెతో సరసాలకు లంకించుకున్నట్లు వాళ్ళ ముఖభంగిమలు చెప్తున్నాయ్. ఆమె వీటిని చాలా చులకనగా తీసుకుంటోంది. శరీరాన్ని తాకుతున్నా, ఆమె పట్టించుకోవటం లేదు.

మూర్తి వేపు యెగాదిగా చూసింది. ఆకళ్ళలో కళ్ళెంవున్నట్లుంది మూర్తి అక్కడనించి వెళ్ళిపోయాడు. ఆమె అంటే అసహ్యించుకోబోయాడు. ఆమె గురించి అనుకోకుండా వూహించుకోసాగాడు. బహుశః మదపిచ్చి వుండవచ్చు లేదా తన వారెవరూ లేకపోవచ్చు. ఆశరీరం అలా నిగనిగలాడేట్లు వుంచడానికి దానినే అమ్ముకుంటూ వుండవచ్చు. లేకపోతే అంతమంది మగవాళ్ళు అంత చనువు తీసుకోరు. సరే యిలాంటివాళ్ళ గురించి తలుచుకోవటం మెంగుకని వూరుకోబోయాడు. ఇంతవరకూ యిలాంటి పరిస్థితిలో తను యిరుక్కోలేదు. ఇలాంటి జాకెట్టు లేని జవ్వనిని చూడనూ లేదు. యీమెలో తన తాతయ్య చూసిన పాలేరు కూతురు అగపడింది. తాతయ్య వేగంతో వొచ్చాడు గానీ తాతయ్య బుద్ధితో యీరమణమూర్తి పుట్టలేదు అనుకున్నాడు.

ఉదయం జరగవలసిన తంతు అంతా జరిగిపోయింది. ఆ పల్లె పడుచుతోపాటు చాలామంది యీ తంతు అంతా తిలకించారు. అలకపెళ్ళి కొడుకు అయ్యాడు. విధిలేదు. దేవాలయం దగ్గర మకాం వేశారు. తన జటువాళ్లెవరూ లేరు. ఉన్నవాళ్లయినా తనవూహలకూ పోకడలకు సరిపడేవాళ్ళు కారు. సాయంత్రందాకా దేవాలయం మండపం చివర కూర్చొని నీలి ఆకాశం వేపు, తోటలో పువ్వులూ, వాటిపై వ్రాలే తుమ్మెదల వేపు చూస్తూ దారిపోయే వాళ్ళ మాటలూ, శబ్దాలూ వింటూ కూర్చున్నాడు. ఎవడో కుర్రకుంక నందివాహనంపైనున్న గంటను వాగించాడు. అది మోగి చాలసేపు 'గీ' మంటోంది. ఉదయం జరిగిన సంఘటన యింకా తన మనస్సులో అలానే 'గీ' మంటోంది.

అదేవరో బజారు మనిషి. ఆమెగురించి తనెందుకంతగా తల పాడు చేసుకోవాలి. తను కాంక్షించిన వస్తువు తన భార్యగా దొరికింది. రమణమూర్తికీ రమణయ్యకు చాలా తేడావుంది అనుకున్నాడు. ముహూర్తం వేకువఝామున పడింది. అంతవరకు దేవాలయంలో వుంచడానికి యిష్టంలేక చీకటికాగానే పెళ్ళికొడుకును బడిలోనికి తీసుకవచ్చారు. పెట్రొమాక్సు దీపం వెలుగుతోంది. తనతో కొంతసేపు నలుగురైదుగురు వున్నారు. వాళ్ళ మాటలేగాని మూర్తి కలుగజేసుకోలేదు. కొందరు విసిగి వెళ్ళిపోయారు. ఇద్దరు ఆ చాపలమీదే దొర్లుతున్నారు. పెట్రొమాక్సు దీపం అంతరాయంగావుంది. అంత వెలుగు తనకూ పడలేదు. ఆ లైటు అవసరం పెళ్ళి యింట్లో వుంది. హరికేన్‌లాంతరు తెప్పించి యీ దీపం పంపేశాడు. కొంత ప్రశాంతం అనిపించింది. చివరకు తనతో మిగిలిన యిద్దరిలో ఒకడు వుండీ వుడిగీ టోపర్లు తీస్తున్నాడు. ఇంకొకడు ప్రశాంతంగా నిద్దరపోతున్నాడు.

"ఏరా నువ్వు ప్రేమించిన ఆమెతో నీ వివాహ మెప్పుడో తెలిసికోవచ్చా?"

"దానికేం వినాయకచవితి వెళ్లిన మొన్నాడు."

"వచ్చే వినాయకచవితే!"

"కాదు ఏ సంవత్సరపు వినాయకచవితో తేలలేదు"!!

—బొడ్డుపల్లి కృష్ణావధాని, కొవ్వూరు.

★ పెళ్లి ★

బడికి రెండు వేపులా ద్వారాలున్నాయ్. చాలా రాత్రయినా మూర్తికి నిద్దర రాలేదు. చదువుతున్న పుస్తకాన్ని మూసి దీపం తగ్గించాడు. బడివెనుకకు వెళ్ళాడు. శుక్లపక్షపు దశమి చంద్రుడు చిరు నలుపు మేఘాలతో కప్పబడుతున్నాడు. అక్కడక్కడ చిన్న చిన్న ఒయాసిస్సుల్లా నీలాకాశం, అందులో కలువల్లా చుక్కలు తప్పించి మిగతా ఆకాశమంతా యెడారిలాంటి తెల్ల మబ్బుల్తో నిండిపోయుంది. అతను గొంతుక్కూర్చుంటే ఆ మిణుకుమనే నక్షత్రాలను వినిపించేటంత ప్రశాంతంగా వుంది. ఆ వెనుకనున్న చెట్లైనా శబ్దం చెయ్యలేదు. మూర్తిని ఈ ప్రకృతి లాలించినట్లయింది. ఈ శోభకు శరీరం పులకరించసాగింది. ఇలాంటి ప్రశాంతతే యీ హృద్యమైన వాతావరణమే, యీ మనోల్లాసమే ఆ మూడు ముడులూ పడేటప్పుడు కావాలని కోరుకున్నాడు. తన కాబోయే భార్యయెదురుగా ఒక దారంతో కట్టిన పసుపుకొమ్ముతో అర్పిస్తే యీ మనసుతో యిలానే కట్టేవాడిని అనుకున్నాడు. అరణ్యం మధ్యంలో ప్రశాంతంగా జరిగిన శకుంతలా, దుష్యంతుల వివాహమే నిజంగా వివాహం అని తన వుద్దేశం.

అతనిదృష్టి బడికానుకునే వున్న చిన్న పాకవేపు పోయింది. దీపపుబుడ్డీ వెలుగుతోంది. ఆ వెలుగులో అక్కడే కూర్చున్న ఆమెవైపు చూశాడు. అచ్చంగా ఆమే— ఊహయం కళ్లెంలాంటి చూపులను ప్రసరించిన ఆమే! అతనివేపు చూస్తోంది. మూర్తి యిటూ అటూ చూశాడు. ఎవ్వరూ లేరు. అతని కాళ్లు వణికాయి. బడిలోనికి వచ్చేశాడు. గుండెలో గడగడలింకా పోలేదు. ఆమె పెరటినుంచి వచ్చి గుమ్మం దగ్గర వంగిచూస్తున్నట్లుంది. ఎవ్వరూ లేరు... లోకం అంతా నిద్రపోతోంది — తనూ ఆమె తప్పించి! వెలుగునిచ్చిన చందమామ కూడా దాగుండిపోయాడు. ఒక్కసారి ఆమెను ముట్టుకోవాలనిపించింది మూర్తికి. తన తాతయ్యను తను చేసిన దూషణ జ్ఞప్తికి వచ్చింది. ఆ నను పైనశరీరంతకి పట్టుకుంటే యెలావుంటుందో — మళ్లీ తన జన్మలో యౌవనంలో యింత అవయవాల పొందికతో అజంతా శిల్పంలా వున్నదని తను తాకే అవకాశం దొరకదు. కోరిక ఆశయాలను జయించేసింది. లేచిమళ్లీ పెరటిలోకి వెళ్లాడు. దీపం ఆరిపోయివుంది. కానీ ఆమె ఒంటరిగా కూర్చున్నట్లు గమనించాడు. ఆమె ఇతనిని చూసి లేచినిల్చుంది. ముందుకు వచ్చింది. ఆ పెరటికి తాటాకులతో

చిన్న ఆవరణ కట్టి వుంది. ఆమె అక్కడే నిల్చొని తనవేపే చూస్తోంది. ఇటూ అటూ చూశాడు. ఎవ్వరూ లేరు. మెల్లగా అక్కడికి వెళ్లాడు. ఆమె కొంత ముందుకొచ్చింది. ఆమె మీద చెయ్యి వేశాడు. ఒళ్లంతా గగుర్పాటు చెందింది. ఆమె నవ్వుతూ చేతులు వుంచి ఒక్కసారిగా ఆమెను కౌగలించుకున్నాడు.

ఆ సుఖానుభవంలో భయం వేసింది. ఎవరో తనను చూస్తున్నట్టు అనిపించింది. అక్కడి నుండి వదిలిపోబోతుంటే ఆమె చెయ్యి పట్టుకుంది. ఆమె చేతికి రిస్టువాచీ తగిలింది. అది కావాలన్నట్లు ఆ వాచీని పట్టుకొని విప్పబోతోంది. తనే విప్పేశాడు. ఆమె చేతిలో పడేశాడు. బడిలోనికి గబగబ వచ్చేసరికి అంతా నిద్రపోతున్నారు. మనస్సు కుదుట పడింది.

ఆమెను ఆ సమయం చూసిన మేమిటి? ఆమె పొరుగునే యీ రాత్రివుండి యిలా జరగటం అంతా కలగాని—నిజమెలా అవుతుందనుకున్నాడు. ఆ అనుభూతి కొంతసేపువున్నా ఆమె వెచ్చనైన కౌగిలినించి అంత వేగిరం తప్పించుకొని యెలా రాగలిగానను కున్నాడు. మనసులో వుద్వేగం శాంతించాక తను యెంతపని చేశానని విసుక్కున్నాడు. తనూ రమణయ్య అయిపోయాననే ఆ వేదన చెందాడు. తతయ్య లోకం కళ్లు కప్పలేదు. తనో-లోకం కళ్లు కప్పాడు. కాని తనకళ్లు కప్పగలడా? ఎంతో పొరపాటు చేశానని నొచ్చుకుంటుంటే యింతలో తనకు పెళ్లిపీటల మీదికి పిలుపుకోసం మనుషులు వస్తున్న అలజడైంది. ఎంతో నిద్రపోతున్నట్టు నటించాడు. వచ్చినవాళ్ళు లేపగానే బరువుగా లేస్తూ "అప్పుడే టైమయిందా?" అన్నాడు. "కాలేదూ? మా వాచీలు తప్పయితే—నీది చూడు..." అని యెవరో అంటే అలవాటు కొద్దీ చెయ్యి చూస్తూ చప్పున చేతిని దించాడు. "ఏది నీవాచీ" అన్నాడొకడు.

"పోయింది" చప్పున సమాధానం మూర్తి నోటినుంచి వచ్చేసింది. తరువాత వచ్చే రాద్ధాంతం సంగతి తనకు స్ఫురించలేదు.

'అయ్యో! రాత్రి నే వెళ్లిపోయేముందు చేతిలో చూశానే...'

"అయినా ఎలాపోతుంది? దొంగవూరు. పెళ్లికొడుకు దగ్గరే వెయ్యాలా కన్నం?" ఇంకొకడు అంటున్నాడు

"అంత మత్తు నిద్దరైతే యెలా బాబూ?"

'పెళ్ళికొడుకుది—చాలా ఖరీదైన వాచి... పోయిందట!'

ఎవరినోట చూసినా యిదే మాట — ఊరంతా యిదేమాట. కరణంగారికి ఎన్నడూ లేని పౌరుషం వచ్చేసింది. ఆ క్షణంలో వెతికించే అవకాశం లేదు — ముహూర్తం దగ్గరౌతోంది — తనింత అమర్యాద తెచ్చిన దొంగని పట్టి శిక్షిస్తానని భీష్మించుకున్నాడు.

పెళ్లి అయిపోయింది. కూతురు అత్తవారింటికి ప్రయాణమౌతోంది. అయినా వాచీ దొరకలేదు. ఈ వాచీ గురించి యింత గొడవెందుకు చేస్తారని అల్లుడు వద్దన్నకొద్దీ మామగారికి పట్టుదల హెచ్చిపోయింది. భక్షించడానికి నోరు తెరచిన పులిలా కాసుకొని వున్నాడు.


భార్య తనయింటికి వచ్చింది. తొలిసారి ఆమెను ఒంటిగా కలుసుకోవటం తన ఇంట్లో బాగా అలంకరించబడిన గదిలో జరిగింది.

ఆమె దించిన ముఖము చేతితో మెల్లగా యెత్తాడు. ఆ వాలుకళ్లు తన నేదో ప్రశ్నించినట్లు భ్రమపడ్డాడు. తనలో ఏదో తొట్రుపాటు,భయం పెనవేసుకున్నయ్. తను కోరుకున్న భార్యను ఎంత నిర్మలహృదయంతో సుఖపెట్టుకోవాలనుకున్నాడో అది కాలేదు. చీకటిలో ఏదో తను ఎన్నడూ చెయ్యననుకున్నది చప్పున ఉద్రేకంతో చేసేశాడు. పరీక్షకు నిలవలేకపోయాడు. జీవితంలో నీతిమంతుడుగా వుంటాననుకోవటం చాలా తెలివితక్కువ ఆలోచన. కొందరు నీతిమంతులయ్యారంటే అలా వుండటానికి వాళ్ళ జీవితంలో పరిస్థితులు ఏర్పడతాయి. చేసినతప్పు చెప్పుకుంటే కొంతమనసు కుదుటపడుతుంది. ఆత్మాభిమానం దెబ్బతిన్నా అర్థం చేసుకునే ఓర్పు భార్యలో వుంటుందని,ఆమెయెదుర దొంగలా సంచరించే పరిస్థితి పోతుందని నోరు విప్పాడు ప్రక్కనే కూర్చుని.

"చేసినతప్పు చెప్పటం మంచిది. ఒక అమ్మాయిని—అదీ ఒక పల్లెటూరిపిల్లను ఇదివరకు ముట్టుకున్నాను—ఆమెకే నా వాచీ..."

ఇంకా తననోట వివరంగా చెప్పటానికి మాటలు రాకముందే ఆమె తల చాలా క్రిందికి దించేసింది. ఆ మాటలు భార్యను చాలా బాధించాయని తెలుసుకున్నాక మరి మాట రాలేదు. తను మామూలుగా వూహిస్తుంటే తమ తొలినాటిరాత్రి దివ్యసీమలో విహారంలా వుండేది. మరుచటిరోజు ఉదయానికి ఆమెముఖం యేడుపుగలిగిన వుబ్బిపోయి వుంది. మనసులు చాలా యెడంగా పోయాయి. ఇంట్లో సాయంత్రం ఆమె తల్లి ముఖం అదోలా పెట్టి యేదో గొణుక్కోవటం విన్నాడు. కుటుంబావారం యెటుపోతుందన్నట్లు మాటల్లో హేళన ధ్వనించింది. మూర్తి నివ్వెరపోయాడు. వెతికివెతికి చివరకు తన నిజాయితీని అర్థం చేసుకోలేని భార్యనా ముడిపెట్టుకున్నానని చాల బాధపడ్డాను. మొగుడు చేసిన తప్పిదాన్ని దాచలేని యిల్లాలుతో తనెలా కాపరం చేయగలననుకున్నాడు. కళ్లంట నీరు వుబికిపోయింది. మూడు రాత్రులూ మూడు యుగాల్లా గడిచిపోయాయ్.

అత్తవారింటికి తనకు వెళ్లాలని లేదు. కానీ ఆచారం ప్రకారం వెళ్లి తీరాలని అమ్మ పట్టుపట్టడంవలన వెళ్ళాడు. అత్తవారింట్లో అమ్మలక్కలు గుసగుసలాడుకోవటం చూసి అక్కడినుంచి యెవరితో చెప్పకుండా పారిపోవాలనిపించింది. అతను వచ్చిన నాలుగోరోజు ఒంటిగా తనకిచ్చినగదిలో కూర్చున్నాడు. మనసు యెన్నో విధాలుగా



చిత్రం: జె విద్యాసాగర్, హైదరాబాదు.

★ పెళ్ళి ★

పోతోంది. జీవితంలో యేది ముఖ్యమైనదో అదే తనకు కొరత అనిపించింది. మనసుపడి వచ్చిన భార్య—అర్ధాంగిలేదు! ఏకాకి తను—కిటికీగుండా వీధిలోనికి చూస్తున్నాడు. గప్పున మానవ సమూహం యిటువేపే పరుగు నడకలతో వస్తున్నారు. అప్పటికి వీధివరండాలో మామగారు యెవరితోనో లోకాభిరామాయణం వల్లిస్తున్నాడు. ఆ సమూహంమధ్య ఒకయౌవని తలదించుకుంటూ నడుస్తోంది. వీళ్లంతా నిజానికి ఆమెను తాళ్లతో కట్టియీడ్చుకొని వచ్చినట్లుంది.

"బాబూ! దొంగదొరికిపోయిం"దని అరిచాడు వుద్రేకంగా సంతోషంతో ఒకడు.

వాచీని బాబుగారిచేతికి అందిచ్చాడు. కరణంగారు పళ్ళు పటపట లాడించారు. పులిలా మింగడానికి వుద్రిక్తుడయ్యాడు. చుట్టూ జనసమూహం అలానే ఆమెవేపు చూస్తుంటే, ఆవాచీ తెచ్చిన పెద్దమనిషి.

"అమ్మజూపింది—ఎలా గొచ్చిందే అంటే మాటాడదు."

"ఎవరిచ్చారే అని అడిగినా చెప్పదు." ఇంకొకడు అంటున్నాడు.

"దీనికెవరు యిస్తారు. అబాబు నిద్దరమత్తున వుంటే అపక్కనే యిల్లుకాదు బాబూ—తీసుకపోయింది—ముండ!"

ఒకడు గబగబ ఆమెదగ్గరకు వెళ్ళి "బాబుకీకాదు—వూరికే తెచ్చావు అపఖ్యాతి దొంగముండ!" అంటూ ఒక్క లెంప వేశాడు. కిటకీలోనించి చూస్తున్న మూర్తి బుగ్గ తడుముకున్నాడు. కళ్ళుతడిసి పోతున్నయ్. అంతలో కరణంగారి హుంకరింపు వినిపించింది.

"నిజంచెప్పు—నీవేదొంగలాడావా? లేక నీసరసు లెవరైనా దొంగలాడి యిచ్చారా? చెప్పు!"

ఆమె మాటాడలేదు. "చెప్పకపోతే పోలీసులకు అప్పచెప్పేస్తాను—బేడీ లేసి ఖైదులో పెట్టేస్తారు!"

ఆమె గాబరాగాకళ్ళెత్తిచూసింది. ఆకళ్లు తడిసిపోయివుండటం మూర్తిగమనించాడు. ఆవకొళ్లు విరిగినట్లయిపోయాయి.

"ఊఁ చెప్పు" ఘీంకరించాడు కరణం.

"నానే దొంగలాడాను బాబూ!" అంతే మరి మాటాడకండా తలదించింది.

"ఛో!" అని అరిచాడు కరణం. మెల్లగా ఆలాతలదించుకుంటూ కదలిపోయింది. ఆమె ఒక్కొక్క అడుగువేస్తుంటే మూర్తిగుండె కంపిస్తోంది. ఒక్కొక్క కన్నీటి బొట్టూ రాల్తోంది, జాత్తుపీక్కుని.

"ఇప్పుడే నేను అవినీతిపరుడ్ని—ఆమెను తాకినప్పుడుకాదు!"

ఎవరోవస్తున్నట్లు గమనించి గబగబకళ్లు తుడుచుకున్నాడు వచ్చిందెవరయా కొత్త భార్య—చేతిలో వాచీ పట్టుకొని—తొలిసారి ముఖంలో చిరునగవు చిందులు త్రొక్కుతోంది. ఉల్లాసంగా,

"ఎంత తమాషాచేశారూ? నన్ను నమ్మించేశారు మీమాటల చాకచక్యంతో? బలే వారు—ఇంతకీ నా తెలివితక్కువనాలి? ఆమాత్రం తెలుసుకో లేకపోయాను. ఆ బజారుగుండతో మీకేం సంబంధం? అందులో పెళ్లిసమయంలో? దొంగతనం చేసింది యెవరికోసం ఒప్పుకుంటుంది? మీ పుణ్యం వుంటుంది యిలా నన్నెప్పుడూ ఆడించకండి"

ఆమె భర్తచేతిలో వాచీ తగిలిస్తుంటేగా మూర్తి వెకిలిగానవ్వుతూ "మరి నిన్నెప్పుడూ యిలా ఆడించనులే!" అన్నాడు. ఆనవ్వు ఆమె కెంతో ఆనందం తృప్తినిచ్చాయి.

ఇంట్లో యింకొ అత్తగారు ఆ వాచీ దొంగమీద శాపనార్థాలు కురిపిస్తోంది. బయట మామగారు ఆమెనీచమైనజీవితాన్ని, బహుశః ప్రశ్నించిన పొరుగూరి పెద్దమనిషితో కామోసు వల్లిస్తున్నారు. ఇదంతా వింటున్నాడు...ఆరాటపడి పోతున్నాడు.

మూర్తి చీకటిపడేవరకూ తనగది కదల్లేదు. ఆమెగురించె ఆలోచించుకుంటున్నాడు. మట్టిలో పుట్టింది—మట్టిలో పెరుగుతోంది—తండ్రియెవడో తెలీదు. తల్లి శాశ్వతంగా కళ్లుమూసింది. వాళ్లిద్దరికి పెళ్లి అవగా యిది పుట్టలేదు, దీనికి పెళ్లిలేదు. ఆమెపెళ్లిలో జరిగే తంతు చూడ్డానికి నోచుకోలేదు—జీవితమే ఒకశూన్యం—కడుపే జీవితం—కడుపే నిత్యశూన్యం—చివరకు ఈశూన్యం శూన్యంలో కలిసిపోతుంది!

తనపెళ్లి యెలా వుండాలనుకున్నాడో అలా జరగలేదు. లేనిపోని అట్టహాసం—కోరుకున్న ఆ ప్రశాంతతే లేదు! తనతాతయ్య పెళ్లిలోనూ ప్రశాంతత లేకపోయుంటుంది. ఆపాలేరు కూతుర్ని చూసినప్పటి సమయమే ప్రశాంతమైనదేమో! నిజంగా పెళ్ళిఅనే అనుభూతి ఆక్షణాన్నే కలిగిందేమో? అలాంటి ప్రశాంత సమయాన్నే—తనూ యీ యౌవనిని కలుసుకున్నాడు—అయితే తాతయ్యలా తను చెయ్యలేదు—కాలం మారిపోయింది. తను ఆపనిచేస్తే లోకంగుమ్మెత్తిపోస్తుంది. తను నేరస్తుడౌతాడు.

మంచి రాత్రివేళ భార్యకు తెలివి వచ్చింది. "ఎక్కడకు వెళ్లా" రంది. "ఇప్పుడే బయటకు" అన్నాడు. ఆమె అతనిని గట్టిగా దగ్గరకు చేర్చుకోంది—అతని సర్వస్వం తనదే అన్నట్లుగా!

తెల్లారగు ఝాముని యిప్పుడు దొంగగా కూడా పేరుపడిన ఆ జన్యని కళ్లు నులుపుకుంటూ పెరటితలుపు తీసింది అడుగు ముందుకు వేసేటప్పటికి కాలుకేదో తగిలింది. ఒక్కసారి త్రుళ్లిపడి చూసేసరికి యేదో తెల్లగా అగపడింది. బుడ్డీ వెలిగించి చూస్తే ఒక తెల్లటి సంచీ—లోపలను తీసుక వెళ్లి విప్పేసరికి అందులో డబ్బు! ఇంతడబ్బే! ... ఆ డబ్బుతోపాటు చిన్నదారం కట్టిన పసుపుకొమ్ముంది. ఆమె ఆ పసుపుకొమ్మును అక్కడ పారేసి ఆ డబ్బును త్రెర పెట్టెలో దాచుకుంది. ★

హరివంశము
హరిత శివశర్మ

వ్రజనివాస పర్వము—9

అత్రిమహాముని అఖిలలోకహితార్థంబు...సర్వలోకా సాధారణంబులై యమర మూడువేల దివ్య వర్షంబులు మహా తపంబుకావించి—

తన శుక్ల మూర్ధ్వగతముగ
నొనరించిన నశ్రుబిందు లొలికె నతని లో
చనములు కాంతి మయములై
యనయము నొక ప్రోవుగట్టి నవి వెలుగంగన్.

అది, సోమాహ్వయమైన గర్భముగ బ్రేమాయత్తలై దిక్కులా పదియున్ వైకొని తాల్చి యంతన ధరింపంజాల కుర్వీస్థలిన్ బ్రిదులన్ వైచెను.

—హరివంశం

ఇప్పుడు ఈతారకథ ఎక్కడనుంచి మొదలు పెడదాం? అని అడిగింది రోహిణి. శ్రోతలలో కొందరు చంద్రుడుతో మొదలుపెట్టడమే బాగుంటుందన్నారు. కొందరు తారతోనే మొదలుపెట్టి కథ కొనసాగించడం బాగుంటుందన్నారు. రోహిణి పిల్లలను అడిగింది. వాళ్ళు తారతోనే మొదలుపెట్టవలసిందన్నారు. "సరే! అయితే తారతోనే మొదలుపెడతాను" అంది రోహిణి. తారకథ మొదలు పెట్టింది.


"తార బృహస్పతిభార్య. బృహస్పతి అంగిరసుని కొడుకు. ఆ అంగిరసుడు పరమశివునకు గురువు. సర్వరాక్షసలోక పురోహితుడైన శుక్రుడుగూడా ఆయనవద్ద శుశ్రూష చేశాడు. అట్టి అంగిరసుని పుత్రుడైన బృహస్పతి భార్యను, తారను, చంద్రుడు ఒకప్పుడు ఐశ్వర్యమదంచేత, అనీతిచేత తాడితుడై, కామించాడు. తార ఆ చంద్రుణ్ణి కామించింది. బృహస్పతినివదిలి చంద్రుడితో వెళ్ళిపోయింది తార. తారను చంద్రుడు ఎత్తుకుపోయినాడని అంతా అనుకున్నారు.

"బృహస్పతికి తారమీదకంటె, చంద్రుడిమీద కోపం ఎక్కువగా వచ్చింది. అతనిమీద దేవగురువు కత్తులు దూశాడు. తన గురువుగారి పుత్రుడైన బృహస్పతికి ఇటువంటి అపచారం జరిగింది. గురువునందు వున్న గౌరవాన్ని, వాత్సల్యాన్ని పాటించి శుక్రుడు బృహస్పతికి బాసటగా వచ్చాడు. రుద్రుడు అంగిరసుని శిష్యుడే కదా! ఆయనగూడా అజగవం అనే విల్లు పుచ్చుకొని, చంద్రునిమీదకు యుద్ధానికి వచ్చాడు. శుక్రునితోపాటు రాక్షసులు, రుద్రునితో పాటు ప్రమథులు బృహస్పతిపక్షం వహించారు.

బృహస్పతిభార్యను చంద్రుడు ఎత్తుకుపోతే, ఈ దేవతలంతా మాస్తూ వూరుకున్నారు. అందుచేత శివుడేమో ఆ దేవతలనందరిని విరోధిపక్షంలోనే లెక్కకట్టి వారిమీదకు విక్రమించాడు. విక్రమించి బ్రహ్మశిరం అనే అస్త్రాన్ని వారిమీద ప్రయోగించాడు. దానితో దేవతలు నిస్తేజులయినారు. అట్లా నిస్తేజులయిన దేవతలమీదకు రాక్షసులు వచ్చి పడ్డారు. ఆ దేవతలకు, ఆ రాక్షసులకు అప్పుడు ఘోరమైన సంగ్రామం నడిచింది. తార కారణంగా ఈ యుద్ధం జరిగింది గనుక అంతా ఆ యుద్ధాన్ని తారకామయం అన్నారు."

రోహిణి ఇంతవరకు చెప్పి, రామకృష్ణులవంక చూసింది. వారికి యుద్ధంకథలు వినడం అంటే మహాపండుగ. ఇప్పుడు ఆపండుగ ఆమెకు వారి ముఖాలలో ఎక్కడా కన్పించలేదు. ఏదో జరిగిపోయిన వృత్తాంతాన్ని జ్ఞప్తికి తెచ్చుకొని ఆలోచిస్తున్న వారికి వలె ఆ ఇద్దరు నిమీలితనేత్రులై కూర్చున్నారు. రోహిణి తారకామయం మాట ఎత్తేసరికి కృష్ణునిముఖం అదోమాదిరిగా మారిపోయింది. ఆ ముఖాన్ని చూడ్డానికే రోహిణికి భయమైంది. ఆ కృష్ణుడు అంతర్దృష్టియై, మౌనియై తనలోతానే ఏదో విచారణ చేసుకుంటున్నట్లు కూర్చున్నాడు. ఆ పిల్లలవాలకం రోహిణికి విచిత్రమనిపించింది. అవిధేయ భయంగూడా వేసింది. ఎందుకు ఈకథ మొదలుపెట్టానా? అని మనస్సులో అనుకొని "ఏమర్రా! అట్లా కూర్చున్నారు? కథ బాగుండలేదా యేమిటి?" అని రోహిణి వారిని ప్రశ్నించింది.

'బాగుండక పోవడం ఏమిటి? తార కారణంగా ఆయుద్ధం



★ హరివంశం ★

జరిగింది. అందుకు ఆ యుద్ధానికి తారకామయం అని పేరువచ్చింది" అన్నాడు కృష్ణుడు.

"మాతండ్రికి ఇట్లా చెబితే చాలమ్మా! అట్లా అంటుకు పోతాడు" అంది యశోద.

రోహిణి మళ్ళీ కథ మొదలుపెట్టింది.

"ఆ తారకామయ సమరంలో దేవతలు అనేకమంది నష్టశరీరులైనారు. మిగిలినవాళ్ళు బ్రహ్మదగ్గరకు పరుగుపెట్టి "హిరణ్యగర్భ! నువ్వు మమ్మల్ని రక్షించాలి. ఇక తప్పదు" అని శరణుజొచ్చారు.

బ్రహ్మ బయలుదేరి వచ్చాడు. యుద్ధం ఘోరంగావుంది. అప్పుడు ఆయన శుక్రుణ్ణి మందలించాడు. రుద్రుణ్ణి ప్రార్థించాడు. బృహస్పతిని అనునయించాడు. వారిని యుద్ధకర్మనుండి విముఖులను చేశాడు.

తారను బృహస్పతికి ఇప్పించాడు. ఇదంతా యుద్ధరంగంలోనే జరిగింది. తార ఆ యుద్ధరంగంలో ఒకచోటవున్న రెల్లుపొద మాటున నిలబడివుంది. బృహస్పతి దాన్ని చూచాడు. అది అప్పుడు అంతఃప్రసవ. నిండుగర్భిణి. "ఇది నా భార్య యేమిటి? సుంట" అన్నాడు బృహస్పతి.

ఆమాటలు విని తార భయపడిపోయింది. ఆ భయంలో అక్కడే ఒక పిల్లవాణ్ణి ప్రసవించింది. పుట్టినపిల్లవాడు దస్యుహంత లాగా దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నాడు. సర్వదేవతల తేజస్సును స్వంత తేజస్సుతో తిరస్కరిస్తున్నట్లు వున్నాడు. పుట్టినంతలో అతనికి కలిగిన మేనుపేర్మిని చూచి దేవతలు రాక్షసులుకూడా భయపడ్డారు.

అతణ్ణి చూడగానే వాడు తనపుత్రుడే యేమో అనిపించింది బృహస్పతికి. అయితే ఆమాట ఆమెను అడిగి తెలుసుకునే ధైర్యం అక్కడ అప్పుడు ఎవ్వరికీ లేకపోయింది.

పుట్టిన పుత్రుడికి సంగతి సందర్భాలన్నీ అర్థం అయినాయి. ఆ పుత్రుడు తల్లినిపిలిచి "నేను ఎవరిపుత్రుణ్ణి? దేవగురువు పుత్రుణ్ణా? లేక చంద్రుని పుత్రుణ్ణా?" అని గద్దించాడు.

ఇదే పరమ విడ్డూరం! అప్పుడే పుట్టడం ఏమిటి? అప్పుడే మాటలురావడం ఏమిటి? అప్పుడే అట్లా తల్లిని గద్దించడం ఏమిటి? అంతా ఆశ్చర్యపోయినారు. ఆ తల్లి భయపడిపోయింది. "అవును కాదు" అని చెప్పలేక పోయింది.

ఆ పుత్రుడు తల్లిని శపించడానికి ఉద్యుక్తుడయినాడు. బ్రహ్మ అతణ్ణివారించి, తారను బుజ్జగించాడు. "తారా! నీకు ఏమీ భయంలేదు. నేను వున్నానుగా తల్లీ! చెప్పు. వీడు ఎవరిపుత్రుడు?" అని ప్రశ్నించాడు. "చంద్రుడు" అని తార సమాధానం చెప్పింది.

చంద్రుని సంతోషం పట్టపగ్గాలు లేనిదైపోయింది. కొడుకును దగ్గరకు తీసికొని కౌగలించుకున్నాడు. తల ముద్దుపెట్టుకొన్నాడు. అంతమంది ఎదుట అతనికి బుధుడు అని పేరుపెట్టాడు.

బృహస్పతి తారను తీసుకొని ఇంటికి వెళ్ళాడు.

దేవగురువుభార్యను అపహరించిన పాపం చంద్రుడికి ఊరికే పోలేదు. అతనికి క్షయరోగం పట్టుకుంది. ఏ దినానికి ఆదినం ఆ రాజు క్షీణించిపోవడం మొదలుపెట్టాడు. అతనికి భయమైపోయింది. తన తండ్రియైన అత్రి దగ్గరకు వెళ్ళాడు. తనకు కలిగిన అభిశాపాన్ని తండ్రికి చెప్పుకున్నాడు. దాన్ని పరిహరించవలసిందిగా తండ్రిని ప్రార్థించాడు.

అత్రి మహాతపస్వి తన తపస్సుచేత చంద్రునికి పట్టిన ఆ రాజయక్ష్మరోగాన్ని నివారించాడు. అప్పటినుంచి చంద్రుడు తిరిగి తనూవృద్ధిని పొంది నూతన కాంతిశ్రీతో విలసిల్లాడు. జగత్రితయ జీవనహేతువు అన్న ఖ్యాతిని గడించాడు.

రోహిణి ఇంతవరకు చెప్పి తార కథ అయిపోయింది అంది. అయితే అత్రి కథ యేమిటని శ్రోతలు అడిగారు. అత్రికి చంద్రుడు జన్మించడం ఎట్లా జరిగిందో చెప్పవలసిందిగా కోరారు. రోహిణి ఆ కథను కూడా చెప్పింది.

"బ్రహ్మ మానస పుత్రులలో అత్రి మహాముని కూడా ఒకడు.

(47-వ పేజి చూడండి)

అందాల అనూకథ

జి. అమ్మాజి

అనూపాప అసలుపేరు అనురాధ. వాళ్ళఅమ్మ అనూ అంటుంది. వాళ్ళ నాన్న రాధా అంటారు. అనూరాధపురంలో అనూరాధ అల్లారు ముద్దుగా పెరుగుతోంది. అనూ అన్నా పలికేది. రాధ అన్నా పలికేది. శిరివాడ సీత, గిరివాడ గిరిజ, విరివాడ విరజ, కలువల కన్నయ్య, ఏగువాక ఏసు, మసీదు మస్తాను యింకా యింకా యెందరో, ఆమె స్నేహితులు. ఆటలకి పాటలకి, మాటలకి చేతలకి, ఒకటేమిటి అన్నిటికీ ఆ వూరి కాపిల్లలె వెలుగు. వారిదో బాలరాజ్యం. ఆ రాజ్యానికి అనూ నాయకురాలు. అంద చందాలతో పాటు సుగుణాలు గూడా ఆమెలో నిండి సార్థకమయ్యాయి.

ఆమె అందం ఏంజెప్పను? తెల్లని మల్లెలు, లేతగులాబీలు, ఏపిల్ పండ్లు మొదలగువాటితో ఆమెను పోల్చవచ్చు. చందమామ, సింధు నది జ్ఞాపకానికొస్తాయి ఆమెను చూస్తుంటే. ఆ నడకలో వయ్యారం తీవి, రాజహంసలా వుంటుంది. ఆమె ఆడుతుంటే ఫించం విప్పిన నెమలి లాగుంటుంది. వీణె చేపట్టితే చదువుల తల్లిలా వుంటుంది. గొంతుసారిస్తే కోటి కోయిలలు కూసినట్లు, కోటి స్వర్గాలు వెలసినట్లుంటుంది. నవ్వితే నవరత్నాలు రాలుతున్నట్లుంటుంది. ఎంతో నిండుగా వుంటుంది విశాల హృదయం.

ఎప్పుడూ పదిమంది వెంటనుంటే గాని బయలుదేరదు. ఆమె లేంది వాళ్ళూ రారు. ఆమెకీ వాళ్లకీ అవినాభావ సంబంధమేమో! ఆమె మాటంటే వాళ్ళకు వేదవాక్కు. ఆమే వాళ్ళ ప్రాణం. వాళ్ళే ఆమె పంచప్రాణాలు. ఆ వూరికి వచ్చిన అధికారులుగాని అనధికారులుగాని పెద్దన్నవారెవరైనా సరే వాళ్ల ఆట పాటల మెచ్చి యాశీర్వదించని వాళ్లు లేరంటే ఆశ్చర్యపడవలసింది లేదు. ఆ గ్రామం ఆమెవల్ల రాణించిందో ఆమె ఆ గ్రామంవల్ల రాణించిందో యోచిస్తే ఒకపళంగా చెప్పలేము. ఆపిల్లలు లేకుండా ఆవూరే లేదేమో ననిపిస్తుంది.

పెద్దవాళ్లమనే అహంతో ఆ వూరి పెద్దలు గిల్లికజ్జాలు పెట్టుకునే అలవాటున్నది. దానిని కూకటి వేళ్ళతో పెళ్ళగించాలనుకున్నది




అనూ. బాలరాజ్యంలో అంతా ఆలోచించారు తీవ్రంగా. ఆలోచనల్ని పాలించాలనుకున్నారు పూజ్య బాపూ చూపిన వెలుగుబాటలో.

ఆనాడు పిల్లెవరూ ఇళ్ళకు పోలేదు. తిండితినలేదు. నీళ్ళు తాగలేదు. అనూ, ఆమె బృందము మాటా మంచీ లేక బుంగమూతులతో కూర్చున్నారు ఊరిబయట రచ్చబండపైన. ఊరు మాటుమణిగినట్లున్నది. పెద్దలు విస్తుపోయ్యారు, ఎంతకీ పిల్లలు యిళ్ళకు రారు. తలిదండ్రులు కబురుపెట్టేరు. కదలి రాలేదు.

పెద్దలకు ఉద్రేకం ఎక్కువైంది. అహంకారముతో హుంకరించారు. అది పిల్లలమీద పని చెయ్యలేదు. 'మీరు యిండ్లకెందుకు రారు?' అన్నారు పెద్దలు. 'అనూ అక్కడిగులుగా వుంది. అది చూస్తే మాకేమో భయంగావుంది. ఆమె లేకుండా మేము వుండలేము. కనుక మేము రాము' అన్నారు మిగిలిన వాళ్లంతా. అనూమీద విరుచుకు పడబోయ్యారు పెద్దలు అర్థం లేకుండా! పిల్లలు అడ్డుకున్నారు ప్రాణాలకు తెగించి. అనూ గంభీరంగా ఉన్నది. చలించలేదు. మీదు మిక్కిలి చిన్నగా నవ్వింది. వెక్కిరించినట్లు. 'తలతోకాలేని తగవులతో తలలు నరుక్కునే మీకు ఏం చెపితే అర్థమౌతుంది మా బాధ. పిల్లలనైతే అంటారు. నీతులు ఎన్నో చెపుతారు నోటికి వచ్చినట్లు. చేతలు శూన్యం. మీ స్వార్థానికి పల్లెను బలిగొంటున్నారే? ఊరు వల్లకాడు కాదా? మీ తలలు కూడినకదా? మీ తలపులు మారిన

(37 వ పేజి చూడండి)

చిలిపి చిన్నారి చికిలి పిట్టల
పలుకు జిలిబిలి పాటలో
అడవి గాలులు సుడిసి వచ్చే
పడులలో సవ్వడులలో
వినుపించు వీనులవిందుగా-రా
బినుల పాట పసందుగా
చోరుడైనా-వీరుడూ నగ
ధీరుడూ సముదారుడూ—
అయిన రాబిన్ అమరగాథలు!

లేటికదుపుల గిట్ట తుదుపుల
దుసికిలిన కెంధూళులూ
పగరగుండెల తొగరునెత్తుటి
పొగరు దిను విల్లంబులూ
విల్లువిడి ఉల్లముల నాటే
భల్లముల మదగీతులూ
గనులుప్రతిధ్వనములు, షెర్వుడ్
వనుల రాబిన్ వీరగాథలు.
మొలకనవ్వుల మోముగోముల
చిలకపలుకుల చిన్నిపిల్లలు
మాపటింతల చెప్పుకొని మై
మరచిపోతారూ, వినివిని
పరవశిస్తారూ, శౌర్యం
పరిమళిస్తారూ.

1

ఇప్పుడు మనం నిల్చున్న శతాన ఎనిమిదివందలయేళ్ళు వెనక్కి, ఆరు వేలమైళ్ళు పడమటికి గనక వెడితే—

రెండవ హెన్రీ చక్రవర్తినాటి ఇంగ్లండూ—

ఆ ఇంగ్లండుకు ఆనాడు కూడా రాజధానిగానే ఉన్న లండన్ నగరమూ—

ఆ నగరానికి చేరువనే 'నాటింగ్ హాంషైర్' అనే పరగణా—

కనిపిస్తాయి.

నాటింగ్ హాంషైర్ పరగణాకు నాటింగ్‌హాం ముఖ్యపట్నం. అది పరగణాకంతటికీ నడిబొడ్డు.

ఒకరోజున ఈ పరగణా న్యాయాధిపతి, పాలకుడూ అయిన 'షెరీఫ్' పరగణా అంతా దండోరా వేయించాడు. సంగతి మరేం లేదు. నాటింగ్‌హాంలో పేటాజరిగే విలువిద్యా ప్రదర్శనలు, పోటీలు జరుగుతాయని, గెల్చినవారికి పెద్దపీపాడు నిలవసారాయి బహుమానమనీ.

దాంతో పరగణా అంతా ఒకటే హడావిడి. ఎక్కడచూసినా అందరూ



ఈమాటలు చెప్పుకునేవాళ్ళే. మేటి వీరులంతా విల్లంబులు పట్టుకుని బయలుదేరుతున్నారు. జనం అంతా వేలంవెర్రిగా నాటింగ్‌హాంలో పోటీలు చూడడానికి మూటాముల్లే సర్దుతున్నారు. దండోరావిని తండోపతండాలుగా పిల్లలూ బయలుదేరారు. పెద్దపీపాడు నిలవసారాయి అంటే మరి పిల్లలకీ నోరూరింది!

అయితే గెలవటం సామాన్యమా? పెద్దపెద్ద వాళ్ళంతా ఉంటారు. కొమ్ములు తిరిగిన వాళ్లంతా రొమ్ములువిరుచుకుంటూ వచ్చి పోటీపడతారు. ఇహ నక్కడ పిల్లలకు చోటేదీ? అయితే బహుమానంమాట తల్చుకుంటే పెద్దలకేమిటి పిల్లలకీ ఆశగాఉంది.

నరే తమాషా అయినా చూద్దామంటూ కొంతమంది పిల్లలు బయలుదేరారు. అందులో ఒక పద్దెనిమిదేళ్ల అబ్బాయి ఉన్నాడు. గులాబీ మొగ్గల్లా ఎరుపుదేరిన బుగ్గలు, నూనూగుమీసాల సరదావయస్సు. మొక్కజొన్న జాలువంటి జాలు గిరజాలు. మూపున అంబులపొది చేత విల్లువుంది. ఆ అబ్బాయిపేరు రాబిన్‌హుడ్.

రాబిన్‌హుడ్ మరో దారిన బయలుదేరాడు. అతనిదారి వేరు. ఊహ వేరు. ముందు పందెం గెలవాలి. ఈలపాట పాడుకుంటూ సరదాగా వెడుతున్నాడు.

నాటింగ్‌హాం పోవాలంటే షెర్‌వుడ్ అనే పెద్ద అడవిగుండా పోవాలి. నదురూ బెదురూ లేకుండా ఆ అడవిలోకి ప్రవేశించాడు రాబిన్‌హుడ్.

ఆరోజుల్లో షెర్‌వుడ్ అంతటా అడవికాపలా వాళ్ళు ఉండేవాళ్ళు. షెర్‌వుడ్ సర్కారు అడవి. అక్కడ జంతువులను ఎవరూ చంపరాదు. చంపినవాళ్ళకు చెవులు తెగగొట్టమని రాజశాసనం!

అడవి దారినపోతున్న రాబిన్‌హుడ్‌కు ఉన్నట్టుండి ఏవో మాటలూ నవ్వులూ వినిపించాయి. చుట్టూ చూస్తే ఎవ్వరూ కనిపించలేదు. అవి వినవచ్చిన వైపుకు నడిచాడు. అల్లంత దూరంలో అడవికాపులు కొంతమంది కనిపించారు. వాళ్ళు గుండ్రంగా తీరికూర్చున్నారు. రాబిన్‌కు వాళ్ళెవరో ఎందుకలా కూర్చున్నారో క్షణంసేపు అర్థమే కాలేదు. దగ్గరగా వెళ్ళాడు.

తీరా దగ్గరకెళ్ళిచూస్తే వాళ్ళు దిట్టంగా తుప్పాహారీ దంచేస్తున్నారు. బన్‌రొట్టెలు తేరగా వెన్నలో అద్దుకుని దిట్టంగా తింటున్నారు. పొట్ట చెక్కలయ్యేట్టు నిలవ సారాయి ఎక్కిస్తున్నారు.

సారాయి చూసేసరికి రాబిన్‌కు చటుక్కున బహుమానం సంగతి జ్ఞాపకం వచ్చింది. వెంటనే మళ్ళీ వెనక్కి తిరిగి నడవడం మొదలెట్టాడు.

ఇంతలో వెనకనుంచి బిగ్గరగా అడవికాపు ఒకడు చప్పట్లుకొట్టి పిల్చాడు.

రాబిన్ ఆగి వెనక్కి తిరిగి

రాబిన్ హుడ్

చూశాడు. పెద్ద టేకుచెట్టంతమనిషి పరుగెత్తుకొచ్చి, 'ఎక్కడి కిటుబడి పోతున్నావ్ ఈ గిలక్కాయ్ విల్లంబులూ నువ్వూనూ తలకాయ్ లేకుండా' అని గదమాయించాడు.

ఆ మాటలకు రాబిన్‌హుడ్‌కు చర్రున చిర్రెత్తుకొచ్చింది. తనవి గిలక్కాయ్ బాణాలన్నాడని వళ్ళు మండింది.

'నేను నాటింగ్‌హాం విల్లంబుల పోటీకి పోతున్నాను' అని చల్లగానే జవాబు చెప్పాడు.

ఈమాటకు చెట్టంతమనిషి పొట్ట చెక్కలై, చెట్టుమీద పిట్ట లెగిరి పోయేట్టు నవ్వాడు. ఆ గందరగోళం ఏమిటో రాబిన్‌కు అర్థంకాలేదు. తెల్లబోయిచూశాడు.

తప్పతాగిన మత్తుమీద అడవికాపు తూలుతున్నాడు.

'హాబ్బో! ఈ ముహమేనా పోటీకి పోయేది. పోటీకి పోతాట్ట పోటీకి' అని మళ్లీ విరగబడి నవ్వాడు.

'హుం' అన్నాడు రాబిన్‌హుడ్. వాడిమీద అతనికి భలే కోపం వచ్చింది.

"అఘోరించావ్ వెనక్కి తిరగ వోయ్!' అదేం గిలక్కాయల పోటీ కాదు పిల్లకాయలు పోవటానికి. మహాలావ్ బయలుదేరావు వేలెడున్నావో లేవోగాని. అప్పుడే ఏం తొందరొచ్చిందీ పరగణాపోటీకి? పెద్దయిందాకా కాస్త ఆగు మరి!" అన్నాడు అడవికాపు.

రాబిన్‌కు వాణ్ణి మింగేద్దామన్నంత కోపంవచ్చింది. "నాది గిలక్కాయ బాణమా?" అన్నాడు పౌరుషంగా.

"అహా! కాదు. నీ తలకాయ బాణం—దాని ముహమే చెబుతోందిగా" అన్నాడు తీసిపారేసినట్టుగా అడవికాపు.


ఇలా గేలిచేసిన అడవికాపుకు ఎలా బుద్ధిచెప్పాలో తోచలేదు రాబిన్‌కు. తోచక అటూ యిటూ చూశాడు. దూరంగా బీట్లో కొన్ని జింకలు కనిపించాయ్. అవి ఒకచోట నిలకడగా లేవు. రాబిన్‌కు చటుక్కున ఏదో ఊహతట్టింది.

'ఇది గిలక్కాయ విల్లంబన్నావు గదూ! సరేఅయితే... 'చూశావా అద్దదిగో అల్లక్కడ జింక. చూస్కో మన తడాఖా ఒక్కదెబ్బతో తాం"...

అని రాబిన్ కోపంగా బాణం గురిచేశాడు.

"బల్ బలే మొనగాడు బాణం తీశాడు. పట్టుమని పదిఅంగుళాలు పోదుకానీ, ఫర్లాంగు దూరంలో జింకను చంపుదామనే" అన్నాడు అడవికాపు.

రాబిన్‌కు ముక్కుచివర కోపం మునమునలాడింది. కళ్లు చింతనిప్పులైనాయ్. "పౌనుపౌను పందెం. నేను గెలిస్తే నువ్వూ, నువ్వుగెలిస్తే నేనూ రెండవవాళ్లకు ఇచ్చుకోవాలి!" అంటూ పట్టునలాగి ఫట్‌న వదిలాడు బాణం. వదలగానే బాణం వీణలా 'ట్వాంగ్' మంది. స్-స్-స్-స్-న గాలిలో దూసుకుపోయింది. మరుక్షణంలో జింకగుండెలో నాటుకుంది. తక్షణం ఎగిరిపడి గిలగిల తన్నుకొని నేలకొరిగింది జింక.



చిత్రం: ఎమ్. వెంకటేశ్వర శాస్త్రి కాకినాడ.

రాబిన్ ముఖం చేటంతఅయింది. 'తెలిసిందా మన తడాఖా!' అన్నట్లు కాపువంక చూశాడు.

కాపువాడు చప్పట్లు కొట్టి తతిమ్మా కాపుల పిలిచాడు. రాబిన్ వైపు పళ్లు పటపటలాడిస్తూ చూసి "ఎవడ్రా నువ్వూ?" అని లాగిపెట్టి చెంపమీద కొట్టాడు.

రాబిన్‌కు కళ్లలో నీళ్ళు గిర్రున తిరిగాయ్. రాబిన్ ఎప్పుడూ ఎవరిచేతా దెబ్బతినలేదు. తనని పిల్లవాణ్ణిచేసి పౌను పందెం ఎగవేయడానికి ఈపని చేశాడనిపించింది.

"బుద్ధితక్కువవాడా? సర్కారు జంతువును చంపావ్! పీకలమీదికి తెచ్చావ్, తెచ్చుకున్నావ్!" అన్నాడు కోపంతో అడవికాపు.

ఆ అడవిలోవన్నీ రాజుగారి జంతువులనీ, వాటిని చంపినవాళ్ళకు రెండుచెవులూ తెగ్గొట్టటం శిక్ష అనీ అందరికీ తెలుసు. రాబిన్‌హుడ్‌కు కూడ ఆసంగతి తెలుసు. కాని కోపంలో ఒళ్ళు మరచిపోయాడు. అడవికాపు చేసిన అవమానం భరించలేక యింతపనీ చేశాడు. ఇప్పుడతనికి భయంపుట్టింది. ఎటూ తోచలేదు. ఉన్నట్లుండి కాలికి బుద్ధి చెప్పాడు. 'అరెరే పట్టుకోండి పట్టుకోండి' అంటూ అడవికాపు

వెంటపడ్డాడు. పట్టుబడితే యింకే మన్నా ఉందా? రెండు చెవులూ కోసి పారేస్తారు—అనే భయంతో రాబిన్ పిక్కబలం చూపించాడు. కాపలావాడు అతనితో పరుగెత్త లేకపోయాడు. యిహ లాభంలేదని బాణం గురిపెట్టి వదిలాడు అది గురి తప్పి వెంట్రుకవాసిలో రాబిన్ తల పక్కనుంచి 'జుయ్'మంటూ దూసుకు పోయింది.

రాబిన్ వెంటనే బాణం తీశాడు. ఏం చేస్తున్నదీ కూడా మరచి పోయాడు. ఈ అడవిమనిషిని ప్రాణాలతో వదిలేస్తే మళ్ళీ బాణంవేస్తాడు. ప్రాణంతీస్తాడు. అందుకని వెంటనే చంపేయాలి. ఆపనే చేశాడు రాబిన్. చెట్టంత అడవికాపు పిడుగు పడ్డ చెట్లల్లే పడిపోయాడు. కాసేపట్లో జింకలాగానే చచ్చిపోయాడు.

ఇప్పుడు రాబిన్‌హుడ్‌కి తెలిసి వచ్చింది. తన చెవులకే కాదు. ప్రాణానికికూడా ముప్పువచ్చేపని చేశాడు. చెట్టంత మనిషిని పొట్టన పెట్టుకున్నాడు. ఈ ఘోరం చూసి దూరాన అడవికాపులంతా గగ్గోలుగా పరుగెత్తుకు రావటం మొదలెట్టారు. వాళ్లు వచ్చి పట్టుకుంటే నాటింగ్‌హాం షెరీఫ్ వద్దకు తీసుకుపోతారు. ఉరిశిక్ష విధించి ప్రాణాలు తీస్తారు. రాబిన్ గాభరాపడి పోయాడు. పిచ్చిగా అడవిలోకి వెనక చూపులేకుండా పరుగెత్తటం మొదలుపెట్టాడు.

అలా పరుగున అతనెంత దూరమో వెళ్ళిపోయాడు. వెనక్కి తిరిగి చూడకుండానే పరుగెత్తాడు. ఇప్పుడతను దొంగ, నేరస్థుడు. న్యాయశిక్షకు అందకుండా పారిపోయి వచ్చాడు. అలావచ్చిన రాబిన్ కాలు నిలదొక్కుకుని తిరిగి

గేయకథా మంజరి

అతనికంటె ఘనుడు...

పూర్వం ఒక గ్రామంలో
పురుషోత్తముడను వర్తకు
డుండేవాడతడు ధనము
దండిగ సంపాదించెను.

పిల్లికి బిచ్చం పెట్టడు
తెల్లని బట్టలు కట్టడు
కొద్దిలోన సంసారము
ఒద్దికగా సేయువాడు.

కూరలు గుమ్మడికాయలు
కోరిన సరుకుల నన్నిటి
తరుగులేక తెచ్చి అతడు
తిరుగ అమ్ముచుండువాడు.

ఉదయానే లేచి అతడు
ఊర్ధ్వ పుండ్రములను బెట్టి
బయలుదేరి అంగడిలో
బైఠాయించేవాడూ!

మంచి మాటకారి అతడు:
ఎంచి చూచు నేదయినా
గురువు దగ్గరైనానూ
గురితప్పక మాట్లాడును.

ఒకరోజున వేకువనే
ఒక వైష్ణవు డరుదెంచెను.
అంగడిలో పురుషోత్తం
హుందుగకూర్చొనియుండెను.

అతడతిగా దిద్దియున్న
ఆ 'నామాలను' చూచి
ఆచార్యులు సంతసించి
ఆసీనులు ఐ మనసులో:

'ఇతడెవరో [illegible]కిపరుడు
అతి సాధువలె [illegible]డెను.
ఎత్తొక్కటి వేసి ఇతని
చిత్తుచేయవలె' ననుకొని

పలుమారులు సకిలించీ
నలుదిక్కులు పరికించీ
ఆచార్యులు నెమ్మదిగా
అడిగిరిట్లు తమ భాషలో:

"శ్రీమద్రామానుజహరే!
చిన్నది ఆ కూష్మాండము
ఎన్ని డబ్బు లౌతుందో
చిన్నవాడ చెప్పు"మనిరి.

"అబ్బెబ్బే! అది చిన్నద?..
అన్నిటిలో పెద్దదదే—
ఆచార్యా! దానికి ధర
ఆరు డబ్బు లివ్వ" మనెను.

"అబ్బబ్బా! యతిరాజా!
అనలెంతకు ఇత్తువయా?"
ఆచార్యులు తుదిమాటగ
అడిగిరి పురుషోత్తమును.

"అస్మత్ ఆచార్యా! ఇది-
అంతకు తగ్గదు బాబూ!"
అసలు ధరే చెప్పినాను
కొసరుమాట లెందుకనెను.

ఆచార్యులు నెమ్మదిగా
అచటినుంచి లేచినారు.
తమ ఎత్తులు చిత్తుగాగ
తలదించుకు వెళ్ళినారు.

ఆ వేషమూ, ఈ వేషము
ఆ భాషా, ఈ భాషా
అన్నిటిలో సరిపోగా
అందలేదు ఒకరికొకరు.

—శ్రీనివాస కాశ్యప

★ రాబిన్ హుడ్ ★

చూశాడు. అదో కీకారణ్యం. చీమలు దూరని చిట్టడవికాదు. నరవాసన లేని నట్టడవి. ఒంటరితనం. చీకటిగా ఉంది. చీకటి కాటుకలా ఉంది.

మొత్తానికి అడవికాపులకు అందకుండా వచ్చేశాడు. చాలాదూరం అడవుల్లోపలికి వచ్చాడు.

విశ్రాంతికోసం ఒక చెట్టుమొదట కాస్త కాలుమడచి కూర్చున్నాడు. జరిగిందంతా ఒక్కసారి తలుచుకున్నాడు. తానొకటి తలిస్తే దేవుడు మరొకటి తలిచాడు. చక్కగా నాటింగ్‌హాం పోయి విల్లంబుల పోటీలో పీపాడు సారాయి గెల్చుకుందామనుకుంటే చివరకి ఇట్లా అయింది. రాబిన్‌కు తనమీద తనకే జాలి కలిగింది.

ఆరోజుల్లో ఇంగ్లండులో పెద్ద పెద్దపట్నాలు చాలా తక్కువ. పెద్ద పెద్ద అడవులు చాలావుండేవి. ఈ అడవులన్నీ రాజుగారివి. అడవుల్లో ఉండే జింకలు, నక్కలు, లేళ్ళు, కుందేళ్లుకూడా రాజుగారివే. ఈ అడవుల్లో రాజుగారే వేటాడాలి. ఇతరులెవ్వరూ వీటికి వేటకు పోరాదు. అలా పోవటానికి చక్రవర్తి అనుమతి కావాలి. ఈ రాజశాసనం అమలు కోసం అడవి కాపులను కాపలావుంచేవాళ్లు.

ఈ అడవులన్నిట్లోకి షెర్‌వుడ్ చాలాపెద్దది. అడవికాపులు కొద్దిమందే ఉండేవాళ్లు. ఈ అడవి అంతా కాపలా కాయడం వీళ్లకు తలకుమించిన పనిగా ఉండేది.

* * *

రాబిన్‌హుడ్ అడవుల్లోకి పారిపోయిన తర్వాత అక్కడ అతనికి స్నేహితులు దొరికారు. వాళ్లూ రాబిన్‌లాగే ఏవో ఉడుకుమోతు పనులు చేసి పారిపోయిన వాళ్లే. ఈడూజోడూగా చాలామంది నేస్తాలు కనిపించేసరికి రాబిన్‌కు ప్రాణం లేచివచ్చినట్లయింది. ఒకళ్లనొకళ్లు అర్థంచేసుకుని వాళ్లంతా కలిసిపోయారు. సైఁ అంటే సైఁ అనుకొని సైదోడులై అడవిలో గుహల్లోకి పరుగెత్తారు.

వీళ్ళల్లో జింకలనీ, లేళ్ళనీచంపి చెవులకు చేటురాకుండా పారిపోయి వచ్చినవాళ్ళు కొందరు. పెద్దపెద్ద ఆసాములకో, మఠాధికారులకో కోపంవస్తే తప్పించుకు వచ్చినవాళ్లు మరికొందరు. ఏ రాజశాసనమో ధిక్కరించి, చూస్తూ చూస్తూ ఉరికంబం ఎక్కలేక బ్రతుకు జీవుడా అంటూ పడివచ్చినవాళ్ళు కూడా వీళ్ళలో ఉన్నారు. ఇంకా మరికొందరున్నారు — వీళ్ళు ఏం ఘనకార్యం చేయకపోయినా షెర్‌ఉడ్‌లో స్వేచ్ఛగా బ్రతకవచ్చుకదా అనుకున్న నిష్పరాయుళ్లు!

రాబిన్‌హుడ్ వీళ్లందరికీ వారంతిరక్కుండానే నాయకుడైపోయాడు. బలాబలాలు చూసుకుని రాబిన్ ఒక్కడే నాయకుడని నిర్ణయించుకున్నారు. అంతా రాబిన్‌హుడ్‌ను 'మాస్టర్' అని

గౌరవంగా పిలుచుకుండా మను కున్నారు.

రాబిన్‌హుడ్ ఓక్ చెట్టులా తీవిగా పొడుగ్గా ఉన్నాడు. లోతుగా ఉండి నీలంగా మెరిసే కళ్ళు, గోధుమ వన్నె పిల్లిగడ్డం, వెత్తిన ఉదారంగు టోపీ, ఆ టోపీలో పంచరంగుల పక్షి ఈక—ఇవన్నీ ఒక్కసారి చూడగానే రాబిన్‌హుడ్‌లో రాజఠీవి కనిపించేది. ఆ తోడుదొంగల ముఠాకీ, షెర్‌ఉడ్ అడవికీ నిజంగానే 'రాజు' అయినాడు రాబిన్.

రాబిన్ ముఠాలో వందమంది వీరులు చేరారు. వీళ్లంతా విలువిద్యలో మేటి వీరులైనారు. వాళ్ల బాణం బరి తప్పదు - గురితప్పదు. ఆర్తులను రక్షించడం, ధూర్తులను శిక్షించడం వీళ్ళ వృత్తి. ఆకుపచ్చని వేటదుస్తులు ధరించి, వేడివేడి లేడి మాంసం తిని, సారా తాగి విచ్చలవిడిగా తిరిగే వాళ్ళు ఈ వందమందీను. అడవిలో లేడిమాంసం వద్దన్నా దొరికేది. కాని ద్రాక్ష సారాయి, మద్యమూ దొరికేవి కావు. మద్యం కొనాలంటే డబ్బు కావాలి. ఆకుపచ్చ వేటదుస్తులు కొనాలన్నా అంతే.

ఇందుకు వాళ్లో ఉపాయం ఆలోచించారు.

షెర్‌ఉడ్ పక్కగా బాటసారులు నాటింగ్‌హాం పోయే దారి ఉంది. వ్యాపారం చేసుకునేందుకు చాలా మంది షావుకార్లు ఆ దారినే గుర్రాలమీద పోతూ ఉంటారు. బీదాబిక్కీ కూడా కాలినడకన కడుపు చేత్తో పట్టుకుని ప్రయాణిస్తారు. రాబిన్‌హుడ్ దొంగల ముఠా ఈ బాటసారులను అటకాయించేవాళ్ళు. గౌరవంగా అడవిలో విందుకు దయచేయమని ఆహ్వానించేవాళ్ళు, వేడి లేడి మాంసం, రాబిన్ ముఠాను పట్టుకుని మట్టు వండిపెట్టి, నిలవసారాచుక్కతో కైపెక్కించేవాళ్లు. మనిషినిబట్టి తిన్నదానికి వెల చెల్లించమనేవాళ్ళు. బాగా ధనవంతులైతే ఎక్కువ చెల్లించాలి. వాళ్లు ఇవ్వకపోతే బలవంతంగా లాక్కొని వచ్చిన దారినే పొమ్మనేవాళ్ళు.

ఇలా సంపాదించిన డబ్బుతో రాబిన్‌హుడ్ ముఠా మద్యమూ, మాంచి వేటదుస్తులూ కొనుక్కునేవాళ్ళు.

డబ్బున్నవాళ్లను కొల్లగొట్టి లేనివాళ్లకు పెట్టడంతో రాబిన్‌హుడ్ ధనవంతులకు శత్రువూ, నిరుపేదలకు మిత్రుడూ అయినాడు. మదించిన ఆసాములు, వ్యాపారస్థులూ రాబిన్‌ను తిట్టిపోసేవాళ్ళు. కడుపు చేతబట్టుకునే కడుబీదలు వెయ్యేళ్ళు బతకమని దీవించేవాళ్ళు.

నిర్భాగ్యులూ, నిరుపేదలు, అవిటివాళ్లూ, అనాథులూ అంటే రాబిన్ గుండె నీరయి కరిగిపోయేది. వాళ్లకు తనూ, తనవాళ్లూ ఎప్పుడూ సాయపడేవాళ్ళు. రాబిన్ అభాగ్యులకు ప్రత్యక్షదైవంలా ఉండేవాడు!

పరగణా అంతా రాబిన్ పేరు మోసిన బందిపోటుదొంగ అయినాడు. అతని పేరుచెబితే ధనవంతుల ఇంట్లో పసిపిల్లలు కెవ్వుమనేవాళ్లు. బీదవాళ్ల పిల్లలు హాయిగా నిద్రపోయేవాళ్ళు. కొందరు అతని గుట్టు కనిపెట్టాలనీ, మరికొందరు అతని గుట్టు కాపాడాలనీ తాపత్రయపడేవాళ్ళు.

నాటింగ్‌హాం షెరీఫ్‌కు రాబిన్ దుండగలు పెద్ద గండాలైనాయి. పట్టాలని శతవిధాల ప్రయత్నించాడు. అతనివల్ల కాలేదు. చిక్కినట్లే చిక్కి చిక్కులుకల్లా జారిపోయేవాళ్ళు ఈ అడవిదొంగలు! షెరీఫ్‌కు ప్రాణం విసిగిపోయింది. రాబిన్‌హుడ్‌ను పట్టుకుని అప్పచెప్పిన వీరుడికి రెండువందల పౌన్లు బహుమానం యిస్తామని పరగణా అంతా దండోరా వేయించాడు షెరీఫ్. ★

అందాల అనూ కథ

(31 వ పేజీ తరువాయి)

గదా? మేము మనుట.' 'అన్నీ తెలిసిన మీరే యీ తీరా!' అని అన్నది అనూ ఎలుగెత్తి.

పెద్దల గుండె గతుక్కుమన్నది. నోరెత్తలేక ఒకరి మొగము లొకరు చూచుకున్నారు. తలలువంచి తగవులాడుకోవడం తప్పని తెలుసుకున్నారు. పెద్దల్లో పెద్దపెట్టున పెద్ద మార్పొచ్చింది. అనూ ప్రాయంలో పిన్నైనా ప్రతిభలో మిన్న అని చేయెత్తి దీవించారు పెద్దలు. 'అనూకూ జై' అన్నారు అందరు. అనూ ఆ వూరికి ఆరాధ్య దైవంగా మారింది. పెద్దల్లో గల్గిన మార్పుకు బాలరాజ్యం పట్టలేని ఆనందాన్ని పొంది "అనూకు జై జై జై" అంటూ అంతా యిళ్ళకు వెళ్ళారు ఘన విజయంతో. ★

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

10-2-1960 బుధవారం మొదలు

16-2-1960 మంగళవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

మనస్సులోని ఆలోచనలను కార్యరూపంలో పెట్టగలుగుతారు. వ్యవహార రంగంలోని సమస్యలు స్నేహితుల సహాయంతో పరిష్కారమవుతవి. విజయం సాధించగలుగుతారు. మీ ఆరోగ్యం కుటుంబంలోని వారి ఆరోగ్యం కూడా సంతృప్తికరంగా ఉండక పోవచ్చు. ఆదాయం మామూలుగానే ఉంటుంది. కాని దుబారా ఖర్చులు చేయటంవల్ల డబ్బుకు ఇబ్బంది తోస్తుంది. మిత్రులను గురించి ఎదటివారు విపరీతంగా అనుకున్నా న్యాయదీక్షతో మీ కర్తవ్యాన్ని నెరవేర్చుకోగలుగుతారు. బంధువు వద్ద నుంచి నిష్ఠురమైన వార్తలు తెలియగల సమయం. మనోనిబ్బరం అవసరం. ప్రయాణాలు అనుకున్నంత సులభంగా జరుగక పోవచ్చు. వృత్తి ఉద్యోగాలలో తోటివారివల్ల సహాయం పొందగలుగుతారు. ముఖ్యంగా పేరు ప్రతిష్ఠలు బాగా పెరగగల సమయం. 12, 13 తేదులలో విలువగల వస్తువులు కొనటం, సంఘ గౌరవం, అధికారుల మైత్రి.

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

శ్రమను సహించుకొని గౌరవానికి పాటు పడవలసిన కాలం. అయితే మీవల్ల సహాయం పొందినవారు మీపైన గౌరవం ఉంచుతారని ఆశించం పెట్టుకోవద్దు. కుటుంబంలోని వారి అనారోగ్యాలవల్ల మనశ్శాంతి తగ్గుతుంది. ముఖ్యంగా ధనసంబంధమైన విరోధాలు రాకుండా చూచుకోవటం అవసరం ప్రతి పనిలోను బాధ్యతమాత్రం పెరుగుతుంది. కాని ప్రతిఫలం పొందగల సమయంలో ఇతరులు జోక్యం కలిగించుకొని లాభం పొందుతుంటారు. సొంతమైన పంతి జాగ్రత్తతో మెలగటం అవసరం. ఇంతకు ముందు పరిష్కారం కుదరకుండా ఉంటున్న వ్యవహారాలు ఈ సమయంలో నిర్ణయానికి వస్తవి. విలాస సంబంధమైన వస్తువులు, విలువగల వస్తువులు కొంటారు. దూరంగా ఉన్న బంధువుల వద్ద నుంచి శుభవార్తలు తెలుస్తవి. 14, 15 తేదీలలో నిరుపయోగమైన కార్యక్రమాలు, అధైర్యము, శుభవార్తలు.

మిథునం:

(మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఎదటివారి మెప్పుకోసం మీ సుఖాన్ని, ఆదాయాన్ని వదులుకోవలసిన సమయం. మీకు ఇష్టంలేని పనులను గురించి ఎంతో గొప్పగా మాట్లాడి మిమ్ముల్ను అందులో ప్రవేశపెట్టే మనుష్యులు దగ్గర చేరతారు. మీరు మాత్రం ఎంతో జాగ్రత్తగా ఉండటం అవసరం. సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతవి స్వంత పనులలో చురుకుగా వ్యవహరించలేకపోతారు. వ్యవహార పత్రాలు వ్రాయటం, క్రొత్త మనుష్యులతో చేరి వ్యాపారాలు మొదలయినవి జరిపే సందర్భంలో పొరపాట్లు రాకుండా చూచుకోండి. రాజకీయాలలో మీ పేరుకు విలువ పెరుగుతుంది. అన్ని విధాలా సహాయం లభిస్తుంది. క్రొత్త మనుష్యులతో స్నేహ సంబంధాలు ఏర్పడి అందువల్ల ముందు ఎక్కువ అనుకూలం కనుపిస్తుంది. మీ ఆరోగ్యం గురించి అశ్రద్ధగా ఉండకండి. 11, 12 తేదులలో శుభ, పుణ్య కార్యాలలో పాల్గొనటం. వ్యవహార విజయం. ఆకస్మిక ధన లాభం.

> **గ్రహస్థితి.**
>
> కన్యలో రాహువు; ధనుస్సులో కుజగురు శుక్ర శనులు; మకర కుంభాలలో సూర్యుడు, కుంభంలో బుధుడు; మీనంలో కేతువు, మిథున, కటక, సింహ, కన్యలలో చంద్రుడు.

కర్కాటకం:

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ప్రశాంతమైన సమయం. ఇంతకుముందు ఉన్న బాధ్యతలు తీరిపోతవి. వృత్తి ఉద్యోగాలలో మీ మాట నెగ్గేటట్లు చేసుకోగలుగుతారు. ఏ పని తలపెట్టినా సులభంగా జరుగుతుంది. క్రింది అంతస్తులో ఉండే మనుష్యుల వల్ల కార్యసిద్ధి, గౌరవము పొందగలుగుతారు. కుటుంబంలోని వారి ఆరోగ్యం సరిగా నుండదు. వ్యవహార రంగంలో అవతలివారి మనస్సును గ్రహించుకుని చల్లగా మీ మార్గానికి త్రిప్పుకోగలుగుతారు. ధనాదాయం పెరుగుతుంది. మీమీద చెడుగా ప్రచారం చేస్తు విరోధభావంతో ప్రవర్తించే మనుష్యులు క్రమంగా మీతో అనుకూలిస్తారు. వృత్తి సంబంధమైన ప్రయాణాలు చేయవలసి వస్తుంది. మీ మనస్సులోని సందేహాలు, ఆందోళన తగ్గిపోయి ధైర్యం కలుగుతుంది. క్రొత్తవారితో జాగ్రత్తగా వ్యవహరించగల ప్రసంగాలు, కొంతవరకు ప్రయత్నాలు జరుగవచ్చు. 11, 12, 13 లలో స్వశక్తివల్ల కార్యసిద్ధి, సంఘంలో గౌరవం, దైవ కార్యాలు.

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

అన్ని విధాలా అనుకూలమైన కాలం. ధనము, గౌరవం బాగా పెరుగుతవి. అయితే మొదట్లో ఏవిషయాన్ని గురించి ఆలోచించి ప్రయత్నిస్తారో అది మాత్రం జరుగదు. కాని దైవికంగా ఇతర విషయాలలో అవకాశాలు లభించటంవల్ల ఉన్నతస్థితిని పొందగలుగుతారు. కుటుంబములో మనశ్శాంతి లభిస్తుంది. ఖర్చులు మాత్రం అధికం కాగల అవకాశాలున్నవి. బంధుమిత్రులకు వ్రాసే ఉత్తర ప్రత్యుత్తరాలలో కఠినమైన భాష వాడటంవల్ల అభిప్రాయభేదాలు రాగల అవకాశాలున్నవి. ఈ సమయంలో కొన్ని పనులు తాత్కాలికంగా దండుగ అని తోచవచ్చు. కాని నిదానంగా ఆ అభిప్రాయాలను మార్చుకోగలుగుతారు ముందు ముందు లాభించగల పనులకై ధనం పెట్టుబడి పెట్టవలసి వస్తుంది. కోర్టు కచేరీలలో అనుకూల వార్తలు తెలుస్తవి. వారాంతములో పిల్లల ఆరోగ్యం లోపించవచ్చు. 15, 16 లలో కలహప్రసంగాలు, వృథాగా ఖర్చులు, త్రిప్పట అధికం.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ముఖ్యంగా ఈ వారంలో మీ సాహసానికి అనుభవంవల్ల ముందుముందు అనేక సందర్భాలలో జాగ్రత్తతో మసలుకోగలుగుతారు. స్నేహ సందర్భంలో డబ్బు ఇచ్చి విరోధం తెచ్చుకుంటారు. అధికారులతో మైత్రి పెరుగుతుంది. కాని తగినంత అనుకూలత పొందలేకపోతారు. వృత్తి ఉద్యోగాలలో మనశ్శాంతి తగ్గే సూచనలున్నవి. కాని మీ నేర్పుతో అపకారం కలుగకుండా చూచుకోగలుగుతారు. ఎవరు మంచివారో ఎవరివల్ల అపకారం జరుగుతున్నదో తెలుసు

కోవటం మొదట్లో కొంచెం కష్టంగానే తోస్తుంది. మీ శక్తివంచనలేకుండా శ్రమపడి లోగడ ఇతరులకు ఇచ్చిన మాటను కాపాడుకోగలుగుతారు. తీర్థయాత్రలు మొదలయినవి సుఖంగా జరుగుతవి. పిల్లలకు స్వల్పంగా అనారోగ్యం చేస్తుంది. కాని వెంటనే నెమ్మదిస్తుంది. ఆస్తివృద్ధిప్రయత్నాలకు అనుకూలమైనకాలం. వస్త్రాభరణాలు మొదలయినవి కొంటారు. 10, 11 లో ధనలాభం, విలాసవినోదాలు.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ సమయంలో దేహశ్రమ అధికంగానే ఉంటుంది, కాని ఫలితంకూడా సంతృప్తికరంగా ఉంటుంది. ఇంతకుముందు మిమ్మల్ని గురించి నిరాదరణగా మాట్లాడే మనుష్యులు కూడా మీ అభిప్రాయం నిమిత్తం, సహాయం నిమిత్తం ఎదురుచూస్తూ ఉంటారు. మానసికంగా నెమ్మది లభిస్తుంది. బాహ్య విషయాలలో అనుకూలమైనకాలం. మీ అజాగ్రత్తవల్ల దండుగ ఖర్చులు పైన వేసుకోవలసివస్తుంది. తాత్కాలికంగా డబ్బుకి ఇబ్బంది పడవలసివస్తుంది. ధనాదాయం కొన్ని సమయాలలో చాలా నిరుత్సాహంగా కనుపిస్తుంది. కాని మొత్తం మీద బాగానే ఉంటుందని అనుకోవచ్చు. ఇతరులతో ప్రసంగించే సందర్భాలలో నిగ్రహంతో ఉండటం అవసరం. బంధువులవద్దనుంచి వచ్చే వార్తలు ఉత్సాహకరమైన ధోరణిలో ఉండవు. వ్యవహార విషయాలలో అనుకూలమైన కాలం. 15, 16 లలో వృథా తిప్పట, స్నేహితులతో అభిప్రాయ భేదాలు, వృత్తిలో శ్రమ అధికం.

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

ప్రత్యక్షంలో ఎవ్వరితోను విరోధాలు రావుగాని, చాటున ఇతరులతో పోటీపడవలసివస్తూ ఉంటుంది. శ్రమకు తగిన ఫలితం పొందగలుగుతారు. పై అధికారులవల్ల ఆదరాభిమానాలు లభిస్తవి. మీ మీద అసత్యవార్తలు ఊహించి ప్రచారం చేయగల మనుష్యులు ఉంటారు. వాటిని అంతగా లెక్కచేయవలసిన అవసరం ఉండదు. మీ దేహసౌఖ్యం బాగుంటుంది. కార్యనిర్వహణలో మీ బుద్ధిబలం, పట్టుదల బాగుంటవి. ఆదాయం బాగుంటుంది, క్రొత్త మనుష్యుల పరిచయంవల్ల మనస్సుకు ఉత్సాహం కలుగుతుంది. ఖర్చులు మాత్రం విపరీతంగా పెరిగే అవకాశాలున్నవి. ఈ సమయంలో తగ్గించుకుందామని ప్రయత్నించినా కొన్ని సమయాలలో సాధ్యం కాకపోవచ్చు. వారాంతంలో శుభవార్తలు తెలుస్తవి. 13, 14లలో సంఘంలో గౌరవం, అకస్మాద్ధన లాభం. వృత్తిలో స్వశక్తివల్ల అభివృద్ధి.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

మాటనిలకడలేని మనుష్యులతో లావాదేవీలు పెట్టుకోనటంవల్ల ఈ సమయంలో మీరు ఏవిధంగానూ ముందుకు పోవటానికి అవకాశం కనుపించదు. మొత్తంమీద దండగ ఖర్చు తప్పదు. అయితే పదిమందిలో గౌరవం కాపాడుకోగలుగుతారు. స్నేహితుల సహాయంవల్ల జరగవలసిన పనులు నిదానంగా అనుకూలిస్తవి, ఋణం చేయతగినంతటి పరిస్థితి రాకుండా జాగ్రత్తపడటం మంచిది వారాంతంలో ప్రయాణాలు చేయవలసిరావచ్చు. ప్రశాంతంగా ఉందామనుకుంటున్న సమయంలోనే కార్యభారం పెరుగుతూ ఉంటుంది. గతవారంకన్నా ఈ వారంలో మీ ఆరోగ్యం బాగుంటుంది. వృత్తి ఉద్యోగాలలో మీ ప్రయత్నాలు ప్రస్తుతం అనుకూలించే అవకాశాలు తక్కువ. పిల్లల ఆరోగ్యం సరిగా ఉండదు, శుభ కార్యప్రయత్నాలు నిర్ణయానికి వస్తవి, 13, 14 లలో ఫలితంలేని గౌరవం, నమ్మకంమీద వంచనజరిగే సూచనలు.

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

తగినంత ఫలితం లేకపోయినా తీరికలేని కార్యక్రమాలు, బంధుమిత్రులకు సహాయం చేయవలసిన బాధ్యతలు అధికంగా ఉంటవి. ఖర్చులు అధికంగా ఉండవచ్చు, మొదట్లో సహాయం చేస్తామని చెప్పిన మనుష్యులు సమయంలో చేయలేకపోతారు. అయితే దైవబలంవల్ల తాత్కాలికంగా క్రొత్తవారివల్ల సహాయం లభిస్తుంది. మీ బుద్ధిబలము నిగ్రహశక్తి బాగా ఉపయోగించుకుని సంఘంలో గౌరవం పొందగలుగుతారు. కోర్టు కచేరీలలో అనుకూల వాతావరణం కనుపిస్తుంది. ఫలితం నిదానంగా తెలుస్తుంది. శుభకార్యాలుగాని, పుణ్యకార్యాలుగాని సంతృప్తికరంగా జరుగుతవి. భార్య ఆరోగ్యం బాగుండదు, ప్రయాణాలు చేయవలసినట్లు తోస్తుంది. కాని తిరిగి వాయిదా పడే సూచనలున్నవి. ఎప్పటికప్పుడు ధన విషయంలో అదృష్టం కలగబోతున్నట్లు కనుపిస్తుంది. 11, 12, 13 లలో కార్యసిద్ధి, అధికారులవల్ల అనుకూలత, విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా)

బాహ్య విషయాలలో ఉత్సాహవంతమైనకాలం. తలపెట్టినపని నిరాటంకంగా జరుగుతుంది. సమయంలో పదిమందీ అనుకూలించి మీ మాటను నెరవేర్చగలుగుతారు. గౌరవం పలుకుబడి పెరుగుతవి. పరిస్థితులు ఒకమార్గంలో స్థిమితంగా ముందుకు పోవటానికి అనుకూలిస్తవి. తలవని తలంపుగా ఉన్నతస్థితియందుండే మనుష్యుల సహాయంతో మీ ముఖ్యసమస్యలను సులభంగా పరిష్కరించుకోగలుగుతారు. దైవకార్యాలు, సత్కథా ప్రసంగాలు మొదలయినవాటియందు ఆసక్తి అధికమవుతుంది. అటువంటి అవకాశాలలో తరచు పాల్గొంటారు. వారాంతంలో ధనసంబంధమైన తగాదాలువచ్చే అవకాశాలున్నవి. యంత్రములవల్లగాని, ఆయుధాలవల్లగాని బాధ కలుగుతుంది. ఉష్ణసంబంధమైన అనారోగ్యం సూచించి నెమ్మదిస్తుంది. 15, 16 లలో మానసిక ఆందోళన, కార్యక్రమాలలో మార్పులు.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

అన్ని విధములైన హంగులు ఉంటవి. కాని మీ శ్రమమాత్రం మామూలుగానే ఉంటుంది. మీరు కావలయునని కోరకపోయినా గౌరవంతోబాటు బాధ్యతలు కూడా క్రమంగా పెరుగుతవి. అవసరమైన సమయంలో డబ్బుకు ఇబ్బంది తప్పదు. ఆదాయం తగ్గుతుందని అనుకోవలసిన పనిలేదు కాని అక్కరకు ఉపయోగపడకుండా అనంతరం లభిస్తుంది. పైవారివల్ల విశేషంగా అనుకూలత కనిపించకపోయినా ఆదరణ బాగుంటుంది. మానసికంగా ఇంతకుముందున్నటువంటి భయాందోళనలు తొలగిపోతవి. కుటుంబంలో ప్రశాంతమైన వాతావరణ పరిస్థితులు కనుపిస్తవి. వారం మొదటిభాగంలో ఇతరుల సలహావల్ల వృథా ఖర్చులు భరించవలసివస్తుంది. ఈసమయంలో మీ చెవికివచ్చే వార్తలని నిజమనినమ్మి మరొకరితో చెప్పవద్దు. 11, 12 తేదులలో ఆత్మీయులవద్దనుంచి శుభ వార్తలు, సంఘంలో గౌరవం. ★

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతవారం తరువాయి)

ఆస్తి పంపకాలు, చెడు ప్రవర్తనలు, కొట్లాటలు, పరువునష్టం నిందలు, అప్పులఎగవేతలు, దొంగతనాలు, విషప్రయోగహత్యలు, మొదలైన వివాదాలు రామచంద్రరావు పరిష్కారంచేసేవాడు. కేసుఓడిపోయినా, నెగ్గినా, వివాదంలో చిక్కుకుని తన్ను ఉపయోగించుకునే వ్యక్తివద్దమాత్రం ఎప్పుడూ కేసు నెగ్గుతుందనేమాట్లాడుతూ, ఒకకోర్టులో కేసు పోతే, మరో పెద్దకోర్టులో దావా వేయవచ్చని సలహా చెబుతూ, వీలైనంతవరకు స్వప్రయోజనం, స్వార్ధపరత్వమే పరమావధిగా పెట్టుకుని ధనం సంపాదించేవాడు. అసలు లాయర్ల జీవితంలోని రహస్యమే యిది, అని బోధచేశాడు రామచంద్రరావు శివరాంకు.

రామచంద్రరావు బోధన శివరాంకు నచ్చలేదు. అయినా వివాద పరిష్కారరీతులు, కోర్టులో వకీలుగా నిర్వర్తించవలసిన విధ్యుక్తధర్మాలు కొంతకాలం నేర్చుకోవడం తప్పనిసరి అయ్యింది. ధనం సంపాదనకోసం వకీలువృత్తి నడిపించుకునేబాధ్యత తనదికాబట్టి, రామచంద్రరావు నీతిసూత్రాలు ప్రస్తుతం వినవలసిన అగత్యంలేదని పెడచెవిని పెట్టాడు శివరాం.

ప్రప్రథమంగా ఒకరోజు రామచంద్రరావుతో కలిసి హైకోర్టుకు వెళ్ళాడు శివరాం. చుట్టు కాంపౌండులో చెట్ల క్రింద గుంపులుగా నిలబడి దావా విషయాలు మాట్లాడుకుంటూ, ఘర్షణలుపడుతూ, కోపోద్రేకాల తీవ్రతి చూపిస్తూ నిలుచున్నారు కోర్టువ్యవహారాలలో చిక్కుకున్న వ్యక్తులు. లాయర్లు నల్ల కోట్లు, తెల్ల బైలు ధరించి. కార్లలోదిగి తమగదులు చేరుకుంటున్నారు.

తనకు తెలిసిన లాయర్లనందరినీ శివరాంకు పరిచయంచేశాడు రామచంద్రరావు. కొందరు లాయర్లు ముభావంగా అతనిముఖం చూసి ఊరుకున్నారు. మరికొందరు అతని జోక్యం పట్టించుకోనే లేదు. ప్రతీ వకీలు తన పనిలో నిమగ్నుడైపోయి తీరిక లేనట్టే ప్రవర్తిస్తున్నాడు.

హైకోర్టులోని వకీళ్ళందరిలో పేరుప్రతిష్ఠలు హెచ్చుగా సంపాదించిన చంద్రశేఖరం తన కుర్చీలో తలకు అందమైన తలపాగా చుట్టుకుని బిళ్ళ పంచెకట్టి తెల్లటి పొడుగాటి షేర్వానీలో నిమీలిత నేత్రుడై కాగితాల్లో మునిగి ఆలోచనల్లో కనిపించాడు. ఆయనకు న్యాయమూర్తుల దగ్గర ఉన్న పలుకుబడి గ్రహించిన ఇతర వకీళ్ళు, ఆయన ప్రాపకానికి ప్రాకులాడసాగారు. చంద్రశేఖరంకోర్టు నుంచి పోతున్నప్పుడు ఎరుకున్న లాయర్లంతా మెట్లదాకా వెళ్ళి నమస్కారం పెట్టి సెలవు తీసుకున్నారు. ఏవో సంభాషణలు నెరపుతూ చంద్రశేఖరం రెండుగుఱ్ఱాల పెద్ద బండి ఎక్కి వెళ్లిపోయాడు. ఆదృశ్యం చూడగానే విచిత్రమైన ఆలోచన తట్టింది. తాను ప్రాక్టీసు మొదలుపెట్టాక హైకోర్టుకు రావలసిన ప్రథమ దినాల్లో ఏమి చెయ్యవలసిందీ ఊహించుకున్నాడు శివరాం.

రామచంద్రరావు ఆశీర్వచనంతో స్వతంత్రంగా ప్రాక్టీసుపెట్టాడు శివరాం. అప్పటికే ప్రజారంగంలో సాంస్కృతిక కార్యక్రమాలద్వారా వ్యక్తిగత ఖ్యాతి ఆర్జించడం, నగరులోని కార్మికుల కష్టసుఖాలు చూడడంతో పలుకుబడి వ్యాపించడం వృత్తికి దోహదంచేశాయి.

మొట్టమొదటిసారిగా హైకోర్టుకుబయలుదేరాడు శివరాం. చంద్రశేఖరంలాగే దుస్తులు ధరించి ఆయన బండిలాంటిదే ఒక గుఱ్ఱాలకోచ్ అద్దెకు తీసుకుని, సరిగ్గా చంద్రశేఖరం వచ్చేసమయానికి పదినిమిషాలముందు హైకోర్టుకాంపౌండులో ప్రవేశించాడు శివరాం. చంద్రశేఖరం వచ్చారనే ఆశతో లాయర్లంతా కోచి ముందుకువచ్చి సుస్వాగతమిస్తూ నిలుచున్నారు. శివరాందిగాడు. లాయర్లు ఆశ్చర్యపోయారు ఎవరీ వ్యక్తి అని. రామచంద్రరావు ద్వారా పరిచయంపొందిన కొందరు లాయర్లు శివరాం చమత్కారమైరాకకు కడుపుబ్బ నవ్వుకున్నారు. ఈవింత విషయం అందరు లాయర్లకూ ప్రచారమైపోయి శివరాం అందరి దృష్టినీ ప్రథమంగానే ఆకర్షించాడు.

వాదించవలసిన కేసు జాగ్రత్తగా పరిశీలించి, మొదట కొద్దిగా భయంతో వణికినా, భయం నిగ్రహించుకుని, వాదించి కేసు నెగ్గాడు శివరాం. అతని ప్రథమ విజయం చూసి కొందరు ముసలి లాయర్లు ఆశ్చర్యపడి అభినందించారు గుర్రాల బండిలో నిష్క్రమించాడు శివరాం. తనతో బహిరంగంగా పోటీ మొదలుపెట్టిన శివరాం అంటే చంద్రశేఖరానికి ఒక వింత ఆప్యాయత ఏర్పడింది.

చంద్రశేఖరం ప్రాపకం శివరాం అయాచితంగానే పొందగలిగాడు. తనకువచ్చే చిన్నకేసులన్నీ శివరాంకు యిప్పిస్తానని వాగ్దానం చేశాడు చంద్రశేఖరం. ఆయన సలహాలు పొందుతూ వృత్తిలో త్వరితంగా ప్రతిభ సంపాదించాడు శివరాం.

వృత్తిలో విజయం పొందుతూ పేరుప్రఖ్యాతులు ఆర్జించుకున్న శివరాం తీసుకున్న కేసులు, చేసే న్యాయవాదం వార్తాపత్రికల నాకర్షించాయి. తన వృత్తికి కావలసిన ప్రచారం కూడా అయాచితంగానే లభిస్తోందని సంతోషించాడు శివరాం.

ఒకరోజు ఆఫీసుగదిలో కూర్చుని తీవ్రంగా ఒక కేసుగురించి ఆలోచిస్తున్నాడు శివరాం. నల్లపిల్లి వచ్చి శివరాం ఎదురుగా కుర్చీలోకి ఎగిరికూర్చుంది. శివరాం మేజాబల్లమీద కాగితాలు తల్రతిప్పుకుంటూ పరిశీలిస్తూ నల్లటి ఆకారంతో తెల్లటి మెడక్రింది చారతో తెల్ల కాళ్ళతో కూర్చున్న పిల్లి తనసలహాలు వినడానికివచ్చిన చిన్నవయస్సు లాయరులా కనిపించింది శివరాంకు.

శివరాం సిగరెట్టు వెలిగించాడు ఆలోచనలమధ్య. పొగలు వదిలి నల్లపిల్లి ముఖంమీదకు ఊదాడు. కళ్ళు మిటకరించి, నాలికతో మీసాలు దువ్వుకుని నవ్వింది నల్లపిల్లి. నాకోక సిగరెట్టు యిమ్మన్నట్లు నాలిక ముందుకు చాపింది. శివరాం నల్లపిల్లిని ఆప్యాయంగా ఒడిలోకి తీసుకున్నాడు. నల్లపిల్లి అతని మూతిమీదకు మూతిపెట్టి సిగరెటు దమ్ములు కావాలన్నట్లు ముఖం పెట్టింది. శివరాం వారించాడు. కాళ్ళతో మేజామీద కాగితాలు త్రిప్పి శివరాం వ్రాసే వ్రాతలు సరిగా ఉన్నదీ లేనిదీ ఒక క్షణం పరిశీలించింది నల్లపిల్లి.

నల్లపిల్లిని కుర్చీలో వదిలేశాడు శివరాం, తన పని చూసుకోవాలని. వంటింట్లో ఏదో పళ్ళెం క్రిందపడిన చప్పుడయింది. కుర్చీలో తీరిగ్గా పడుకుని ఆవలిస్తున్న నల్లపిల్లి ఒక్క దుముకుదుమికి లోపలికి పరుగెత్తింది, ఆ చప్పుడుకు కారణమేమిటనుకుంటూ,

ఒంటరిగా ఉన్న శివరాం పనిలో నిమగ్నుడై తీరుబడి లేనప్పుడు. తక్కిన ఇంటి విషయాలు చక్కబెట్టుకోవలసిన బాధ్యత తనదే అన్నట్లు, వంటింట్లో ఎలకల కదలికవల్ల క్రింద పడిన పళ్ళాన్ని పరిశీలించి, ప్రమాదమేమీ జరగలేదని సంతృప్తిపడి, తిరిగి శివరాం గదిలోకి వచ్చి నిలుచుని, ఏమీ లేదని తీవిగా తల ఊపింది నల్లపిల్లి.

వీధి తలుపు చప్పుడయింది. తలుపు తీయగానే టెలిగ్రాం అందిచ్చాడు ఒకతను శివరాంకు. నల్లపిల్లి శివరాం కాళ్ళదగ్గర నిలుచుంది వచ్చిన ఆగంతకుని పరిశీలిస్తూ. అందించిన కవరు పరీక్షిస్తూ. టెలిగ్రాం చదువుకుని శివరాం ఆనందంతో గెంతాడు. నల్లపిల్లిని గబుక్కున ఎత్తుకుని ముద్దాడాడు.

అఖిలభారత చిత్రలేఖన ప్రదర్శన పోటీకి శివరాం 'పేదస్వరాలు' పేరుతో చిత్రమొకటి పంపించాడు. సితార్, తబల, గజ్జెలు మ్రోగుతున్నాయి. వాయిద్యకర్తల చుట్టూ ఆవరించుకున్న గుడిసెలు, గుడిసె ముందు కూర్చుని సంగీతం ఆలపిస్తున్న పేదవారిగుంపులు, పూర్వపద్ధతులలో నిర్దిష్టవస్తుభాండారము త్రోసిపుచ్చి వర్ణాల నిర్మాణములో ప్రత్యేక ప్రతిభ నూత్నత్వము ప్రతిఫలించింది శివరాంచిత్రం. ధనరూపంలో వెయ్యిరూపాయిలు ప్రథమ బహుమతిగా లభించిందనే సంతోషంకన్న కళారంగంలో తాను చేసే నూత్నప్రయోగాల విలువలు ప్రముఖులు గుర్తిస్తున్నారనే ఆనందం పొందాడు శివరాం.

వార్తాపత్రికలు "పేదస్వరాలు" చిత్రాన్ని ప్రకటించి, శివరాంఫోటో ప్రచురించి, అతని జీవితసంగ్రహం, చిత్రలేఖనరంగంలో అతని ప్రత్యేక ప్రతిభ, మునుపు బహుమతి పొందిన చిత్రాల విశిష్టత పొగిడాయి. ఢిల్లీలో జరిపిన పెద్దసభలో పెద్దపదవిలో ఉన్న ప్రముఖరాజకీయవేత్తచేత బహుమతులు యిప్పించారు. బహుమతి ప్రదానం చేస్తూ చిత్రలేఖనంలో యింకా నూత్నప్రయోగాలు భారతదేశంలో వర్ధిల్లాలని ఆశీర్వదించాడు రాజకీయవేత్త. శివరాంకు నగరంలో ఎరుగున్న సాంస్కృతిక సంస్థలు, కార్మిక సంఘాలు సన్మానాలు చేశాయి. తన కృషిగురించి ముక్తసరిగా మాట్లాడి, సభలోని ప్రేక్షకుల నోట్ కోరినట్లు సంతకాలు చేసి ఆనందంగా పూలదండలు చేతులకు తగిలించుకుని యింటికివచ్చేడు. ఇంట్లో గృహిణిలేకున్నా, మల్లెపూల దండలు మోసుకువస్తున్న శివరాంను చూసి పొరుగింటి అమ్మలక్కలు ఏమిటో గుసగుసలాడుకున్నారు. తలుపులుతీయగా నల్లపిల్లి మెడ చాచి ఎగురుతూ స్వాగతమిచ్చింది. సన్మానగౌరవాల చిహ్నాలైన పూలదండల వందుకునే గృహిణి తన గృహంలో లేదనే సంతాపం లిప్తమాత్రం శివరాంను వేధించింది. చేతిలోని దండలు పిల్లిమెడలో వేసి, ఎత్తుకుని, అభిమానంతో లాలించాడు శివరాం.



"నెమ్మదిగా కన్నం వెయ్యి, ఇది కంట్రాక్టరు కట్టిన గోడ. విరిగి పడుతుందేమో"
చిత్రం: క్రోవి శ్రీపతిరావు; విజయవాడ.

వార్తాపత్రికల్లో శివరాం ఫోటో చూసి జనార్దనం పరుగున మేడమీదకు వచ్చాడు. తన అభినందనలు కూడా తెలియజేశాడు. తన నిత్యకృత్యాల్లో సహాయం చేస్తూ, వ్యయ జీవితగతులు కొంత అర్థం చేసుకున్న జనార్దనానికి తనమనోవేదన హాస్యంగానైనా తెలియపరచకుండా ఉండలేకపోయాడు.

"మనిషికి జీవితంలో ఎప్పుడు ఏది అనుభవించే యోగ్యత ఉంటే అది తప్పకుండా లభిస్తుంది: కోరికలు తీరనప్పుడు కుములడం మానవ సహజం. కాని ఆ సమయంలో తన కోరికలు తీరే ఆనందం పొందే యోగ్యత తనకు యింకా రాలేదని మన్నించుకోవాలి... మీలాంటివారికి గృహిణి దొరకడం కష్టంకాదు. కాని పరిస్థితుల ప్రభావంవల్ల ఏర్పడిన ఒంటరి జీవితంలో మానవుడు చెయ్యవలసిన కార్యాలు పూర్తి అయితేకాని, విమోచనం లభించదు!" జనార్దనం వేదాంతిలా మాట్లాడాడు.

జనార్దనం ఉపన్యాసధోరణి శివరాం ప్రథమంగా విన్నాడు. నిమ్నతరగతివాడైన జనార్దనం కూడా కొద్దివిద్యాగంధంతో సవిపులంగా వేదాంత విషయాలు మాట్లాడడం కొంచెం శివరాంను ఆశ్చర్యపరచినా, జనార్దనంమీద అతనికి గౌరవాన్ని యినుమడింపచేసింది. పరిచయం పెరిగాక జనార్దనం ప్రతిసంభాషణలో ఒక జీవితసిద్ధాంతం ప్రతిపాదించడం శివరాం గమనిస్తూనే వున్నాడు. ప్రొద్దున్నే రాజమ్మ పనిలోకి రావడం మానేసింది. తన పిల్లవాడికి జబ్బుగా వుందని, పులిగాడు రంగమ్మను పంపాడు శివరాం యింట్లో పని చేయడానికి. నాల్గురోజులు పోయాక రాజమ్మ యింటికి వచ్చింది ఏడుస్తూ. తన పిల్లవాడికి ఏదో పెద్దవ్యాధి అంటుకుందని, డాక్టరు దగ్గర మందులు తీసుకోడానికి రెండు నెలల జీతం సాయం చెయ్యమని కోరింది. నల్లని ఆకారంలో ముఖభంగిమలే స్పష్టంకాని ముద్ద ముఖంలో విషాదం పేరుకోనగానే రాజమ్మ రూపులో ఏదో కళానైపుణ్యం ప్రదర్శించవచ్చునుకున్నాడు శివరాం. తన కళాత్మక భావాలు వదలి, వాస్తవికతకు వచ్చి, తనకు నిత్యము సేవచేసే నౌకర్ల సుఖదుఃఖాలలో సహాయం చెయ్యడం తన ధర్మమని శివరాం రాజమ్మకు మూడు నెలల జీతం ముందుగా యిచ్చేశాడు. మరో వారం రోజులు గడిచాక రాజమ్మ మళ్లీ యింటిముందు ప్రత్యక్షమయి నిలుచుంది శోకదేవతలా. అంతకుముందే రంగమ్మ చెప్పింది రాజమ్మకొడుకు చనిపోయాడని. బలహీనమైన మానసిక తత్వంలో ప్రబలమైన గాఢమైన మమతలు పెంచుకుని దరిద్రంలో బ్రతికే పేదవాళ్ళ మనోవ్యాకులకు అంతం లేదనిపించింది. జాతిలో పేరుకుపోయిన బీదరికాన్ని కాని బీదరికంద్వారా ఉదయించే బాధలను కాని, ఒక్కమనిషి తొలగించడం అసాధ్యమైన పనిగా భావించాడు శివరాం. తన సహాయం వృథాఅయి, రాజమ్మ శోక పెరిగి పోయినందుకు చింతించి ఆమెను పరామర్శించాడు. మర్నాడువచ్చి పనిలో చేరింది రాజమ్మ. పనిచేసిన రోజులకు ఇచ్చిన డబ్బు

అన్వేషణ

తీసికొని సంతోషంగా నిష్క్రమించింది రంగమ్మ.

కూరలమ్మే పోచమ్మ కొడుకు కల్యాణానికి ధనమేమైనా సర్దుబాటు చెయ్యమని అర్థించింది. మరుగుజ్జు వెంకటమ్మ రాత్రి తన కిళ్ళీ దుకాణములో సోడాలు, సిగరెట్టులు దొంగతనం చేశారని శివరాంకు ఫిర్యాదు చేసింది. బొగ్గులుమోసే పెంటయ్య వానిలో బొగ్గు వాసనల దుర్గంధములో ఆరోగ్యం చెడగొట్టుకుని మంచంపట్టాడు. బట్టలమిల్లులో పనిచేసే కిష్టయ్య పొరబాటున మిల్లుమరల్లోకి చెయ్యి దూర్చుకొని వ్రేళ్ళను పోగొట్టుకున్నాడు. ఆఫీసరుకు కోపంవచ్చి విశాఖపట్నం తన్ను బదిలీచేశారని ఆస్పత్రిలో పనిచేసే శామ్యూల్ వచ్చి మొత్తుకున్నాడు శివరామ్ దగ్గర. తాళాలుచేసి బ్రతికే అబ్దుల్లా తన జీవితానికి సరిపడే డబ్బు లభించటంలేదని, ఎక్కడైనా నౌకరు ఉద్యోగం ఇప్పించమని మనవిచేసుకొన్నాడు చాలాసార్లు. చెప్పులు కుట్టే యాదయ్య, వడ్రంగిపనిచేసే నరసింహులు క్రొత్త స్వంతపనులేవైనా యిచ్చి ధనసహాయం చెయ్యమని కోరారు. దర్జీ బలరాం మేడ క్రిందభాగంలో ఏదైనా ఒక దుకాణం ఇంటి యజమానితో చెప్పి ఇప్పించమని వేడుకున్నాడు. ఆ నిమ్నజాతుల కష్టాలు విని కరిగిపోయేది శివరామ్ మనస్సు. తనకు తోచినంత సాయం చేసేవాడు శివరాం.

ఇంటియజమాని సేఠ్‌జీ అప్పుడప్పుడు అద్దెభాగాల్లోకివచ్చి పరిశీలించేవాడు. మేడ సరిగా అద్దెకున్నవాళ్ళు చూస్తున్నారా లేదా అని. ఎన్నివేల రూపాయలు ఖర్చుపెట్టి కట్టిన పెద్ద బంగళా వరుసల్లో నెలకు సుఖంగా అయిదువందల రూపాయీలు వసూలు చేసుకుంటూ నూనె రకం ద్వారా వేలుపోగుచేసి లక్షాధికారి అయిన సేఠ్‌జీలో ధనంమీద మమకారం ఇంకా ఎక్కువ పెరిగిపోయి, అద్దెల్లో ఒక్కకాని తగ్గించడానికి వీలులేదనేవాడు. అద్దెలోంచి ఒక్కకాని ఖర్చుపెట్టి ఇల్లుకు వెల్లవేయించేవాడు కాదు. పోనీ వచ్చిన ఆదాయంలో అనవసరంగా ఒక్కకాని ఎక్కువ ఖర్చుపెట్టి విలువగల దుస్తులు కాని, ఉత్తమమైన భోజనం కాని చెయ్యలేదు సేఠ్‌జీ. దరిద్రంతో బాధపడుతూ వీధిలో రోజీ లమ్ముకొనే చెల్లెలుకే సహాయం చెయ్య నిరాకరించాడు. కాని స్నేహితులను అప్పుడప్పుడు అద్దెభాగాల్లోకి తీసుకువచ్చి చూపుతూ తాను కష్టపడి కట్టించిన బంగళా గొప్పతనాన్ని, కట్టడ గాంభీర్యాన్ని ప్రశంసించుతూ పులికేవాడు. కంట్రా

కరులు బంగళాల్లోని జనం కారుల్లో వస్తూ పోతూ పరిసరాల గుడిసెలతో తమకు ప్రసక్తే లేనట్లు తమ మేడలమీదినుంచి ఆకాశంలోకే చూస్తూ ఆనందించేవారు. గుడిసెల్లో కొట్లాటలు జరిగి కేకలు వినిపించినప్పుడు, వినోదాలపేరిట నృత్యాలు, హరికథలు జరిగినప్పుడు, కూలివాళ్ళ వింత గంతులు చూసి నవ్వుకుంటూ ఆనందించేవారు. సమాజంలోని తరగతుల్లో ఆర్థిక వ్యత్యాసాలు పోయి సమానత్వం వాస్తవిక రూపంలో ఎప్పుడు వస్తుందో అని బాధపడేవాడు శివరాం.

ఒకరోజు లక్ష్మణ్ణ అంకయ్యను తీసుకొని శివరాంవద్దకు వచ్చాడు. అంకయ్య నగరంలోని బట్టల మిల్లుల కార్మికుల సంఘానికి కార్యదర్శి అని పరిచయం చేశాడు లక్ష్మణ్ణ.

"మా అధ్యక్షుడు ద్రోహం చేశాడు. వేతనాలు హెచ్చించమని ఎంతో కాలంనుంచి ఆందోళన చేస్తున్నాం. మిల్లు యజమానులు ఏదో సాకు చెబుతూ కాలం గడుపుతున్నారు. కార్యవర్గంలో తీర్మానించి నగరమంతా సమ్మె చేయించాలని మొన్ననే నిశ్చయించాం. మా అధ్యక్షుడిని మిల్లు యజమానులు బుట్టలో వేసుకున్నారు. అతనికో ఆఫీసరు పదవి ప్రసాదించారు. దానికి ఆశపడి కార్మికులలో చీలికలు తెచ్చి యజమానులు కార్మికుల కోర్కెలు ఒప్పుకున్నారని అబద్ధం చెప్పి, ఆఖరి నిమిషంలో సమ్మె విధ్వంసం చేశాడు." ఉద్రేకంతో అంకయ్య కంపించిపోయాడు. అంకయ్య నిజాయితీ మనిషిలా గోచరించాడు శివరాం. సంఘాలు స్థాపించి, తద్వారా స్వార్థప్రయోజనాలు పొందే నీచనాయకులు ప్రజాస్వామ్యం పేరిట పెరుగుతున్న చీడపురుగులనుకున్నాడు శివరాం.

"మీ సహాయం అర్థించడానికి వచ్చాం... మీరీ జైనగరుపేటలో కార్మికులకు చేసే సేవ మాకు తెలుసు.........మీరు మా సంఘం అధ్యక్షులుగా వుండి కార్మికుల కోర్కెలు తీర్చే బాధ్యత వహించాలి!" అంకయ్య మాటల్లో కార్మిక రోదనం ప్రతిధ్వనించింది. అంకయ్య ఆహ్వానం తన ఆశయాలకనుగుణ్యమని అంగీకరించాడు శివరాం.

బట్టల మిల్లు కార్మికుల సభ జరిగింది. మునుపటి అధ్యక్షుడు కొందరి కార్మిక నాయకులను అండచేర్చుకొని అధ్యక్ష పదవికి పోటీ పెట్టించాడు సభలో. అంకయ్య తనబలాలన్నీ కూడగట్టుకుని తీవ్రంగా కృషి చేశారు శివరాంను నెగ్గించాలని. శివరాం సంఘంలోని ప్రతి కార్మికుణ్ణి కలుసుకున్నారు. జైనగరులో ఉంచి పులిగాడు, జనార్దనం, శేషయ్య, యాదమ్మ, నరసింహులు, సేనగ్యా పనికట్టుకువచ్చి ఎగురుతున్న కార్మిక స్నేహితులకు శివరాంను నెగ్గించమని బోధచేశారు.

జైనగర్ గూడెంలో శివరాం చేసిన సేవ వేనోళ్ళపొగిడారు. అధ్యక్షుని ఎన్నికల ఆఖరి ఘట్టందాకా పరిస్థితులు అస్థిరంగా వున్నా చివరకు శివరాం అధ్యక్షుడుగా ఎన్నుకోబడాడు. నూత్న కార్యవర్గంలో సమ్మె చెయ్యాలని తీర్మానించాడు శివరాం. ఆమోదించబడింది తీర్మానం. బట్టలమిల్లు కార్మికులు యుద్ధానికి నడిచే సైనికుల్లా ఉత్సాహంగా ఊరేగింపు లేవదీశారు. ఊరేగింపు ప్రవాహంలో ఎర్ర తలపాగాలు, స్వయంగా ఊరేగింపు నడిపించాడు శివరాం.

మిల్లుయజమానులు కుమిగూడి సభచేసి ముందు కార్యక్రమం ఆలోచించారు. పరిస్థితి ప్రమాదకరంగా ఉందన్నారు. బయటనుంచి కార్మికులను తీసుకురావాలని నిర్ణయించారు. ప్రభుత్వ సహాయంతో వీలైతే సంధి చేసుకోవాలని ఆశించారు.

సమ్మె ప్రారంభమయింది. కార్మికులు పనిలోకి వెళ్ళడం మానేశారు. చెట్లకింద గుంపులుగా కూర్చుని తమ స్థితిగతులు చర్చించుకుంటున్నారు. శివరాం, అంకయ్య, మరికొంత ఉత్సాహులైన కార్మిక నాయకులతో మిల్లుల ఎదుట పర్యటిస్తూ—కొత్త కూలివాళ్ళు లోపలికి పోకుండా కాపలా కాశారు. పోలీసులు లాఠీలు పుచ్చుకొని, ప్రమాద పరిస్థితులు ఏర్పడకుండా చూడడానికి లారీల్లో తిరిగారు. శివరాం ప్రతిదినం కార్మికుల సభలు జరిపి, వారికి, నీరసం రాకుండా ఉద్రేకంగా ఉపన్యాసాలిస్తూ, కష్టాలు పడే కార్మికులతో మరణించడానికి కూడా తాను సిద్ధంగా వున్నానని హెచ్చరించాడు.

సమ్మె వారంరోజులు కట్టుదిట్టంగా జరిగింది. బట్టలమిల్లులు పనిలేక విరామం పొందుతున్నాయి. మిల్లు యజమానులు నష్టాలు భరించలేక ఆయాసంగా మూల్గారు. ప్రభుత్వం తరఫున ఆఫీసర్లు శివరాంతో ప్రసంగించారు సమ్మె మానమని, త్వరలో వేతనాలసంగతి పరిశీలిస్తామని. పరిశీలనకంటే నిర్దుష్ట ప్రకటన కావాలన్నాడు వేతనాల హెచ్చింపు విషయంలో శివరాం.

మిల్లు యజమానులు మరింత మొండితనం

> భార్య: ఏమండీ వంటెలా వుంది?
>
> భర్త: నా ముఖంలా.
>
> భార్య: మీ ముఖం బాగుండకపోతే నేను మిమ్మల్ని పెళ్ళి చేసికొనేదాన్నేగాదుగా!
>
> జి. యల్. యస్. శాస్త్రి

వహించారు. కార్మికుల గుడిసెల్లో జన ఆకలితో అలమటిస్తున్నారు. పిల్లలు ఏడ్చారు. గృహిణులు కన్నీరు కార్చారు. ఆకలితో మంచాలు పట్టారు వృద్ధులు. మొక్కజొన్నలు తిని నీరు త్రాగారు యువకులు. ఇళ్ళలో ఖాళీగా మూలపడివున్నాయి కుండలు. నిశ్శబ్దముగా, మౌనముగా నిల్చున్నాయి గుడిసెలు. క్షామం వ్యాపించినట్లయింది. కార్మికుల ఆర్థిక పరిస్థితితో ప్రతిష్టంభన ఏర్పడింది. సమ్మె మానెయ్యాలనే తీవ్ర పరిస్థితి ఏర్పడింది.

శివరాంకు తన ప్రతిష్ఠకే భంగం వాటిల్లేలాగ కనిపించింది. ప్రజలవద్దకు పోయి చందాలు వసూలుచేశాడు అంకయ్య, జనార్దనం సాయంతో. వచ్చిన చందాలు కార్మికుల గుడిసెల్లో సర్ది, కొంత ఆకలి తగ్గేలా ప్రయత్నించాడు.

సమ్మె పరాకాష్ఠ అందుకోవాలంటే శివరాంకు ఒకేమార్గం కనిపించింది. నిరశన వ్రతం పూనాలని నిశ్చయించాడు. అంకయ్య అతన్ని అనుసరించాడు. మిల్లు ఎదుట చింతచెట్టు క్రింద కూర్చున్నారిద్దరూ. పత్రికలు సమ్మెగురించి ఘోషిస్తున్నాయి. కార్మిక నాయకుల నిరశనవ్రత దీక్షపై సంపాదకీయాలు ప్రకటించాయి.

నగరంలోని రాజకీయ వాతావరణం అట్టుడికి పోయింది. ఇతర కార్మిక సంఘాలు సానుభూతిగా ఊరేగింపులు లేవదీశాయి. తమ సంఘాల నిల్వ సొమ్ములోంచి ధనమిచ్చి, సమ్మె నడుపుతున్న కార్మికులకు భోజన వసతులు కల్పించడానికి ప్రయత్నించాయి.

నిరాహారదీక్షతో శివరాం నీరసించిపోయాడు. డాక్టరు అతని ఆరోగ్యం ప్రమాదకరమన్నాడు. కార్మికులలో చైతన్యం ఉప్పొంగింది. ఉద్రేకాలతో కేకలు వేశారు. నాయకుడి జీవితం అంతం అయితే మిల్లుయజమానుల జీవితాలుకూడా అంతం కాగలవని అరిచారు. మిల్లులే విధ్వంసం చేస్తామని కేకలేశారు. నిరశనవ్రత ప్రదేశంలో కార్మికులు గుంపులుగాచేరి కిటకిట లాడారు ఉద్రేకాలతో ఊగిపోతూ.

మిల్లుయజమానులు ప్రభుత్వాన్ని శరణుకోరారు. ప్రభుత్వం ఒక ప్రముఖ రాజకీయ వేత్తను పంపించారు పరిస్థితి పరిష్కరించమని. చివరికి మిల్లుయజమానులు తమ తమ లాభాలు పంచక తప్పదన్నాడు రాజకీయ వేత్త. నీల్గుతూ అసంతృప్తిగా ఒప్పుకున్నారు మిల్లు యజమానులు.

సమ్మె ఆగిపోయింది. శివరాం, అంకయ్య నిరాహారదీక్ష విడిచారు. రామచంద్రరావు, చంద్రశేఖరం యితర స్నేహితులు శివరాంకు అభినందనలు పంపించారు. రాజారావు చక్రవర్తి, శివరాం నిరాహారదీక్ష పట్టినరోజుల్లో వచ్చి ఏమిటీ విచిత్రమనీ, కులాసాగా గడిత

అన్వేషణ

కలసిన జీవితంలో స్వయంకృతంగా కష్టాలు తెచ్చుకోడానికని సలహా యిచ్చారు. సమ్మె పరాజయమాతుం దనుకొన్న వ్యక్తులు నిరాశ చెంది, శివరాం విజయానికి అసూయపడ్డారు.

శివరాం ఆరోగ్యం బాగా చెడిపోయింది. నిరంతర నీరసం శరీరాన్నంతా తినేసింది. ఏంచేసినా మామూలుగా జీర్ణంకావడం లేదు. మొదట కొద్దిగా జ్వరంవచ్చి తీవ్రమయింది. తర్వాత డాక్టరు వచ్చి మందులిచ్చాడు. స్నేహితులు, మేనత్తకింది నిమ్న జాతులు వచ్చి పలకరించి క్షేమం ప్రశ్నించారు. జనార్దనం మందులందిచ్చి, బత్తాయిలు తెచ్చి, వేన్నీళ్లుకాచి, స్వయంగా దగ్గఱుండి కనిపెట్టిచూశాడు. స్వీయజీవితంలో ఏదో శూన్యం ఏర్పడినట్లు శివరాం భావించాడు. అయినా జనార్దనం తన లాండ్రీ పని మానకొని, రాత్రి పగలనక, వార్ధక్యం లెక్కచేయక తనకు చేస్తున్న సేవ అపారమని గుర్తించాడు శివరాం.

నల్లపిల్లికూడా శివరాం క్షేమ సమాచారాలు ప్రశ్నిస్తున్నట్లు ప్రతినిమిషం ఎదురుగా కూర్చొని, 'మ్యావ్ మ్యావ్' మంటూం డేది. ఏమైనాపెట్టినా మూతితో వాసనచూసి కదలేది. కాని తినేదికాదు. బత్తాయిపండు దొర్లిస్తూ, శివరాం ముంగుకుతెచ్చి పడేసేది. జనార్దనం అవసరం శివరాంకు ఏర్పడినపుడు అతని లాండ్రీలోకి పరుగెత్తుకువెళ్లి, మ్యావ్ మంటూ జనార్ధనాన్ని పిలిచి యింట్లోకి తీసుకువచ్చేది. మనిషిలా యింట్లో ప్రవర్తిస్తూ, శివరాం పరిస్థితులకనుగుణ్యంగా మసలుతూ నల్లపిల్లి అతనికి సన్నిహితమైన బాంధవ్యం ఏర్పరచుకొంది.

పదిహేనురోజులు గడిచాక శివరాం తన పూర్తి ఆరోగ్యం కోలుకున్నాడు. యథావిధిగా దైనిక కార్యక్రమాల్లో నిమగ్నుడై పోయాడు.

ఒకనాడు ఈశ్వరయ్య శివరాందగ్గఱకు వచ్చాడు. అతివినయంగా నవ్వుతూ నమస్కరించాడు. చాలాకాలానికి కనిపించిన ఈశ్వరయ్యను, మునుపటి నాటకరాజకీయాలు విస్మరించి అభిమానంతో పలకరించాడు శివరాం. నాటకసమితి కార్యకలాపాలు ప్రశ్నించాడు.

"గంధర్వనాటకసమితి అధఃపతనం పొంది విచ్ఛిన్నమైపోయింది. ఆఖరి నాటకం "ద్రోహం" ప్రదర్శించాం. నారయ్య, వెంకట్రావులు ఎంతో ద్రోహం చేశారనుకు. నటకులలో చీలికలు తెచ్చి, తను బలం పెంచుకొని, పెద్దపాత్రలు వాళ్ళు

తీసుకొని, నీచపాత్ర నాకిచ్చారు. చందాలు రూపంగా ఎంతో ధనం దోచేశారు. నారయ్య, వెంకట్రావు. చివరికి నాటకం పాడైపోయింది. ప్రేక్షకులంతా ధనం దోచి గంధర్వ నాటక సమితి ద్రోహంచేసిందన్నారు... నారయ్య, వెంకట్రావు అంత పరమద్రోహులనుకోలేదు ఎప్పుడూ!" బాధతో ముఖం చిట్లించి, దురంత విషాదంలో గంభీరంగా మాట్లాడుతున్న నటుడిలా నిట్టూర్పువిడిచి, సిగరెట్టు పొగలువదలి, కన్నీటి కొలకుల్లో రెండు నీటిచుక్కలు నింపి, తన కళాత్మక జీవితానికే ద్రోహం జరిగినంత క్షోభం చూపించాడు ఈశ్వరయ్య.

ఈశ్వరయ్య తత్వంలో కాలం మార్పులో ఏ క్రొత్తదనం కనిపించలేదు. నాటకాల గొడవలు, పాత్రల రూపాలు. స్నేహితుల ప్రదర్శనలు, నాటక సంస్థల స్థాపన, తప్ప మరో విషయం ప్రస్తావించ గలిగినట్లు కన్పించలేదు ఈశ్వరయ్య. చేరిన రంగంలో ప్రత్యేక కృషిసల్పి ప్రతిభకూడా పొందలేక పోయాడతను. తైత్తెరు గోచీనే ప్రతినిమిషం ఇస్త్రీచేస్తున్నట్లు, ఈశ్వరయ్య తన వాతావరణం పరిమితం చేసుకొని ఎదుగూ బొదుగూ లేని జీవితంతో భావాలతో సతమతమౌతున్నట్లు కనిపించాడు శివరాంకు. పురోభివృద్ధిలేని సంకుచిత జీవితాలపై సానుభూతి ఒకటే చూపించాలనుకుంటూ తనలో నవ్వుకున్నాడు శివరాం. "ఇంతకు చెప్పేదేమిటంటే... నువ్వు చాలా పెద్ద హోదాల్లోకి పోయావు... పరువు ప్రతిష్ఠలు, కీర్తి, మర్యాదలు సంఘంలో గడించావు...నువ్వు బాగుపడడం చూసి నిజంగా నేను సంతోషిస్తున్నాను... ఈ శుభసమయంలో మరొక మంచి నాటకసంస్థ స్థాపించి నీ అధ్యక్షతలో అవిరళకృషి చెయ్యాలని నాకు ఆశ కలిగింది!' ఈశ్వరయ్య వినయంగా చేతులు నలుపుతూ వెకిలిగా నవ్వాడు.

ఒక తరగతినుంచి మరొక ఉన్నత తరగతికి సమాజంలో పోవాలంటే వ్యక్తి చెయ్యవలసిన పోరాటం సామాన్యం కాదని ఈశ్వరయ్య తన పురోభివృద్ధిలో గుర్తించినా, తన స్వార్థం వచ్చేటప్పటికి తనలాగే మసలుతూ తనతోనే మళ్ళీ తిరగమని అర్థించడం శివరాంకు హాస్యాస్పదంగా కనిపించింది. గంధర్వనాటక సంస్థ స్థాపించిన రోజుల్లో ఈశ్వరయ్య కుత్సిత ప్రవర్తన శివరాంకు యింకా మరుపు రాలేదు. అతన్ని దూరంగా వుంచడమే శ్రేయస్కరమనుకున్నాడు శివరాం.

'నేను నాటకరంగం నుంచి విరమించాను...ఎవరైనా యింకా పెద్దవాళ్ళని అధ్యక్షుణ్ణి చేసి సంస స్థాపించుకో...నేను చెయ్యగల సహాయం యితర విధాలుగా తప్పక చేస్తా! అంటూ శివరాం తప్పించుకో బోయాడు.

ఈశ్వరయ్య శివరాం అధ్యక్షుడుగా ఉండవలసిన అగత్యంగురించి అరగంట ఉపన్యసించాడు. శివరాం చివరకు వినకపోగా బ్రతిమాలాడు. చివరకు శివరాం అంగీకారం దుర్లభమని నిశ్చయించుకొని, ఈశ్వరయ్య అతి వినయంగా నమస్కరిస్తూ హోదా పెరిగిన శివరాంలో గర్వం పెరిగిందనుకుంటూ నిష్క్రమించాడు.

నగరంలోకి సాయంత్రం వాహ్యాళికి బయలుదేరేడు శివరాం. బజారులో నారయ్య క్రొత్తగా పెట్టిన రేడియోల దుకాణం కనిపించింది. లోపలినుంచి రేడియో కర్నాటక సంగీతం వినిపిస్తోంది. నారయ్యను చూసి చాలా రోజులయిందని, దుకాణంలోకి తాత్కాలికంగా అడుగుపెట్టాడు శివరాం.

శివరాంను చూసి నారయ్య లోపల ఏదో గందరగోళంలోంచి వినమ్రతతో గౌరవ పురస్సరంగా చేతులు జోడిస్తూ, బయటికి వచ్చి ఆహ్వానించాడు.

'ఊరక రారు మహాత్ములు!' నవ్వాడు నారయ్య.

'నీ క్రొత్త దుకాణం చూడాలని ఇలా వచ్చాను'

'చాల సంతోషం...ఎక్కడా, కనిపించడమే మానేశారు.........అయినా పెద్ద హోదాల్లో లాయరుగా బ్రతుకుతూ, అంతస్థులు పెంచుకున్న పూర్వ స్నేహితుడు కలుసుకోవడం కష్టమే...మీకు బహుమతులొచ్చాయని విన్నాను......మీ ఉపన్యాసాలు చదివాను...మీ సన్మానాలకు ఆనందించాను. మీరు నడిపించి దిగ్విజయమైన సమ్మెలు చూసి హర్షించాను......ఎప్పుడో చూస్తుండగా యీ నగరానికి పాలకులౌతారంటే అతిశయోక్తి కాదు...నిజం చెప్పాలంటే మా అందరిలోనూ బాగా పురోభివృద్ధికి వచ్చి బాగుపడినవారిలో మీరొక్కరే కనిపిస్తున్నారు."

భర్త: (పిల్లి పిల్లతో ఆనుకుంటున్న కొడుకును సమీపించి కుక్కసి చూపిస్తూ) ఒరేయ్ మావయ్య వచ్చాడు కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళిచ్చి రారా.

భార్య: ఉండండీ! వాడత్తయ్యతో ఆడుకుంటూంటేనూ.

జి. యల్. యస్. శాస్త్రి

నారయ్య వాగ్ధోరణి గంగాప్రవాహంలో పడిగా, నాజూకుగా నడిచింది.

తక్షణం యింట్లోంచి కాఫీ తెప్పించాడు శివరాం కోసం.

నారయ్య నాటక కార్యక్రమాల్ని గురించి ప్రశ్నించాడు శివరాం.

'ఈశ్వరయ్య మహా దుర్మార్గుడు...... అంత నీచబుద్ధి ఎవరికీ ఉండదనుకోండి. కాస్త సంస్థ బాగుపడుతోందంటే నటకుల్లో ఏవో చీలికలు తెచ్చి డబ్బు తినెయ్యాలని చూస్తాడు. ప్రజాసంస్థల్లో ధనం దోపిడి జరిగితే ఎంతకాలం నిలుస్తాయి?...తాను స్థాపించిన నాటకసంస్థ తన చేతులతోనే భస్మం చేశాడండి.........ఇటువంటివాళ్లను ప్రజాసంస్థల్లో చీడపురుగులుగా గుర్తించి గెంటెయ్యాలి...!" ఆవేశంలో కేకలేశాడు నారయ్య.

కాఫీ తెచ్చిన కుర్రాడు జాలిగా, బుగ్గల మీద కన్నీటి చారలతో, తడిసిన కళ్ళతో దీనంగా భయంగానిలుచున్నాడు. కుర్రాడి వదనం చూడగానే శివరాం ఏదో ఆత్మీయతానుభూతి పొందాడు. శారద వదనంలోని రూపురేఖల లాలిత్యంతో లేత ముఖంతో, చెరిగిన క్రొపుతో జాలి చూపులతో కనిపించాడు.

'నేను వచ్చేటప్పటికి ఏమిటి గందరగోళం జరుగుతోంది......ఎవరినో కొడుతున్నావు!" యథాలాపంగా అడిగాడు శివరాం.

"...ఈకుర్రాడు పనిలోచేరి నాల్గు నెలలయింది...ఇప్పటికీ సరిగా పని నేర్చుకోలేదు...పైగా అన్నీ పాడు చేస్తాడు. అజాగ్రత్తగా మందకొడిగాఉంటాడు...రేడియో ఎత్తి తీసుకురారా అంటే క్రింద పడేశాడు. రేడియో బీటలుపడింది."అంతవరకూకుర్రాడి మీద ఫిర్యాదుచేసి, తాను కుర్రాడిని చావగొట్టిన విషయం మింగేశాడు నారయ్య. శివరాం మాత్రం ఆ విషయం అర్థం చేసుకున్నాడు.

'రేపటినుంచి వీడిని పనిలో మాన్పించేస్తాను. నీ ఎరుకలో ఎవరైనా కుర్రాడు ఉంటే పంపించుదూ!' బ్రతిమాలే ధోరణిలో నవ్వు ముఖం పెట్టాడు.

శివరాం కుర్రాడిని పిలిచాడు.

'నీ పేరు?'

'గోపి!'

'ఎక్కడుంటావు?'

'జై నగరులో.'

'మీ బాబుపేరు.'

'పులిగాడు.'

శివరాంకు గోపిమీద అభిమానం హెచ్చయింది. తన యింటి ఎదురు గుడిసెల్లో ఉండే కుర్రాడినే గుర్తు పట్టలేక పోయి

తిరిగి ఆశ్చర్యముగాపూర్తి స్వస్థత చేకూరుతుంది!




పిల్ ఫర్ - ప్రూఫ్ మూతతోను, క్రొత్త ఎఱ్ఱ లేబిల్ తోను యిప్పుడు సరఫరా చేయబడు చున్నది.

వాటర్ బరీస్ కాంపౌండ్ టానిక్కును ప్రపంచములో ఆరోగ్యమును వాంఛించు పిన్నలు పెద్దలు అందరూకూడా ఆరోగ్యము నిచ్చుటలో సాటిలేనిదని పొరొందుటచే విడువక వాడుచున్నారు.

వాటర్ బరీస్ కాంపౌండ్ లో ముఖ్యమైన పోషక పదార్థములు కలసియుండుటచే సౌఖ్యప్రదమగు జీవితమును ప్రసాదించి మీ కుటుంబమునకు అవుసరమైన అదనపు శక్తిని చేకూర్చును

వాటర్ బరీస్ కాంపౌండ్ ఎడతెగని దగ్గు, పడిశములు, శ్వాసకోశపు రుగ్మతలను నివారించును. వ్యాధినుండి త్వరితముగా కోలుకొనుటకు డాక్టర్లు దీనిని సిఫారసు చేయుచున్నారు.



ఇప్పుడు వాడుకలో లేని ఎఱ్ఱరాపర్

ఆరోగ్యమునకు హితమైన

వాటర్ బరీస్ కాంపౌండ్

వాడుడు

అన్వేషణ

నందుకు కించపడ్డాడు శివరాం. పగలల్లా బయటిపనికిపోతున్న గోపిని ఎక్కువగా శివరాం చూసే అవకాశం కలగలేదు.

'అయితే సుబ్రాడిని ఉద్యోగంలోంచి తీసేస్తున్నావన్నమాట!' నవ్వాడు శివరాం.

'అవును...యింక నేను భరించలేను... రోజుకు వీడివల్ల వంద రూపాయిలు నష్టం!' సాగదీసుకున్నాడు నారయ్య.

'అయితే రేపటినుంచి మాయింటికి వచ్చి పనిచెయ్యి!'

గోపివైపు నవ్వుతూ చూశాడు శివరాం.

'ఆ పెద్ద బంగళాకదండీ!" సుబ్రాడు జాలిగా నవ్వాడు.

నారయ్యకు హృదయంలో శూలం గుచ్చుకున్నట్లయింది. ఇంతవరకు సాదరంగా తన ఫిర్యాదు వింటూన్న శివరాం గోపిమీద జాలి చూపగానే తన్ను నేరస్థుడుగా నిర్ణయించినట్లు బాధపడ్డాడు నారయ్య.

నారయ్య మనోవేదన గమనించి శివరాం నవ్వుతూ నిష్క్రమించాడు.

జ్వరం వచ్చినప్పుడు, కోర్టుకువెళ్లినప్పుడు నిత్య ఆఫీసువ్యవహారాల సమయాల్లోను, తనతో తోడుగా అండగా ఉంటూ పనిచేసే నౌకరును ఒకణ్ణి నియమించుకోవాలనుకున్నాడు శివరాం. వృత్తిలో ఔన్నత్యం పొంది సంపాదన పెరిగాక, ఆసంగతి ఆలోచించుకుందామనుకున్నాడు. గోపిని చూడగానే యీఆలోచన శివరాంలో కదిలి తన వద్ద పనిచెయ్యమని అడిగేశాడు.

రాత్రి విద్యుద్దీపకాంతిలో మేజాబల్లమీద కూర్చుని కాగితాలు వ్రాసుకుంటున్నాడు శివరాం. గుమ్మందగ్గర కూర్చుని నల్లపిల్లి కళ్లు మూస్తూ, తెరుస్తూ, ఆవలిస్తూ ఎవరూ లోపలికిరాకుండా కాపలా కాస్తోంది. ఒక కార్మికునికి కాలుపోయిన సందర్భంలో యజమానులు తక్కువ నష్టపరిహారం ఇచ్చిన విషయాన్ని పరిశీలిస్తున్నాడు శివరాం.

కొంతసేపటికి శివరాం అలసిపోయి బద్ధకంగా ఒళ్లు విరుచుకున్నాడు. పరుపుమీద ఒరిగాడు. నల్లపిల్లి మెల్లిగా మంచంక్రింద ముడుచుకు పండుకుంది. కొట్టుకుంటున్న శివరాం గుండె అనురాగరసంలేక ఎండిపోయి బలహీనమైనట్లనిపించింది.

(ఇంకా వుంది)

★ హరివంశం ★

(30-వ పేజీ తరువాయి)

ఆయన లోకహితార్థం మనోవాక్కాయకర్మలచేత ధర్మాన్ని వహించి, కాష్ఠకుడ్యశిలా సదృశమైన తపం ఆచరించాడు. ఆ తపం వట్టి తపంగా లేదు. ఊర్ధ్వబాహుడై, నిర్నిమేషావలోకనంగా మూడువేల దివ్యసంవత్సరాల కాలంపాటు అనుత్తరమైన తపస్సును అత్రి మహర్షి సాగించాడు. అనుత్తరమైన తపం అంటే సామాన్యమయిన తపం కాదు. ఆ తపంలో తపస్వి పూర్తిగా మౌనం వహించి వుండాలి. సర్వేంద్రియాలను పూర్తిగా నిగ్రహించాలి. ఇట్లా ఇంద్రియాలను ఆయన నిగ్రహిస్తూ వుంటే, పది దిక్కులను వెలిగిస్తూ ఆయన కళ్లవెంట అశ్రువులు స్రవించాయి. ఆ స్రవించిన అశ్రువులు నదిగానో, ఏరుగానో, ప్రవహించలేదు. ప్రోవుకట్టి అమితమైన కాంతితో వెలిగిపోయినాయి. ఆ వెలుగుప్రోవే క్రమంగా సోమాహ్వయమైన గర్భం క్రింద రూపు పొందింది. దిక్కులు ఆ గర్భాన్ని భరించలేక భూమిమీదకు జారవిడిచాయి. బ్రహ్మ ఆ చేతను చూచి సోమాహ్వయమైన గర్భంమీద దయదాల్చినవాడై, దాన్ని పట్టుకొని ఒక రథంమీద పెట్టాడు.

ఆ రథం వేయి తెల్లని గుఱ్ఱాలను పూన్చిన రథం. ఆ రథంలో ఆగర్భం క్రమంగా పిల్లవాడుగా మారింది. ఆ బాలుణ్ణి దేవతలు సోముడన్నారు. అట్లా అని అతణ్ణి నుతించారు. ఆ సోముని కాంతి చల్లనిదై సర్వదిశలను అలరించింది. భృగువు, అంగిరసుడు మొదలైన బ్రహ్మపుత్రులంతా ఆసోముణ్ణి ఋగ్యజుస్సామాలచేత స్తుతించారు. ఆ సోముని తేజంతో జగాలన్నీ ఆప్యాయనం చెందాయి. దిక్కులు ఆ సోమగర్భాన్ని నేలమీదకు విసిరిన సందర్భంలో విరిసిన కాంతిశకలాలన్నీ ఓషధులైనాయి. ఇది చంద్రుని పుట్టుక. ఇక చాలా" అని అడిగింది రోహిణి.

కృష్ణుడు బలరాముడు కథ ఇంకా చెప్పమన్నారు. ఇప్పుడు నీవు చెప్పింది అత్రికథే కాని చంద్రునికథ కాదు; చంద్రునికథ యేమిటో పూర్తి చేయమన్నారు. "చంద్రుడికి ఐశ్వర్యమువం కల్గిందన్నారుగదా! అది ఎట్లా కల్గిందో చెప్పండి" అన్నాడు కృష్ణుడు. "సరే! వినండి చెబుతాను" అంది రోహిణి. చంద్రునికథ చెప్పింది.

"అత్రిమహాముని తపశ్శక్తివల్లకదా చంద్రుడు ఉద్భవిల్లింది! ఆ చంద్రుడుగూడా అట్లాగే—తండ్రికి మల్లేనే—తపస్సు చేశాడు. తొంబదివేల పద్మముల తో రపుసంఖ్యగా ఒప్పునట్టి అబ్దాల కాలం ఆ తపస్సు కొనసాగింది. బ్రహ్మ మనస్సుకు ఆ తపస్సు నచ్చింది. ఆయన వచ్చి చంద్రుణ్ణి సర్వఓషధులకు, అప్పులకు, విప్రులకు అధిపుణ్ణి చేశాడు. పంబిన వేష్కతో అతనికి పట్టంకట్టాడు. అతను సరిగ్గా పుట్టకముందే బ్రహ్మ ఒక రథాన్ని ఇచ్చాడుకదా! ఇప్పుడు చంద్రుడు ఈ వరబలంవల్ల లభించిన సామ్రాజ్యవైభవంతో అత్యుగ్రుడై, ఆ రథం ఎక్కి, మూడుఏడులవారము కాలం పారావార పర్యంతం నిర్వ్యాజకృత్తితో ధాత్రీజైత్రత్వం పొందినవాడై, ఆత్మమహిమతో, రాజతేజంతో, ప్రస్ఫురితసామ్రాజ్యైకపూజ్య స్థితిని పొందగల్గాడు. అతని ఐశ్వర్యాన్ని చూచి ప్రియపడి దక్షుడు ఆ చంద్రుడికి తన కూతుండ్రలో ఇరువదియేడుమందిని, అందకత్తెలను ఇచ్చి కన్యాదాతృత్వఫలాన్ని పొందాడు. వారిని చంద్రుడు పత్నులుగా గ్రహించాడు.

ఇంత రాజ్యము, ఇంత వైభవము, అబ్బినరాజు వూరుకుంటాడా? ఊరుకోడు. కాబటి చంద్రుడు రాజసూయం చేశాడు. అందులో అత్రిహోత; భృగుడు అధ్వర్యుడు; నారదుడు ఉద్గాత; బ్రహ్మ బ్రహ్మ; హరి, నారాయణుడుఅయిన భగవంతుడు సనత్కుమారాది బ్రహ్మర్షులతో సహా సదస్యుడుగా వచ్చాడు. ఆ యజ్ఞంలో చంద్రుడు ఇచ్చిన దక్షిణలను మూడులోకాల వాళ్లు పొగడారు.

ఈ రాజసూయం చేసినందువల్ల చంద్రుడికి ముట్టిన ప్రతిఫలం ఏమిటి? సినీవాలీ, కుహూ, ద్యుతి, తుష్టి, పుష్టి, ప్రభా, వసు, కీర్తి, లక్ష్మి మొదలైన నవశక్తులు అతనికి వశంగతలైనాయి. ఆశక్తులు అతణ్ణి సేవించడానికి వచ్చాయి. యజ్ఞం పూర్తిఅయి, చంద్రుడు సర్వఋషులతోను అవభృథస్నానం చేసి, రాజాధిరాజేంద్రుడై, దశదిశలను తన ప్రభాపటలంచేత నింపివేశాడు. దుష్ప్రాప్యమైన ఐశ్వర్యం ప్రాప్తించినవాడికి ఏమిగతి పడుతుందో చంద్రుడికిగూడా కొంతకాలానికి అదే గతి పట్టింది. అతనిలో మదం హెచ్చింది. వినయం నశించింది. అనయభావంచేత అతనిమతి హానిని పొందింది. ఈ కాలంలోనే చంద్రుడు బృహస్పతిభార్యను అభిసరించడం జరిగింది. అప్పుడు బృహస్పది సర్వదేవతలకు చంద్రుని ఈ అవినయాన్ని గురించి చెప్పుకున్నాడు. వారు మారు ఈ వ్యవహారంతో సంబంధం ఏమిటి అన్నట్లు వూరుకున్నారు. అప్పుడు ఆయన దేవర్షులకు, బ్రహ్మర్షులకు మొరపెట్టుకున్నాడు. చంద్రుడు ఎవరు చెప్పినా వినలేదు. అందువల్ల ఆంగిరసుడైన బృహస్పతికి చంద్రుడిమీద పరమఆగ్రహం కల్గింది. ఆ తర్వాత ఏమైందో ముందే చెప్పాను. ఇక్కడితో చంద్రుడి కథ పూర్తి అయింది. ఇక లేద్దాం—" అంది రోహిణి.

అప్పటికే ప్రొద్దుపోయింది. అందుచేత గోపకులు గోపికలు సరే నంటూ లేచారు. ఇండ్లకు పోయినారు. రామకృష్ణులు మాత్రం—తల్లీ! ఆ పురూరవుడి కథ చెప్పలేదమ్మా?—అన్నారు.

"తండ్రులూ! తర్వాత చెబుతాలెండి రా"అంది రోహిణి. ★



వనితా లోకం



నేటి పెళ్ళి సమస్యలు

★ కుసుమ ★

"ఈ కాలంలో ఆడపిల్లల్ని కనేకంటే గొడ్రాలిగా ఉంటేనే హాయి" అంది పక్కింటి సుభద్ర.

అబ్బా! యీ కట్నాలు యిచ్చి పుచ్చుకోడాలు మరీ వ్యాపారంగా తయారై పోతున్నాయంటే నమ్ము. ఏ పనీ చెప్పకుండా పదహారేళ్ళు సుకుమారంగా పెంచి, "స్కూల్ ఫైనల్" వరకు చదివించి పెళ్లి అయింది అనిపించడానికి మా కారణకు "ఆయిదు వేలు" కట్నంగా పుచ్చుకొన్నాడా "యింజనీరింగ్ ఫైనల్ యియర్" చదువుతున్న అబ్బాయి అంది ఎదురింటి లక్ష్మీకాంతం.

అవున్లు వదినా! మీ అబ్బాయికి కాకినాడలో సంబంధం చూస్తున్నారటగా? ఎంతవరకు వచ్చిందీ?

ఏమిటో "ఆరు వేలు" యిస్తామంటున్నారు, యీ కాస్తా "ఎమ్. బి. బి. ఎస్." అయిపోతే మరి "ప్రాక్టీస్" పెట్టాలా! వద్దా! మరి యీ ఖర్చులన్నీ వాడి తలమీదేగా సంపాదించాలి. అంతే! ఎంత లేదన్నా వాడికో "పదిహేను వేలైనా" యిచ్చే సంబంధమేదైనా దొరికితే ఆ కాస్త ముచ్చటా తీర్చెయ్యాలనిఉంది. అంది కాంతం.

అవునమ్మా అవును..."ఎమ్. బి. బి. ఎస్." అంటే మాటలా! మరీ!

యిలా తయారయ్యాయి మన పెళ్ళి సంబంధాలు.

యింతకూ కట్నాలు ఎవరికి కావాలి? వరునకా? లేక వారి తలిదండ్రులకా? ఈ "కట్నాల పిచ్చి పురాతనం నుండి పాతుకు పోయింది" యీ పెద్దలలోనే. యిది అందరికీ తెలిసిన నగ్న సత్యమే!

వీళ్ళే ఒకవైపు పెద్ద పెద్ద కట్నాలు కొడుకులగురించి అడిగినా, యింకోకవైపు కూతుళ్ళ గురించి అంత పెద్దకట్నాలు యివ్వలేమని ఘోషిస్తూండటంకూడా కద్దు. కొడుకు పెళ్ళిలో సంబరం అయిపోదు. కూతురు పెళ్ళి అంతకన్నా ఎక్కువ ప్రయాసతో గాని నెరవేరదు.

అసలు పెళ్ళి అనేది "వధూవరుల నిండు పురకూ ఎడతెగని క్రొత్త బాంధవ్యాన్ని కలిగించి, అన్యోన్యంగా, ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, విడివడని వాత్సల్యంతో, గృహస్థాశ్రమాన్ని వినూత్న బాటలలో ఆదర్శప్రాయంగా, వారి వారి బాధ్యతలతో నిర్వర్తించవలసిందిగా ఆశీర్వదిస్తూ, సంఘానికో క్రొత్త సంసారాన్ని పరిచయం చేయడానికి" బదులు కట్నాలపేర యీ పెద్దలే అన్యాయాలు చేయడం మిగుల శోచనీయం.

దీనిని బట్టి యీ వివాహాలను కట్నాల వ్యాపారంగా తయారు చేసింది ఎవరా అని ఆలోచిస్తే ఎదురుగా మనకు కనపడేది వీళ్ళే. యీ పెద్దమనుష్యులే! ఈ సంఘనిర్మాతలే! అంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు.

యీ సంఘమే ఎవరైనా అబ్బాయిగాని, అమ్మాయిగాని వారివారి మనస్ఫూర్తిగా ఏదైనా చేస్తే, వాళ్ళ లోటుపాట్లను దిద్ది, కష్టసుఖాలలో సహాయం చేయడానికి బదులు వారినీ పదిమందిలో విమర్శించడం, ఘోరంగా శాసించడం మొదలైనపనులు చేస్తుంది.

పెళ్ళిసమస్యను యింత గడ్డుసమస్యగా మార్చిందీ, "కట్నం" అనేపదాన్ని స్వలాభాపేక్షకోసం సృష్టించుకున్నదీ వీళ్ళే అని ప్రతి ఒక్కరికీ తెలుసు, గనుక యీ పరిస్థితులలో "యువతీ యువకులంతా ముందుకు వచ్చి, జరుగుతున్న అన్యాయాలను వివరించి, సంఘాన్ని ఉద్ధరించి బాధ్యత వహించడం" చాలా అవసరం.

వీటికి తార్కాణంగా మన యిళ్ళలో జరిగే పెళ్లిళ్లలో ఏ ఒక్క "క్లిష్టసంఘటన" గురించైనా దీర్ఘంగా పరిశీలిస్తే యీ అన్యాయాలు మనకే సులువుగా అర్థమవుతాయి.

ఏమండీ: "అబ్బాయి బియ్యే పరీక్ష అయి

సరళ సలహా...

ఈ మధ్యనే వీక్లీలో 'ఇంటికి దీపం ఇల్లాలే' అనే వ్యాసం అంతా చదివే ఉంటారు.

అది చదువుతుంటే నాకు మా నాయనమ్మ, అమ్మమ్మ వాళ్ళదగ్గర్నించీ అంతా జ్ఞాపకం వచ్చారు. అటువంటి వాళ్ళు ఇప్పుడు ఎందరున్నారు? మరెందరు తయారవుతారు?

అసలు ఇంట్లో ఆస్తికదృష్టిని కలిగించేది, పోషిస్తు మనఃప్రవృత్తిని పెంపొందించేది ఇల్లాలేనని రచయిత్రి వ్రాశారు.

అట్టి యిల్లాళ్ళ వారసత్వం మనం నిలబెట్టుకుంటే ఇక యే సిద్ధాంతాలూ మనం వల్లె వేయనక్కరలేదు. మహిళా మండలులే ఇటువంటి మహత్తర కార్యక్రమానికి పూనుకోవడం అత్యవసరం.

పోయిందికదా. వాడికి ఆమూడుముళ్లపడేసే ఆ వచ్చే కట్నంతో అమ్మాయికికూడా వీలైనంత తొందరలో, సులువుగా ఆ కాస్త పెళ్లిముచ్చట తీర్చేయవచ్చు. ఏదైనా మంచి సంబంధముంటే చూడండి. అంటూ అదే పనిగా వేధిస్తుంటారు కొంతమంది అమ్మలు.

సరేగాని యీ విషయంలో అబ్బాయి ఉద్దేశమేమైనా తెలుసుకున్నావా? అని ఏ భర్తయినా వారి శ్రీమతిగారి నడిగితే, పుట్టినప్పటినుంచీ వచ్చేవరకూ అనుమానాలూ, అపశకునాలూ మీరూనూ...ముందునే చెప్పినవని చూడండి. తరువాత విషయాలు నేను పట్టుకుంటాను. అని ముఖం యింత చేసుకుంటుంది.

అబ్బాయి వచ్చేక చూడు నాయనా! పిల్ల పెద్దదై రెండేళ్లనుంచీ యింటో కూర్చుంది. ఎన్నాళ్ళిలా ఉంచుకుంటాం? ఏదో మంచి సంబంధం ఒకటి చూచి నాలుగక్షతలు దాని తలలో వేసేస్తే ఆ కాస్త భారం తగ్గి నాగుండె తేలికవుతుంది అని తల్లిగారు మెల్లగా ఉపదేశిస్తారు.

అయితే ఆలస్యమెందుకూ? అనే సమాధానమొచ్చేలోగానే మళ్లా అందుకుంటుంది. ఏదో కట్నం రూపేణా కనీసం "ఏడెనిమిది వేలైనా" నీతలమీదొస్తే ఆ కాస్తా కార్యం లక్షణంగా జరిపిస్తానంటూ, యిష్టం లేకపోయినా పెళ్లికి ఒప్పిస్తుందా మహాలక్ష్మి అతివినయంగా.


గుమాస్తాగిరీకి కూడా పనికిరాని విధవ విద్యకి అంత విలువ ఎవరు కడతాడమ్మా అని ఎవరైనా తెలివిగా ప్రశ్నిస్తే మా సాంప్రదాయమేమిటి? మా పెద్దలూ, వారి పెద్దలూ ఎంత గౌరవంగా, ఎలా బ్రతికేరూ! అటువంటి సాంప్రదాయమైన మావంటివారి సంబంధం చేసుకోవాలంటే మాత్రం ఎలా సాధ్యమవుతుంది? అని మీదు మిక్కిలి ఏమాత్రం సంకోచించకుండా గర్వంగా. అరవడం మొదలెడ్తారు.

యిటువంటి పెళ్లిళ్ళెన్నో యెంత అభాసుగా జరుగుతున్నాయో వర్ణనాతీతం.

"లోకజ్ఞానం కలిగి, సంసారం సాఫీగా చక్కబెట్టుకోగలిగే, చక్కని యువతి కాంక్షిస్తాడు యువకుడు. "మానసికంగానూ, భౌతికంగానూ మనస్సునూ, శరీరాన్నీ సహితం అతనికి సంపూర్ణంగ అర్పించి, దాని వలన సత్సంతానమూ, కుటుంబ గౌరవమూ, సంఘంలో విలువా జీవితంలో ఉత్తమ స్థానాన్నీ, యిల్లాలిగా నిర్వర్తించవలసిన బాధ్యతలు నిరాఘాటంగా. ఆదర్శప్రాయంగా తనచే చేయించుకోగలిగే "సహవాసిని" మనస్ఫూర్తిగా కోరుకుంటుంది. వీటికి ప్రతిఫలంగా" సాంప్రదాయం గౌరవాలపేర, రూపవతి, సుగుణవతుల సహితం గర్హించి, కట్నాల ముసుగు తెరలతో మచ్చలను సహితం కప్పుకోగలిగే సంబంధాలకోసం ఉవ్విళ్లూరుతుంటారు చాలామంది పెద్దవాళ్లు.

ఎప్పుడూ ఇంతే—19

శంకర్.




అమ్మాయి, అబ్బాయికి ఎంత బాగా నచ్చినా కట్నాల విషయంలో కించిత్తు లోపం కనిపిస్తే పెండ్లికొడుకు అభాంఛవార్కి నీళ్ళు కార్చాల్సి ఉంటుంది.

ఒకవేళ తలిదండ్రుల నెదిరించి ఏమైనా అతడు సాహసిస్తే, పెద్దవాళ్లకోవకు చెందిన యావన్మంది మహానుభావులూ, వారి, వారి శ్రీమతులతో సహా, అతని అన్యోన్య సంసారం మీద "విశ్వాసరాహిత్య తీర్మానాన్ని" ఏకగ్రీవంగా ప్రయోగిస్తారు. దీనిపై "వీటో" ప్రయోగించగలిగే సామర్థ్యం ఆ చిన్నవాళ్ళకు లేదు, ఉండదు. అమ్మలక్కలు దెప్పే మాటలకూ, పెద్దవాళ్ళ నెదిరించి చేసిన యీ సాహసానికి ప్రతిచిహ్నంగా వారేర్పరచిన "వలి"కి తలలొగ్గాల్సి ఉంటుంది.

పరిస్థితులనుకూలించి, అంతకట్నం యిచ్చుకోగలిగిన జవ్వని తటస్థిస్తే ఆమె "కురూపి" అయినా కావచ్చు. పెండ్లికొడుకు అంత యిష్టం లేకపోయినా, చెల్లెలి జీవితం కోసం, ఏదో పెద్ద త్యాగం చేసినట్టు గొప్పింటి అమ్మాయికదా అని ఒక విధమైన సంతృప్తితో "హాలీవుడ్ సినీస్టారులా" ఒక పోజు పెటవచ్చు. అయినా అంతటితో యీ సమస్య తీరిపోదు.

పెద్దింటి ఆడపడుచును కోడలిగా స్వీకరించగలిగేనన్న గర్వంతో మిడిసిపోతూన్న ఆ అత్తగారికీ, కోడలిగారికీ ఏమైనా మనస్పర్థలు వస్తే! యిక చూడండి? ఆ సంసారం! పిచ్చాసుపత్రిలోని "రోగుల" మాదిరి "ఎవరికి వారే యమునాతీరే" మాదిరి ఒకరి అవసరం యింకొకరికి లేనట్టే సంచరిస్తుంటారు. ఆ అమ్మాయి యింకొద్దిగా గడుసుదైతే అత్తవారిని సునాయాసంగా చులకన చేస్తూ కన్నవారిని యిట్టే పొగడేస్తుంటుంది. భర్త వారించ ప్రయత్నిస్తే పుట్టింటికి పోతానంటుంది, లేదా ఆ యింటిని అవలీలగా రణరంగంగా మార్చేస్తుంది.

యిప్పుడా కాస్తా పెళ్ళిసంబరంపోయి యింత గొప్ప సంబంధం మాకే తటస్థించాలా అనే పెండ్లికొడుకు తలిదండ్రులూ, ఎందుకీ పెళ్లి చేసుకున్నానా అని అబ్బాయిగారు వాపోతుంటారు.



ఎంబ్రాయిడరీ డిజైనులు

మొదటి డిజైను పిల్లల పరికిణీలకి, చోళీ చేతులకూ చాలా బాగుంటుంది. రెండవ చిత్రంలోగల డిజైను కిటికీ కర్టెనులకీ, కుర్చీ కవర్లకీ, టీపాయ్ క్లాత్స్‌కీ బాగుంటుంది.

—కవుతా ప్రియంవద,
విజయవాడ.



మేలుకొలుపులు

క్రేశవ యని నిన్ను వాసిగ భక్తులు వర్ణింపుచున్నారు మేలుకో, వాసవ వందిత వసుదేవ నందన వైకుంఠవాసుడ మేలుకో। కృష్ణా మేలుకో।

3. విష్ణురూపము దాల్చి విభవాము ధరియించి విశ్వస్వరూపుడ మేలుకో। దుష్టసంహారక దురితము లెడబాపు సృష్టి సంరక్షక మేలుకో। కృష్ణా మేలుకో।

4. మధుసూదన నీవు మగువలతో గూడి మరచి నిద్రించేవు మేలుకో - ఉదయార్క బింబము ఉదయించు వేళాయె వనరుహాలోచన మేలుకో-

5. శ్రీధరా గోవిందా రాధా మనోహర రుక్మిణీలోలుడ మేలుకో। రాధావధూమణి రాజిల్ల నవ్వంగి బాలరూపగోపాల మేలుకో। కృష్ణా మేలుకో।

6. తెల్లవారవచ్చె దిక్కులు తెలుపాయె వల్లవి నాసామి మేలుకో। వేళాయె గోవులు మందకు పోవలె గోపాల బాలుడ మేలుకో। కృష్ణా మేలుకో।

7. సుందర రూపుడ చుక్కల రాయుడ మన్మథాకారుడ మేలుకో। వగలేని సీతమ్మవచ్చి కాచున్నది మేలుకో। కృష్ణా మేలుకో వయ్యా। వెంకటరమణుడ మేలుకో।

ఎం. ఆర్. సీతమ్మ

నేటి పెళ్లిసమస్యలు

పెళ్ళాం మాటలువింటే కనిపెంచిన తల్లిదండ్రులకు దూరం కావాలి. తల్లిదండ్రులపై అభిమానం కనబరిస్తే సంసారం సుఖంగా జరగదు. ఇన్నీ సక్రమంగా జరగాలంటే తూకు మించని సంబంధమైతేనే వీలుపడుతుంది.

ఒక్క కొడుకు పెళ్ళితోనే ఇంత లోకజ్ఞానం సంపాదించి కూడా కూతురు విషయంలో ఆఫీసరు అల్లుళ్ళే కావాలంటారు.

మరి! ఆఫీసరంటే మాటలా? తక్కువలో తక్కువ "తొమ్మిది, పదివేలకు తక్కువ అడగరు. (వారి తల్లిదండ్రులు) ఏదో విధంగా తనవాళ్ళనందరినీ రాచి, రంపాన బెట్టి ఆ డబ్బు కట్నంగా ముడుపు చెల్లించి కూతురు పెళ్ళి అయిందనిపిస్తుందా మహాసాధ్వి. ఆ మూడు ముళ్ళు పడిన మరుక్షణంనుంచి మా యింటి కొస్తే ఏం తెస్తారు. మీ యింటికొస్తే ఏం యిస్తారు" అన్నట్టు సంచరిస్తుంటారా అల్లుడుగారు.

ఈవిషయంపై చాలా లోతుగా పోయి ఆలోచిస్తే, ఎదురుగా మనకు ప్రత్యక్షమయ్యేది మన పెద్దలలో కూడుకున్న అమిత కట్నాలతృష్ణ. దీనివలన బాగుపడేది వాళ్ళే. ఆ సొమ్ము వరుడికిగాని, అతని సంసారానికిగాని ఏమాత్రం సహాయకారి కాజాలదు.

పెండ్లికిముందు యిటు అబ్బాయికీ, అటు అమ్మాయికీ దీనిపై భవిష్యత్తులో కలుగబోయే పరిణామాలపై, బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చేందుకు కావలసినంత ఎక్కువ వ్యవధి యివ్వాలి. వీరి అభిప్రాయాలపైనే తుదినిర్ణయం చేయటం సబబు.

అమ్మాయి నచ్చకపోతే నచ్చలేదని చెప్పగలిగే స్వాతంత్ర్యము అబ్బాయికి ఉన్నట్లే, వధువుకూడా ఏదైనా సంబంధం నచ్చకపోతే యిష్టంలేదని చెప్పగలిగే హక్కు ఆమెకూ ఎంతైనా ఉంది. అది వారి జన్మహక్కు. ఈపరిస్థితులలో "యిది కాదు అది" అని చెప్పే హక్కు యింకొకరికి లేదు.

తల్లిదండ్రులకు యిష్టంగ ఉందని ఆ నాగరికులతో సాంగత్యాన్ని కష్టపడి, తరువాత సంసారాన్ని సంతోషదాయకంగా వెళ్ళబుచ్చడానికి బదులు, "తుఫానుతో అల్లకల్లోలమైన సాగరాన్ని సృష్టించుకోవడం అనాగరికత."

వివాహానికి ముందే కాబోయే పరిణామాలపై చాలా దూరం ఆలోచించాల్సి ఉంటుంది. యీ ప్రత్యేకవిషయంలో ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా యువకులంతా ముందుకు రావడం యీరోజులలో చాలా అవసరం. ఒకసారి ఏదో ఒకటి నిర్ణయించుకొని ఆ నీతికి కట్టుబడి ఉండటం గూర్చి స్త్రీలందరూ ముఖ్యంగా తెలుసుకోవాలి." వ్యర్థపు ఆశలకూ, తెలివితక్కువ ఆలోచనలకూ, ఉద్రేకపు మాటలకూ లొంగి ఆత్మవిశ్వాసాన్నీ గౌరవాన్నీ

అనూరాధ డైరీ

'కాలం దైవస్వరూప' మన్నాడు వెనకంటికి మాఅమ్మనుగన్న తాతయ్య. నిజమేననుకున్నాను! కాని రానురాను పాతకాలం రాతిశిలా తయారవుతోంది. నాబోటిదాన్ని చూసి వెకిలిగా నవ్వుతోంది. కొన్నప్పుడు జడిపిస్తోంది.

నేను వాళ్ళపై వేసుకుంటున్నానంటూ ఆడిపోసుకునే వదినగారికి నైలాన్ రవికలంటే మహా మోజు. ఈడొచ్చిన పిల్లలయితే అవి తొడుక్కొని బయటికి పోకూడదటగాని, పెద్దవాళ్ళకు ఆ పట్టింపులేం లేవట! ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా ఆవిడ పిచ్చిగాని! ఆ మాట అంటే ఆవిడ వింటుందా నా పిచ్చిగాని!

కానీ ఈ కాలంలో ఆడపిల్లల సంగతి చూస్తుంటే అంతకంతకే అరికాలినుంచి నెత్తికెక్కుతోంది — నామటుకు నాకు. నేనూ ఈకాలపు దాన్నే! ఇష్టాయిష్టాల నాటిదాన్ని కాను. అందుకే బయటకనలేక లోపలయినా ఉన్నదున్నట్టు ఒప్పేసుకుంటున్నా ... బయటెప్పుడయినా ఈ ప్రసక్తి వస్తే తప్పుకుంటున్నా.

'నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు' అనటం ఆ మహాకవి కవితలో చెల్లితే చెల్లిందేమోగాని, పెళ్ళి కావలసిన ఈకాలం పిల్లలకెలా చెల్లుతుంది? అలా చెల్లనప్పుడు ఇలా హాస్యాస్పదం దేనికి?

ఆర్నెల్లు కలిసి ఉంటే వారు వీరౌతారంటారు మనవాళ్ళు. ఈ కలిసి చదివే చదువుల్లో ఆడపిల్లల గుణాలన్నీ అబ్బాయిలకీ అబ్బాయిల అల్లరి ఆడపిల్లలకీ సంక్రమిస్తోంది. అబ్బాయిలు వంటినిండా బట్టలు కడుతున్నారు — ఈరోజుల్లో — ఆడపిల్లలూ కడుతున్నారు. అయితే వాటికి కట్టిన అందం ఉండి నాటటం లేదంతే. ఏం చేస్తాం? అది వాటి లోపం!

వెనకటికి విద్రోహులు కౌరవులు ఈ నైలాన్‌లే సంపాదించి ఉంటే ద్రౌపది వస్త్రాపహరణం వల్ల ప్రాణాల మీదికి తెచ్చుకునే వాళ్ళే కారు.

కుమారీ శతకంలో చెప్పినట్లు నడుచుకోవాలని మా బామ్మ చెప్పేది: నేను నడుచుకున్నానా...? రాను రాను నా వ్రాత తొట్టిస్నానంలా తయారవుతున్నది. ఏం చేయను. ఉబుసుపోక...

మా వేలువిడిచిన మేనత్తగారి పెంపుడుకొడుకు చెప్పినమాట వినడని వాడివన్నీ చిత్రకథలుగా చెప్పుకునే వాళ్ళు మొన్నటిదాకా. ఏ మాట కామాట చెప్పుకోవాలి. మా వరస మేనత్త ఎన్నడూ వాణ్ణి పల్లెత్తుమాటే అనలేదు. కన్నకొడుకులాగే చూసుకున్నది. వాడూ తల్లిని దైవంలా పూజిస్తాడు. ఎన్ని లోపాలు వాడుచేసినా, అవి కనుగొనినా ఆ ఆనందం ఆ అపేక్ష ఎవరికుంటుంది. నేడు లోకం ఇది వేలెట్టి చూపనిదెవర్ని? అలాగే ఆవిడ కొడుకూ కోడళ్ళమధ్య తంపులు పెట్టింది.

లక్ష చెప్పనీ — అంతా మన మనస్సులోనే ఉంది. ఇదేనా నమ్మకం. అసలు నిజం కూడా అంతే. లోకం యెంత విశాలమైందైనా అది ఉండేది చాలా యిరుకుచోట్లలో! ఇక్కడే వచ్చింది పెద్దచిక్కు!

అన్యోన్యంగా కలిసిపోయిన భార్యాభర్తలమధ్య, అన్నాతమ్ముల మధ్య, అత్తాకోడళ్ళ, తండ్రీకొడుకుల, గురుశిష్యుల మిత్రుల మధ్య పెనుభూతంలా తయారవుతుంది పాడులోకం. ఇంతింత కళ్ళనుకుని చాపల్యంతో సందులు వెతికి సందులు వెతికి ఎడం లేనిచోట ఎడం చేసుకుని మరీ తిష్ట వేస్తుంది.

న్యాయాన్యాయాలకు నిష్పాక్షిక సాక్షిగా లోకం ఉంటుందని మన పెద్దవాళ్ళు వెనకెప్పుడో అంటే అన్నారు. భార్యాభర్తలమధ్య, అన్నాదమ్ముల మధ్య న్యాయాన్యాయాలు విచారించమని లోకాన్ని కూర్చోబెట్టలేదు. ఈ లోకానికి చెవులుంటే కళ్ళూ, కళ్ళుంటే చెవులూ ఉండవు. న్యాయం అంటూ అది ఎన్నో వలంబకూ బ్రతకటానికి వీల్లేని సూత్రాల 'పరకా' చెప్పుకుపోతుంది.

నేటి పెళ్లిసమస్యలు

వదలుకొని భర్తను, భరించి వివాహగించుకోవ
టం నీచం. భారత సాంప్రదాయానికే విరు
ద్ధం. సీతాదేవికి పూజ్యుని మచ్చ, సావిత్రి, అన
సూయ వంటి మహా పతివ్రతల, పాతివ్రత్యా
నికే తీరని కళంకం' అన్నింటినీ మించి, ఆ
వ్యక్తికి "సంఘంలో విలువా, నీడా" కూడా
ఉండవు.

పెద్దలు చేసే ప్రతి నిర్ణయమూ, వధూ
వరుల తుది నిర్ణయాలపై ఆధారపడి చేయడం
చాలా మంచిది. అలా చేస్తే వధూవరులకూ,
కుటుంబానికి ఒక విశదమైన సుహృద్భావ సం
బంధ మేర్పడగలదు.

ఇంతకూ మనమంతా ముఖ్యంగా తెలుసు
కోవలసింది కట్నపు లేక వరుడు గార్ల తలి
దండ్రులు, మధ్యవర్తుల నిర్ణయించిన కట్నాల
చాలాం పూర్తిగా తగ్గే వరకూ "లేక"



"ఏది అందం?" అనే ప్రశ్నకు జవాబు చెప్పాలంటే "ఇది" అని ఇదమిద్ధంగా చెప్పడం కష్టం. అందాన్ని ఆస్వాదించే వ్యక్తిని బట్టి అందం తాలూకు అర్థాలు మారుతూ వుంటాయి అని మాత్రం నిశ్చయంగా చెప్పవచ్చు. "అందం" అనగానే సాధారణంగా శారీరకమైన అంగసౌష్ఠవంగా అంతా భావిస్తారు. కాని తగినంత సంస్కృతి, హృదయ సౌశీల్యంగల వ్యక్తి అనేక రూపాలలో అందాన్ని ఆస్వాదించగలడు. శారీరకమయిన అందంలో కూడా అంగసౌష్ఠవమే కాక, నడకలో ఒక అందం, మాటలాడినప్పుడు పెదవుల కదలికలో ఒక అందం, చూపులో ఒక అందం, కూర్చునే తీరులో ఒక అందం, మనం చూడగలుగుతాం. ఇది అందాన్ని ఆస్వాదించడంలో అడుగు మాత్రం అని అనుకోవచ్చు. కానీ, ఇంకా పైపై స్థాయిలు ఉన్నాయి. మాటల తీరులో ఒక అందం వుంది. మాటలాడుతూ మనుషుల్ని ఆకర్షించే శక్తి కొందరికి వుంటుంది. అలాటివారు మాట్లాడుతూ వుంటే ఒక విధమయిన తన్మయత్వానికి లోనయి వారిలో ఒక అందాన్ని చూడగలుగుతాము. ఇదికాక వారికి వుండే నమ్రతలో కూడా మనం అందం చూడగలుగుతాము. ఇలాటి అందాన్ని అనుభవించినా కాని తెలుసుకోలేము. ఒక అబ్బాయి ఒక అమ్మాయిని చూచి చాలా మోహపడ్డాడు. ఎంతో అందాన్ని ఆమెలో చూడగలిగాడు అతడు—అతనికి డబ్బు, మంచి సంస్కృతి కూడా వున్నాయి. ఒకనాడు ఆ అమ్మాయి అతనితో "డబ్బులేని మీలాంటి వ్యక్తిని చూస్తే నాకు అసహ్యం" అందిట. "ఆ మాట విన్నదగ్గరనుంచీ ఆమెలో విశిష్టమయిన అందం నేను చూడలేకపోయాను" అన్నాడు అతడు అతని మిత్రుడితో. ఇది నమ్రతలో చూడగలిగే అందానికి సంబంధించిన విషయం. కొన్ని భావాలకు సంబంధించిన అందంకూడా వుంటుంది. అనేక విషయాలపై కొందరు వెలిబుచ్చే భావాలు మనకి అందం ఆనందం కలుగచేస్తాయి. ఒక అమ్మాయి ఒక అబ్బాయితో అందిట "అద్దంలో కనిపెట్టే అందం కన్నా, హృదయంతో చూడగలిగే అందమే నాకు ఆనందాన్ని ఇస్తుంది". ఆ అబ్బాయి తరువాత ఆ అమ్మాయిని వివాహమాడి జీవితాంతంవరకూ అతని హృదయాన్ని ఆమెకు అర్పించాడుట! హృదయం ఆస్వాదించే అందానికి వుండే శాశ్వతత్వం కళ్లు ఆస్వాదించే అందానికి వుండదని ఒక విజ్ఞాని అన్నమాటకు ఇది నిదర్శనం అనిపిస్తూ వుంటుంది.

ఏది అందం?

శారీరకమయిన అందం ఏకొంచెం లేని స్త్రీపురుషులు ఒకరికి ఒకరూ ఆకర్షించబడి వివాహం చేసుకోడం, జీవితంలోని మాధుర్యాన్ని జీవిత పర్యంతం ఆస్వాదించడం చాలాచోట్ల మనం చూడగలుగుతాము. అలాటి వార్ని ఆకర్షించే అందం హృదయానందం అని మనకి తెలుస్తుంది. కనుక తగినంత సంస్కృతి, సంస్కారం మనలో పెంపొందిననాడు అనేక రూపాలలో అందాన్ని ఆస్వాదించగలం.

శారీరకమయిన అందంలేని స్త్రీలు బాహ్యాడంబరమయిన అలంకారాలతో అందాన్ని చేకూర్చుకోడానికి ప్రయత్నం చేసేకన్నా, ఉన్నత స్థాయిలలో వుండే అందాన్ని సమకూర్చుకోడం కొరకు కృషి చేయడం సమంజసం. ఎదటివారి హృదయాన్ని స్పందింపచేసే అందం పెంపొందించుకోడంవలన వారికీ, వారిని పొందిన పురుషునికీ జీవిత పర్యంతం అందం, ఆనందం సమృద్ధిగా వుంటుంది. ★

"లలిత"

యువతీ యువకులు వారికి వారే ఏదో ఒక నిర్ణయానికి వచ్చి వివాహ ప్రకారంగా ఇతర మధ్యవర్తుల ఆస్కారం లేకుండా ఇలా సమస్యను చక్కబెట్టుకోగలిగే మనో ధైర్యం వారిలో ఉత్పత్తి అయేవరకూ..." "వనితా లోకం" లో పెద్ద, పెద్ద శీర్షికలు ప్రచురించినా, ప్రఖ్యాతమైన సభలలో గంటల కొద్దీ, గంటాపథంగా వర్ణించినా కట్నాల విషయాలపై యువతీ యువకులు ఒకరినొకరు ఎంతగా విమర్శించుకున్నా ఫలితంశూన్యం. ★

★ సుందరీ - సుబ్బారావు... ★

(23 వ పేజీ తరువాయి)

ఈ అదృష్టం ఎక్కడ రాసిపెట్టివుంది? భగవలీల అంటే ఇదికదా. మనస్సులోనే భగవంతుడికి వినమ్రుడై ప్రణామమాచరించాడు'

'హలో—సుబ్బారావు' సరదాగా నవ్వుతూ చెయ్యూపింది సుమిత్ర. ఆ రెండుమూడు వారాలకే కొత్తగా మరింత అందంగా కనపడింది తలంటుకొన్న ఆమె శిరోజాలను కులుకుగా పేర్చి కట్టిన గులాబి రంగు రిబ్బను ఆ చిరంగు మెడమీద పడి ముద్దు వస్తోంది.

'సుమిత్రా' అన్నాడు సుబ్బారావు.

గబగబా ముందుకువచ్చి సుమిత్ర ఎంతో ఆప్యాయంగా కరచాలనం చేసింది.

'అరె! బుల్ బుల్ కూడా తీసుకు వచ్చావే—' నవ్వింది.

'నీకు పాడి వినిపించాలిగా.'

'అవును—అప్పుడే మరి సాధన చేశావా.'

'నాకిదివరకు వాయించడం వచ్చును.'

హాల్లో సోఫాలో కూర్చున్నారు.

'ఏమిటి మన ఊరు విశేషాలు.' అంది సుమిత్ర.

'ఏముంది. నాకేం తోచలేదు. స్కూలుకి కూడా సెలవు పెట్టానుగా.'

'బెంగుళూరులో నేనూ మా బావా కారులో ఊ...తిరగడమే. నేను స్తమానూ నీ కబుర్లు చెపుతూంటే 'ఎవరాయన' అనే వాడు. నా బెస్ట్ ఫ్రెండు అనేదాన్ని.'

'మీ బావని కూడా తీసుకురాక పోయ్యావా.' అన్నాడు స్పోర్టింగ్ గా సుబ్బారావు.

అతనితో సుమిత్ర చటుక్కున సిగ్గు పడింది. ఒక్క సెకనులో నవ్వుతూ అంది. 'మా బావా, అత్తా అందరూ నాతో వచ్చారుగా. రా, నిన్ను పరిచయం చేస్తాను.' అంటూ సుమిత్ర, మొదట సుబ్బారావుకి పరిచయం కలిగించిన పడక గదిలోకి తీసుకువెళ్ళింది. ఇదివరకు సుమిత్ర పడుకున్న మంచంమీద వెల్వెట్ దిండ్లు ఆనుకుని ఒక యిరవై ఎనిమిది సంవత్సరాల యువకుడు సిగరెట్ పొగ తాపీగా వదులుతూ పడుకున్నాడు.

చామన ఛాయగా, బలంగా ఉన్నాడు. కళ్ళు చిన్నవి. జుట్టు పల్చగా నొసలదగ్గర. కళ్ళకి జోడు. మాంచి ఠీవిగా మాత్రం ఉన్నాడు.

'బావా. ఇతనే నేను చెప్పిన సుబ్బారావు!

కరచాలనం, కుశల ప్రశ్నలూ అయాక తీరిగ్గా కూర్చున్నారు.

సుబ్బారావు నిటూర్చాడు—హమ్మయ్య అని.

ఎందుకు?

అతను తనంత అందగాడు కానందుకు. ఇంక ఫీల్డుమీద శత్రువులు లేరు తనకి! లోపల ఎక్కడో భయంభయంగా దాక్కున్న ఆ సంకోచం కాస్తా తొలగిపోయింది.

అతనేవో ఏవో కబుర్లు అమెరికాని గురించి, ఫ్రాన్సునిగురించి చెప్పాడు.

'చాలా మంచివాడు. నిగర్వి' అనుకున్నాడు సుబ్బారావు.

'మీరు బుల్ బుల్ మీద వాయిస్తానని మాటిచ్చారుటగా సుమిత్రకి. మరి వాయించండి.

ఆ ఆనందంలో నేనూ కొంత పాలు పంచుకుంటాను.'

'ఇప్పుడెందుకులెండి.' సిగ్గుపడ్డాడు సుబ్బారావు.

'ఊహు పాడాలి సుబ్బారావు' అడిగింది సుమిత్ర ఆప్యాయంగా. ఆగొంతు, ఆ చూపు, ఆతిథ్యాదరం—వాటికోసమే బతికాను అనుకున్నాడు సుబ్బారావు. బుల్‌బుల్ మీటుతూ పాడాడు.

చిరుచీకటి గదినిండా వ్యాపిస్తూండడం ఎవరూ గమనించలేదు. అతని పాటలోని భావమూ, మధురిమా ఆమని మూపులో శ్రోతలిద్దర్నీ అవ్యక్తానుభూతులతో నింపివేశాయి.

కాస్సేపటికి రాఘవరావు-సుమిత్ర బావ నవ్వుతూ అన్నాడు.

'లైటు వేయడంకూడా మరిచిపోయావు సుమిత్రా.'

'అరె! సుబ్బారావు పాడితే నే నేదోలా అయిపోతాను.' అంటూ సుమిత్ర లేచి లైట్లు ఆన్ చేసింది.

'మీ స్నేహాన్ని ఎప్పుడూ కోరుతాను. మీ పరిచయం కలగడం నా అదృష్టం' అన్నాడు రాఘవరావు సుబ్బారావుతో.

'ఎంత మాట'

'ఇంకా యీ పూళ్ళో నెల్లాళ్ళ వరకూ ఉండాలి కదా. మీరు రోజూ వస్తూ పోతూండాలి. ఏమంటావు సుమిత్రా' అంటూ సుమిత్రవైపు చూశాడు రాఘవరావు.

'అవును తప్పకుండా' అంది సుమిత్ర.

రాఘవరావు మంచందిగి సుబ్బారావుతో కరచాలనంచేసి, 'మామ గారితో మాట్లాడవల్సిన పని ఉంది. ఎక్స్యూజ్ మీ. సుమిత్రా నీచేత్తో నువ్వే సుబ్బారావు గారికి శుభలేఖ ఇయ్యి. ఇంకా కొన్ని శుభలేఖలు ఆయనచేత టీచర్లకవాళ్ళకి పంపిస్తానన్నావుగా' అంటూ అద్దం ముందు నిల్చుని తల దువ్వుకుంటున్నాడు.

సుమిత్ర కొంచెం సిగ్గుతో కొంచెం నవ్వుతూ 'అవును తీసుకువస్తా.' అంటూ లోపలికివెళ్ళి ఒనిముషంలో ఒకకట్టని తీసుకువచ్చి సుబ్బారావు చేతిలో పెట్టింది.

శుభలేఖని చూసిన సుబ్బారావుకి కళ్ళు చీకట్లు కమ్మాయి. ఎవరో నెత్తిమీదనుంచి ఒక పెద్దమేకుని గుండెలదాకా కొట్టినట్టయింది. అతని కడుపుని చీల్చి పేగుల్ని యివతలకిలాగి తెంపేస్తోన్నట్టు అనిపించింది. చావుకన్న భయంకరమైన అనుభవం అతనికి హఠాత్తుగా కలిగింది. పిడుగుపడినవాడిలాగా నిశ్చేష్టుడై నోటమాటలేక అలా ఉండిపోయాడు.

'అదేం సుబ్బారావ్, ఈమాత్రం సహాయం చెయ్యలేవా. చూడు నీ మేరేజ్‌కి నేను ఎంత ఏక్టివ్‌గా ఉంటానో' అంది నవ్వుతూ సుమిత్ర.

'వస్తానండీ గుడ్‌నైట్' అంటూ తల దువ్వుకోవడం పూర్తి అయిన రాఘవరావు గదిలోంచి వెళ్ళిపోయాడు.

'అరె! అలా తెల్లబోయి నుంచుంటావేం! ఇంకా కంగ్రాచ్యులేషన్సు చెప్తావనుకుంటున్నాను.' అంది ఆశ్చర్యంతో సుమిత్ర.

నీటిలోని ప్రతిబింబం లాగా సుమిత్ర రూపం కళ్ళఎదుట చెదిరిపోతోంది. చుట్టు ఉన్న గోడలు కరిగి కూలిపోతున్నాయి. చర్మరంధ్రాలలోంచి రక్తం బయటికి చిమ్ముతోంది. కాస్సేపటికి కుర్చీలో కూలబడి 'ఎంతపని చేశావ్ సుమిత్రా' అన్నాడు బొంగురుగా ఏడుపుగా.

'ఏం—ముందుగా నీకు చెప్పలేదనా కోపం సుబ్బారావూ? నన్ను క్షమించు' జాలిగా తీయగా అడిగింది సుమిత్ర.

'కాదు, నిన్ను నేను ప్రేమించాను. నన్ను పెళ్ళి చేసుకుంటా వనుకున్నాను'— అన్నాడు సుబ్బారావు. ఎలా అన్నాడో తనకే తెలియదు.

'నిన్నా!' ఈసారి సుమిత్ర ఆశ్చర్యంతో స్తంభించిపోయింది. ఆమె కొక్కసారి పరిస్థితి అంతా అవగాహన అయింది. కంగారుపడింది. కాని ఆడవాళ్ళకుండే ఒకగొప్ప సౌలభ్యంతో మామూలు మనిషై, సాదాగా నవ్వుతూ యిలా అంది. 'సెకండరీగ్రేడు మేష్టరువి సుబ్బారావ్. నీకిచ్చి నాన్న ఎలా పెళ్ళి చేస్తాడనుకున్నావ్.'

'నిన్ను నేనెలా పెళ్ళిచేసుకుంటాను'— అని అంటే ఆమె స్త్రీలకి ప్రతినిధి కాకపోను. అక్కడే ఆమె చాతుర్యం ఉంది. ప్రయత్నపూర్వకంగా అలాగ ఆమె అనలేదు. అలాగ తండ్రిని అడ్డంపెట్టి మాట్లాడాలనే ఔచిత్యం ఆమెకి సహజంగానే అలవడింది.

'సుబ్బారావ్.'

....

'నువ్వంటే నాకు ఎంత స్నేహభావం! ఈ స్నేహమూ ఈ అనురాగమూ ఏమీ కాదా! కోపమా సుబ్బారావ్. నా మేలుని, అభివృద్ధిని కోరేవాడివి కదా. ఏది ఒట్టు వెయ్యి మన మైత్రికి ఏ అంతరాయమూ కలగదనీ.'—

కళ్ళలోకి చూస్తూ అనునయంగా అడిగింది సుమిత్ర.

ఒటు వేశాడు సుబ్బారావు, తనకి తెలీకుండానే.

'ఈ శుభలేఖలు మన వాళ్ళకి యిచ్చివేస్తావుకదూ. రేపు సాయంత్రం స్కూలు వదలగానే వచ్చెయ్యాలి సుమీ. నేనూ బావా నీకోసం కనిపెట్టుకుంటాం. అదుగో నాన్న పిలుస్తున్నాడు. వస్తా-ఏం, వెళ్ళిరా సుబ్బారావ్.'

తల ఊపాడు సుబ్బారావ్.

'అమాయకుడివి సుబ్బారావ్' అని అతని భుజంమీద చెయ్యవేసి వెళ్ళిపోయింది సుమిత్ర.

ఒక చేతో శుభలేఖల కట్టతో, ఒక చేత్తో గుండెల్ని పట్టుకుని మతిలేనివాడిలాగా గదిలోంచి హాలులోకీ, హాలులోంచి వీధిలోకి వచ్చాడు సుబ్బారావు. గోపీ 'మాష్టారూ' అని వేసిన కేక అతనికి వినపడలేదు. అప్పటికే బాగా చీకటిపడింది. నల్లని తారురోడ్డు మీద విద్యుద్దీపాలకాంతిలో మగతగా నడుస్తున్నాడు సుబ్బారావు. ఎక్కడికి వెళ్తున్నాడో అతనికి తెలియదు, ఏవో మలుపులు తిరుగుతున్నాడు. ఎక్కడికో నడుస్తున్నాడు. కొంతసేపటికి ఊరిచివరకి వచ్చాడు. అక్కడనుంచి తానూ సుమిత్రా షికారుకు వచ్చే నదివొడ్డుకి వచ్చాడు. అక్కడ అంతా చీకటి. ఏవో కీచురాళ్ళ కూతలు. ఎవరో పరుగెత్తుతూన్నట్టు అస్పష్టమైన ధ్వనులు. ఆకులు - రాలినఆకుల లోంచి తొండలు కదలిన చప్పుళ్లు. నీరసంగా శూన్యంగా ఉన్న చీకటి. అలాగే వెర్రివాడిలా నుంచునిపోయాడు. అతని క్షుభితమనస్సుతో ఏ సంబంధమూ లేకుండా నది చిన్న చిన్న అలలతో ప్రశాంతంగా ప్రవహిస్తోంది. తాటితోపులో చీకటి మరింత చిక్కపడుతోంది.

సుబ్బారావు ఒక్కసారిగా చేతిలోంచి శుభలేఖల్ని జారవిడిచి బావురుమన్నాడు. అతను మొహం రెండు చేతులతోనూ కప్పుకుని ఏడ్చాడు. నేలమీద కూలబడిఏడ్చాడు. అతనికి ఏడుపు ఆగలేదు. వెక్కి వెక్కి ఏడ్చాడు.

ఆ ఏడుపు అక్కడి చప్పుళ్ళతో కలిసి మళ్ళీ విడిగా తడిగా వినబడుతోంది.

ఎదురుగా నదిలో నక్షత్రాలు మినుకు మినుకుమంటూ ప్రతిబింబిస్తున్నాయి. అతని వెనుకాలనే తాటిచెట్లు విధినియోగించిన రక్షకభటులలాగ నిశ్శబ్దంగా కఠినంగా నిలబడి ఉన్నాయి.

జాలిగా తల్లిలాగా సుబ్బారావుని చీకటి చుట్టుకుంది. (అయిపోయింది)★

రాము : ఏరా సోమూ, నీ కిందాక మీ అమ్మగారేదో పెట్టినట్టున్నారు?

సోము : పెట్టారు.

రాము : ఏం పెట్టారు నాకూడా పెడ్తావా?

సోము: ఆ దానికేం. నాకు పెట్టింది చీవాట్లు. కావాలా!!

—బొడ్డుపల్లి కృష్ణావధాని, కొవ్వూరు.



సుఖభవవారి 'శబరి'లో పండరీబాయి.

సినిమా

గిరీశం ఉపన్యాసాలు: 1.

"డామిట్! కథ అడ్డం తిరిగింది"


డామిట్! కథ అడ్డం తిరిగింది. ఇక్కడ ఇంటర్వెల్ పెట్టి తరవాత అడ్డం తిప్పి కాంప్లికేట్ చేసి క్లయిమాక్స్‌కి తోలిదామనుకుంటే—దిందుంపతెగ—ఇక్కడే కాళ్ళు బారజాపేసింది. షేక్స్పియరన్నట్టు—వాట్ టుడూ—దట్, మై డియర్ వెంకటేశం, ఈజ్ ది క్వశ్చన్!

ఏంవాయ్ క్వశ్చన్‌మార్కు వాలకం పడింది?... అదంతేలే. షేక్స్పియర్ అన్నవన్నీ రిపోర్టు చెయ్యడంకన్న అనని వాటికి ముక్కలూ ముక్కున తగిలించేసుకోడం ఈజీగా వుంది. క్వాలిటీ మార్చుమని మేకియవిల్లీ ఊరికే అన్నాడుటోయ్! భస్తే అనడు. ఎవ్రో లిటిగేషనుండబట్టే అన్నాడు.

గిరీశంగాడు కథ రాసువాడో లేదో మాస్పక్కారమ్మని మీమావ పంపాడన్నారు తెలుసుగాని... చెప్పేది విను. అసలు ఫిలింస్టోరీ రాయడం మజాకాకాదు. మీనాన్న రొండింగాంచి రూపాయలేనా సులువుగా ఒలిపాస్తాయి గాని అట్లుడియాలలా కాదు. కథనలా ఒదిలేసి జీవితంలో ఆరితేరినవాడి అనుభవసారం విను. బాగుపడు...ఆలోపల ఒక సిగారందుకో చెబుతా—

ఈమధ్య యూరప్‌నించి రూరిటేనియా రాజావారొచ్చారు గదూ. ఒక్కగంట మాట్లాడాడో లేదో పొలిటీషియన్ల మురాని వెళ్ళగొట్టేసి, మిస్టర్ గిరీశం! సీవ్ మీ...ఓ! సీవ్ మీ ఫ్రమ్ పొలిటీషియన్స్. నువ్వే నిక్కమైన పొలిటీషియన్‌వి. నిన్ను విడిచి ఒక ఘడియకూడా ఉండలేను అన్నాడు—వాట్ టు డూ—పరి శ్రీవారితో రూరిటేనియా వెళ్ళి రెస్టుతీసుకొన్నాం. ఏవిఁ గార్డెన్సు ఏవిఁ పాలెస్‌లూ—అంతా మన టెక్నికలర్ పిక్చర్‌లో డ్రీం సీక్వెన్సులా వుందంటే నమ్ము. అక్కడే ఇందాకటి ఉపక్కచరీ చేసింది... న్యూస్ పేపరువాళ్ళన్నట్టు అందులో 'ఇన్‌సైడ్ డోప్' ఇస్తున్నా విను. మార్నింగ్ గార్డెన్‌లో ఆ పూట బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్నాను—నిన్నూ, బుచ్చమ్మనీ తల్చుకుంటూ—నువ్వంటే ఎంత ఎంజాయ్ చేసేవాడవనీ—చద్దిఅన్నం అనేది కొన్నాళ్ళపాటు తిన్నందుకు షేమ్ షేమ్ అనుకునేవాడివి.

అంతలో వార్నింగ్ లేకుండా రాజావారు చక్కా వచ్చేసి కూచోబడిపోయారు—మిస్టర్ గిరీశం! యూ హావ్ గెస్ అంటూ—ఏఁవుంది. పెద్దవాళ్ళతో మాట్లాడ్డం మజాకా అనుకున్నావా—మీనాన్న దగ్గిర మనిద్దరం గడాగడా ఇంగ్లీషు మాటాడినట్టు కాదు. టాపిక్స్ హైలెవెల్‌లో ఉంటాయి. అంతా హైక్లాసాయె. వెనకటి పరగడుపున టాప్ గేర్‌లో పడి దొరల భాషలో చిక్కు తిప్పుకోకుండా ఫెడీ ఫెడీమని—సినిమావాళ్ళవట్టు డైలాగ్స్ విసిరేసుకోడం మాటలా. ఆ మాటకొస్తే మాటలే గాని, దాన్నిగదా గా ఆ హిస్టరీలో కొటేషన్లు తప్పకుండా గుమ్మడికాయ వంకాయ వగైరా ముక్కల్లా ఎగిరెగిరి పడ్డాయేమో—ఏది గుమ్మడికాయో ఏది వంకాయో కూడా మర్చిపోయాయి—అలా తెల్లమొహం పెట్టకు. సిగ్గుచేటు. ఇది కవిసమయం లే. —ఆ కొటేషన్లు ఒకరి నొకరికి తగిలించేశాం—అటు రాజావారు ఊహూ సిగ్గుపడిపోతున్నారు... ఆ బట్లరు వెధవ రాజావారి వెనకాల తగలడి ముసిముసి నవ్వులు నవ్వుతున్నాడు. ఇహ నాభోరు చక్కదని పసిగట్టి, తమాయించుకునే సరికది పోసేపోయింది.



వాహినివారి 'రాజమకుటం'లో గుమ్మడి, కన్నాంబ, రామారావు.

కథవడి ఎంత కొద్దీ అంత తెలీదుటోయ్. ఆ కొనవాయి అవలించకపోయినా నేను లెక్క చేశాను—హారిని! గిరీశం! పరాయి దేశం వచ్చి తప్పులో కాలేశావోయ్. వాటె ఫూల్ మై కంట్రీమన్ అనుకున్నా. సారీ... అదిగో అదిగో మాశానా—బాటే దెబ్బ తిడాఖాకీ మళ్ళీ రాంగ్ కొశ్చెను పడింది.

తరవాత, మెడియర్ బెంక్ టేకం – మా నాన్న నీచేతో పూట అశనం సాగా పెట్టిస్తే ఎలాటి ప్రాఫౌండ్ తాట్స్ వస్తాయి!... అలాటి వొచ్చాయి. రిపెంటెన్స్‌తో బాధ పడి నా గది అంతా రిసెర్చి చేశాను పచార్లు కొడుతూ. చివరికి, 'గిరీశం! నో యూజ్ ...మె మొరీ పవర్ స్లిప్పవుతోంది. ప్లేటు ఫిరాయించు. చేంజి ద టాక్టిక్స్... అని తీర్మానించుకున్నాను. షేక్స్పియరు గాని అయన ఫాదరు గాని ఎవడైనా సరే కొశ్చెను వాడకు. ఊరికే అనవసరప్పబ్లిసిటీ అఘోరించకు. ఇచ్చినా ఆథరు పేరు చెప్పకు. కొశ్చెనువాడి బాబుసొమ్ము గాదుగా – వాడిసొమ్మే. అంచేత నానిష్టం.

కోశ వాడిపేరిట జనుపడ్డవి నూటికి 90 ఉన్నప్పుడు ఆ మిగతా పదీ బైహార్టు చేసి పారేస్తే బెస్ట్ గదా, సేఫ్టీఫస్ట్ అన్నాడు ఫ్లెమింగ్ వాడు గాబోలు– విడుకోపోయినా ఫర్వాలేదు – కొదవడుగా. కోబోలనుకొని సంతోషిస్తాడు ముండా వాడు పాపం...

చెప్పొచ్చిందేమిటంటే, ఇదంతా కష్టపడి రిసెర్చి చేసి రాసి పారేసినటువి రాయిటర్ రిపోర్టర్ ఇండియా చెవిలో ఊదేశాడు మా అంకులన్నట్టు వాడు పాఠ్యాంశాలా – అంతే ఏకో డ్రామలో దగ్గా నే యూనివర్సిటీల వాళ్ళు మాటు ముట్టేసి మా థీసిస్ మా కివ్వండంటే మా కివ్వండని పిహెచ్. డీలు ఎరపెట్టారు.

మనం పుచ్చుకోలేమనకో, నో అన్నాం ఖచ్చితంగా. షేమ్ అన్నాం ధైర్యంగా. సాగీ అన్నాం క్రూరంగా.

ఇది నాకోసం కాదు. లోక కల్యాణం కోసం — మా బ్రదరిల్లా బెంక టేకంలాటి వాళ్ళకోసం పాపం ఆ అమాయకులు తిప్పలు కొశ్చెన్లు చెప్పి, చెప్పదెబ్బలూ తింటూ ఉంటే—

సినిమాలూ అవీ తీసి రాతా కోతా చేసి గాబ్బదలయేలా ఎడా పెడా ఫెడీ ఫెడీ విమర్శలు తింటూ ఉంటే—

వాళ్ళ సిస్టర్ బుచ్చమ్మ వెన్నలాటి సున్నితమైన హృదయం తమ్ముడి అవస్థ చూసి శోకపడి పోతూ ఉంటే నేను చూడలేను. చూసి భరించలేను. ఇంపాసిబుల్. అంచేత వాళ్ళకే ఈ థీసిస్ అంకితం చేస్తాను. ప్రచారం చేస్తాను. అని చెప్పి, ఆ జనం తెచ్చిన పిహెచ్ డీ లన్నిటినీ డీ డిక్కులు కొట్టుకోమని వదిలేసి వచ్చా.

రేపొద్దున్న నువ్వు ప్రొడ్యూసరై నేను డైరెక్టరై, మన డార్లింగ్ స్వీట్ హార్ట్ బుచ్చమ్మ హీరోయిన్నై పిక్చరు తీయబోతూ ఉంటేగా నేను ఇదంతా వదిలేసి, డిగ్రీల కోసం సన్మానాలకోసం అలా ఊళ్ళ వెంట పడిపోడం—హౌ మాన్—హౌ ఇటీజ్ పాసిబుల్?

అంచేత అబ్బి, అదీకథ.



వరళచిత్రవారి 'మగవారిమాయలు' చిత్రంలో, అమర్ నాథ్, మాధురి.

గిరీశం ఉపన్యాసాలు

అన్నట్టు కథంటే జ్ఞాపకంవచ్చింది. ఇపుడు మనం సెక్స్ టెట్ పిక్చర్ స్టోరీమీంచేగా ఇంతదూరం వచ్చాం. వస్తేవచ్చాంగాని ఎంత ఎడ్యుకేషనోయ్! దాన్ని గదరగ నీ మొహం ఎంత బ్రైటుగా ఉందో నీకేమన్నా అజ తెలుస్తోందా అని—అసలు వాళ్తో మాటాడ్డమే ఓ ఎడ్యుకేషన్; కొందరితో మాట్లాడకపోవడమే ఎడ్యుకేషనైనట్టు. ఎవడో చెప్పాడు ఇంత బ్రిలియంట్ డైలాగన్నాడు! ఎవడేమిటి నేనేకాబోలు. అంతే. నూటికి 90 కొటేషన్లు నావేగా. పాతవాళ్ళు అవుటాఫ్ డేటై ఫేడౌటయిపోతున్నారు..

ఇంతకీ నీబిక్క మొహం ఫేడౌట్ అయితేగాని కథ తెమలదు—కబుర్లు లేకపోతే పనెలా జరుగుతుందోయ్. అసలు కబుర్లున్నాయి కాబట్టే పనిని పనిఅన్నారు. ఇంతసేపు కబుర్లుచెప్పాం గాబట్టే ఇప్పుడు పని చూడాలి అని తెలిసిందిగదా.

కథా కమామిషూ అని ఊరికేవచ్చింది షోయ్! సినిమాల్లో. కమామిషుతోటే వుంది మరి కథంతా. అసలు కథంతా కలిపితే ఎంతటా. తెలుగుఫిలింస్ లో-వస్తుగింజలో అవగింజంత. మదరిల్లా అన్నట్టు—యీ వెంపు మధురవాణి అవెంపు బుచ్చమ్మా నిలబడితే రెండుకళ్లు చాలవు. కావలసినంత కథ పనిగట్టుకురాయటమెందుకు వేరే? వాటేజీనెస్టారీ! కథంటూవుంటే అడ్డమైనవాడూ దాన్ని దుయ్యబడతాడు. అంచేత మనకొద్దు. అజ్ఞానులంతా కథా కాకరకాయా అంటూ తన్నుకుచావనీ, మనకేల—

ఇందులో ఒక గొప్ప సీక్రెట్ ఉందిసుమ్మీ. తెలుసుకో. అజ్ఞానులూ చాదస్తులూవుంటేనే మనం ఘనాఘనాప్లైనపోయేది. వాళ్ళుంటేనే తిట్టేవాళ్లు తిట్టగలిగేది.

తిట్లు తినిందికి ఎవడో ఒకడుంటేనే గదా తిట్టేవాడి ప్రతాపం వెలిగించి ప్రజ్ఞ చేల్పొచ్చు. సంస్కరణ జరపడానికి, పరిమార్చడానికి. మార్చడానికి చెత్తేగదా ముఖ్యం. విడోమారేజెస్ ద్వారా సివిలిజేషన్ పెరగడానికి బాల్యవివాహాలు అవసరమైనట్టే కళాఖండాలు కావాలని ఘోషించడానికి చెత్తసినిమాలు సాలుకు కోలెడు వస్తూనే ఉండాలి. నాలాగ బ్రిలియంట్ థింకర్స్ వాటిమీద లెక్చర్ దంచుతూనే ఉండాలి. ఆ చెత్తలో ఓమోస్తరు వాటికి ప్రయిజులు వస్తూనే ఉండాలి. నాలాటివాళ్ళు మళ్ళీ వాటిమీద లెక్చర్లు దంచుతూనే ఉండాలి. ది సీక్రెట్ ఆఫ్ ప్రోగ్రెస్ — దిస్ వరల్డ్ — మై డియర్ వెంకటేశం—ఇన్ షార్ట్ ఈజ్,...ఈజ్,.

అవునుగాని, ఒక చిన్నపని చేస్తావూ. నేను ఇందాకట్నుంచి ఒకలాగ ఓరకంట చూస్తూన్నా ఈ ఆర్టికల్ కి మొదటి పేజీలో వున్న పోర్ట్రెయిట్ మన్దో కాదో కనబడి చావటం లేదు...ఈ కళ్ళజోడు అంచోటి...ఔట్ ఫీల్డ్ లో కింపని ఆ మనతలూ అవీ చూస్తే పంచెలాగేవుందిగాని, అది కోటన్నా కావచ్చు. దెరార్ ఆల్వేజ్ టూ పాసిబిలిటీస్—ఎప్పుడూ రెండుండాలా అవకాశాలుంటాయి—మొన్న అదేదో హాలీవుడ్ పిక్చర్ లో లావుపాటి విలియరివాడన్నట్టు...అంచేత నువ్వేదో పనున్నట్టు చూడు..మంచి కాదా?...పోన్లే...సెక్స్ టిక్ చేస్తారేమో చూదాం—యూ మస్ట్ బీ ప్రోగ్రెస్ ఫుల్ వెంకటేశం— ఇంకోలా ఉండిందికి వీల్లేపోతే మంచిగానే ఉండమన్నాడు కొంచెంసేపు మరి—అడుగో మీ అంకుల్లొస్తున్నాడు. స్టోరీ ఎంతవరకైందంటాడు గాబోలు—డిస్ట్రిబ్యూటర్లకన్న అన్యాయంగా ఉన్నాడే. అరే అట్నుంచలాగే పోతున్నాడే - అడ్వాన్సు చెపాయించేస్తానవా! అక్కణ్నుంచే ఎలా పసిగట్టాడూ!... ఇప్పుడు మరి కాపగ్స్ లేవే! ఎలాచెపా, సిగార్స్ కి—డామిట్—

★

వార్తావరణం

మహారథి కర్ణ

ధనలక్ష్మీ ఫిలింస్ వారి 'మహారథికర్ణ' గత వారం ఆంధ్రలో విడుదల అయింది. కర్ణుడుగా పృథ్వీరాజ్, కృష్ణుడుగా సాహూ మోదక్ నటించారు. స్వర్ణలత, కె. ఎన్. సింగ్, దుర్గాఖోటే, వసంతరావు పెండార్కర్ మొదలగు వారు పాల్గొన్నారు. తెలుగులో మాటలు పాటలు శాండ్ర సుబ్రహ్మణ్యం వ్రాశారు. పద్యాలు జాషువా కరుణశ్రీ వ్రాశారు. నిర్మాత ఎస్. నరసింహులుగుప్త.

కొత్త చిత్రాలు

విజయవారు కొత్తచిత్రానికి సన్నాహాలు ప్రారంభించారు. ఈసారి జానపదమని తెలుస్తోంది. రచయిత పింగళి నాగేంద్రరావు. దర్శకుడు కె. వి. రెడ్డి.

పెళ్ళినాటి ప్రమాణాలు చిత్రించిన జయంతి నిర్మాత పి. ఎస్. రెడ్డికూడా జానపదానికి ఏర్పాటు చేస్తున్నారు. దీనికీ దర్శకత్వం కె. వి. రెడ్డిగారే నిర్వహిస్తారు. రచయిత పింగళి నాగేంద్రరావు. నటీనటులెవరో తెలియరాలేదు.

నామకరణాలు

వరలక్ష్మీ ఫిలింస్ పేరిట కె. బి. నాగభూషణం నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి "ధర్మవిజయం" అని పేరుపెట్టారు.

జగపతి పిక్చర్స్ వారి తొలిచిత్రానికి 'అన్నపూర్ణ' అని నామకరణం చేశారు.

భరణీవారు బడదీది నవల ఆధారంగా తీస్తున్న చిత్రానికి 'బాటసారి' అని పేరుంచారు.

ఊహాగాన సభలు

అశ్వరాజ్ వారి 'దీపావళి' నిర్మాణం పూర్తికావచ్చింది. మార్చిలో విడుదల కాగలదనుకొంటున్నారు. ఫిబ్రవరిలో విడుదలకు ఇంతకుముందు జరిగిన నిర్ణయాల ప్రకారం రావలసినవాటిలో 'శ్రీకృష్ణ రాయబారం' (21), వాహినీవారి రాజమకుటం (24), రవుతూవారి 'నిత్యకల్యాణం పచ్చతోరణం' (24), ఉన్నాయి. భారతీవారి కులదైవం మార్చిలో వస్తుందనుకొంటున్నారు. మార్చికోసం ఎదురు చూస్తున్న ఇతర చిత్రాలు: జగపతివారి 'అన్నపూర్ణ', అశ్వరాజ్ వారి 'దీపావళి' సరళ చిత్రవారి 'మగవారి మాయలు', వరలక్ష్మీవారి 'ధర్మ విజయం.'

'బాటసారి' ఏప్రిల్ కు రాగలదని తెలుస్తుంది. పోటీ లేకుండా సర్దుకోగల ఏర్పాట్లు జరిగేపక్షంలో పైన చెప్పిన వాటిలో ఒకటో రెండో ఏప్రిల్ కు జరుగవచ్చును.

తలుపుగా ఎదురు చూస్తున్న భరణీవారి 'కాళిదాసు' నిర్మాణం కూడా పూర్తి కావస్తోంది. ఇది ఏప్రిల్ కు విడుదల కావచ్చునని అనుకొంటున్నారు.

కాన్స్ ఉత్సవానికి

కాన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి ఈసారి భారతదేశం తరఫున బిమల్ రాయి చిత్రం 'సుజాత', శాంతారాం 'నవరంగ్' శక్తి సమంత చిత్రం 'ఇన్సాన్ జాగ్ ఉఠా'లను పంపించాలని భారత ఫిలిం ఫెడరేషన్ తీర్మానించింది.

* * *

ప్రపంచచలన చిత్రకళాకారులందరికీ గౌరవనీయుడైన సోవియట్ దర్శకుడు సెర్గీ ఐసెన్‌స్టీన్ ఆఖరు చిత్రం 'ది బోయార్స్ ప్లాట్' గత వారం లండన్‌లోను, న్యూయార్క్‌లోను విడుదల అయింది.

'ఐవాన్ ది టెరిబుల్' పేరిట ఐసెన్‌స్టీన్ సంకల్పించిన మూడు చిత్రాలలో ఇది రెండవది. ఇది పూర్తికాగానే సోవియట్ ప్రభుత్వం స్టాలిన్ హయాంలో దీనిని నిషేధించింది ... మూడవ చిత్రం నిర్మించకుండానే ఐసెన్‌స్టీన్ గతించాడు.

16 ఏళ్ళ తరవాత, 1958 లో రష్యాలో దీనిపై నిషేధం తొలగించారు. లోగడ బ్రుసెల్స్ ఉత్సవంలో ప్రదర్శించినప్పుడు ప్రపంచ చలనచిత్ర కళాకారులంతా దీనిని విశేషంగా ప్రశంసించారు. ★



రవుతూవారి 'నిత్యకల్యాణం పచ్చతోరణం'లో రామకృష్ణ.



ఝాన్సీ ప్రొడక్షన్స్‌వారి 'జన్మహక్కు'లో సి. ఎస్. ఆర్.

★ ఉత్తరాలు ★

(2-వ పేజీ తరువాయి)

బహుశా మూడు నెలలవుతుంది కాబోలు— సెక్సుగూర్చి మీ వారపత్రికలో ఒక వ్యాసం ప్రచురించమని వ్రాయాలనుకున్నాను. కాని, అశ్లీల చదివిన సోదరులు అన్యథా భావిస్తారేమోనని ఆ ఉద్దేశం విరమించుకున్నాను. బహుశా పాఠకుల ఉద్దేశాన్ని గ్రహించినట్టుగా మీరు ఈవారం 27-1-60 సంచికలో 'సెక్సు'గూర్చి విజ్ఞానాత్మకమైన వ్యాసం ప్రచురించారు. ఇందుకు మీకు నా ధన్యవాదాలు.

ఎస్. రంగారావు పట్నాయక్,
జేజమ్మపేట.

* * *

'సెక్సు'గురించిన వ్యాసం ప్రచురించినందుకు చాల సంతోషిస్తున్నాను. సెక్సును గూర్చి బహిరంగంగా, వివరంగా చర్చించడం మంచిదికాని పని. కాని సెక్సువిజ్ఞానం కూడ అవసరమే. చంద్రగారు వ్రాసిన వ్యాసం బాగుంది, కాని కొన్ని పదాలు సామాన్యులకి అర్థమవటం కష్టం. తేలిక పదాలు వాడితే బాగుండేది. ఇటువంటి వ్యాసాలు కూడ ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ప్రచురిస్తున్నందుకు పత్రికా సంపాదకులకి, వివరంగా వ్రాసినందుకు చంద్రగార్కి నా ధన్యవాదాలు.

ఈదుపల్లి వెంకటేశ్వరరావు, ఏలూరు.

* * *

ఎంతో ప్రజాదరణపొంది ఎన్నియో సంవత్సరాలనుండి తెలుగుదేశంలో మంచి పేరు గడించిన "ఆంధ్రసచిత్ర వారపత్రిక"లో సెక్సునుగురించిన వ్యాసములు ప్రచురించుటచూచి చాలా బాధపడితిని. ఈ సెక్సు విషయాలు మీ సచిత్రవారపత్రికలో రానీయకుండా వుంటే ఎంతో మంచిది.

భవాని వెంకటనరసింహమూర్తి,
న్యూఢిల్లీ.

మీ మనస్తత్వానికి గీటురాయి

మీరు ప్రచురించిన "మీ మనస్తత్వానికి గీటురాయి" అనునది వ్యక్తుల మనస్తత్వాలను కనుగొనుటకు సరియైన గీటురాయి. ఈ విషయమై మీరు చదువరులకు అభినందనపాత్రులు అగుచున్నారు. ఇదేవిధముగ ఇంకను కొన్ని ప్రశ్నావళులు ప్రచురించగలరని భావించుచున్నాను.

జాసరి హనుమంతరావు,
గుంటూరు.

* * *

అభినవతిక్కన తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారినిగూర్చి మీరు వ్రాసిన పరిచయ వ్యాసము ప్రశంసనీయముగా నున్నది. కాని "చౌదరిగారి కవిత్వంలో తిక్కన ముద్రతక్కువ." అని వ్రాయుట అపార్థమును గల్పించుచున్నది. చౌదరిగారి "బాపూజీ-ఆత్మకథ"లో తిక్కనముద్ర బహుళముగా, స్పష్టముగా కన్పించుచున్నది ఆ మహోదార కావ్యమును జూచి "తిలకరచన" చేసిన శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు. "నైతము చౌదరిగారికి తిక్కన మార్గమునందు ఆసక్తియు కలదని చెప్పనైనది."

ఎస్. వి. ప్రకాశరావు,
విజయవాడ.

అత్తలూ—కోడళ్ళూ

27-1-60 పత్రికలో సోదరి విజయలక్ష్మిగారు వ్రాసిన, "అత్తలూ—కోడళ్ళూ" అనే వ్యాసము నాకెంతో నచ్చినది. వారికి నా హృదయపూర్వక అభినందనములు ఈపత్రిక ద్వారా తెలుపుతున్నాను. "స్త్రీకి భర్త దైవముకదా! అటువంటి దైవానికి జన్మనిచ్చి, పెంచి పెద్దచేసిన తల్లికి కోడండ్రూ ఎంతగా ఋణపడివుంటారో"... ఈ సంగతి అందరు సోదరీమణులు గ్రహించినపుడు, మనకు ఈ "అత్తలూ—కోడళ్ళూ" అనే సమస్యే వుండదు. ఇలా వ్రాస్తున్నందుకు క్షమించి, కొంతమంది సోదరీమణులు కోపగించుకోవద్దు... జీవితాన్ని స్వర్గముచేసినా, నరకముచేసినా, అంతా స్త్రీ చేతులోనే వుంది.

అజ్ఞానములోనున్న సోదరీమణులకు, కనువిప్పుకలిగేలాగ, ఇకముందు ముందుకూడ, ఈ సోదరి విజ్ఞానదాయకమైన వ్యాసాలు వ్రాయవలెనని కోరుతున్నాను. "అనూరాధ డైరీ," "నరకసేవ"కూడ నన్నెంతగానో ఆకర్షించినవి.

శ్రీమతి వి. ఉషారాణి, నంద్యాల.

* * *

వ్యాసం చక్కగా ఉంది. కాని నలుగురు మరుదులు, ఐదుగురు ఆడపడుచులుగల యింట్లో యిలా వ్యవహరించడం కష్టసాధ్యం మరొకవిషయం సంభవిస్తుంది. పవిత్రంగా రయితే వారిధోరణి మరోవిధంగా ఉంటుంది. వారి మనస్సుకు నచ్చినట్లు సంచరిస్తే ఒక బాధ—అలా సంచరించకపోతే మరొక బాధ—అటువంటి యిళ్లలో భర్తలు భార్యలయొక్క కష్టసుఖాలను దృష్టిలో నుంచుకొని మెలగాలి. భర్త, తన తల్లిదండ్రులయందు భక్తి విశ్వాసములుగలవాడుగా ఉండి, అటువారికి, ఇటుభార్యకు సంతృప్తికరంగా మెలగడం కష్టసాధ్యము. అటువంటియిళ్లలో కోడళ్లు యేవిధంగా సంచరించాలి!

రచయిత్రిగారు మరోవిధంగా, తలవక, కేవలం సంబంధానిక్కి తీసినచో యీ ప్రశ్న వేయాలని భావించి సమాధానమిస్తే కృతజ్ఞురాలను—

శ్రీమతి: వి. రాజ్యలక్ష్మి నారాయణి,
పార్వతీపురం.

సుందరత, సుఖజీవనం

వారపత్రికలో "సుందరత, సుఖజీవనం" అన్న వ్యాసం చాలాబాగుంది. మధ్యతరగతి (ముఖ్యంగా పిల్లలతో యమయాతనపడే) మగువలు ఈవ్యాసం చదివి ఆచరిస్తే సుందరతేకాక, సుఖజీవనంకూడా కలుగుతుందని రచయిత్రిగారు చక్కగా వివరించి వ్రాశారు.

సంపెళ్ల జంబుకేశ్వరిదేవి, కర్నూలు.

* * *

27-1-60 పత్రిక 12లో సీతగారు వ్రాసిన "మనుష్యుల వ్యవహారాలు" అను వ్యాసం చాల బాగున్నది. నేడు సహజముగా అద్దెయిండ్లలో జరుగుచున్న విషయములు యివి. ఇల్లు యిద్దరు, ముగ్గురు కాకుండా ఒకరికే అద్దెకు యిచ్చినా యిదే గొడవ. వారు యింటిని తమ స్వంత యిల్లుగా చూచుకోరు. పోతే యింటి యజమాని పోరాడు. పాత రూమ్సు వున్నా, రాత్రులందు యింటిలో, (భయముచేత కాబోలు) కొత్త రూమ్సులోనికి వచ్చి ముఖాలు, కాళ్ళు కడుక్కొనే గదులలో కడిగేస్తున్నారు. గుణపాఠాలు నేర్పే వ్యాసము వ్రాసినందుకు సీతగారికి, అటువంటిదానిని ప్రచురించినందుకు మీ పత్రికకు నా హృదయపూర్వక అభినందనాలు.

వి. సీతాపతిరావు,
నాత్రేరు.

* * *

"పద్మశ్రీ"గారు వ్రాసిన మన మహిళా సభలు చాలబాగుంది. ఇప్పుడు ప్రభుత్వము వారు వారిద్వారా యించుమించుగా ప్రతిపల్లెలోను యీమహిళాసభలు ఏర్పాటుచేస్తున్నారు. వాటికి కుట్టుపని నేర్పే వారినికూడ నియమిస్తున్నారు. యీ సెంటర్లద్వారా అన్ని రకాలైన కుట్లు, అల్లికలు నేర్చుకోవచ్చు. ప్రతి ఆడవార్కి అవి నేర్చుకొనుట చాల అవసరం. ముఖ్యముగా "పద్మశ్రీ"గారు చెప్పినట్లు మధ్యతరగతి కుటుంబీకులకు ఆర్థికంగా చాల సహాయపడ గలవని, నా నమ్మకం. కుట్టుకూలి తగ్గించుకొనుటేకాక, స్వెటర్సువగైరాలు స్వల్పములో తయారు చేసుకొనుటద్వారా మంచి ఆదాయం చేసినవారవుతారు. కనుక ప్రతివారు తప్పక మహిళామండలికి పోయి ప్రభుత్వం వారు పెట్టిన ఆదర్శానికి అనుకూలత యీయవల్సివుంది.

పోలారావు, పిఠాపురం.

ఉత్తరాలు

వి. సీతారామమ్మగారు వ్రాసిన "సుందరతి, సుభాషితం" అను వ్యాసము బాగానే ఉన్నది కాని గ్రామఫోను రికార్డులాగా అంత స్పీడుగా చెప్పేశారు. ఇంకొంచెము వివరంగా వ్రాసినట్లయితే యింకా బాగుండేదనుకున్నాను.

లలిత
కొప్పరపురం.

21-1-60 ఆంధ్రపత్రికలో వి. సీతారామమ్మగారు వ్రాసిన "సుందరత సుభాషితము" అనే వ్యాసము బాలబాగుంది. ఇటువంటి వ్యాసము వ్రాసి ఆంధ్రపాఠకులకు అందజేసిన సీతారామమ్మగారికి నా నమస్కారాలు.

సీతగారి "ఉమ్మడి వ్యవహారాలు" అను వ్యాసము కూడ బాగుంది. ఉమ్మడి వ్యవహారాలు ఉన్నవారికి ఇది బాగా సహాయకారిగా ఉపయోగపడుతుంది.

కుమారి ఎమ్. రాధాకృష్ణవేణి,
తాపేశ్వరము. ★

క్రీడా రంగం:

ఆస్ట్రేలియా విజయం

కలకత్తాలో జరిగిన ఆఖరి టెస్ట్ డ్రా అయినది. రెండు టెస్టులలో గెలుపొంది ఉన్న కారణంచేత మొత్తంమీద ఈ పర్యాయం ఆస్ట్రేలియాకే విజయం లభించినది. భారతీయులు ఒక్క టెస్ట్‌లో మాత్రమే గెలిచారు. తతిమ్మా రెండు డ్రా అయినవి.

ఈ టెస్ట్ పోటీల ఫలితం మనదేశానికి ఏ విధంగానూ అవమాన భాజనం అయినది కాదు. మన ఆటగాళ్ళను స్వదేశంలోనే వెస్ట్ ఇండీస్ బృందం ఓడించారు. ఆతరువాత మనవారు ఇంగ్లండుచేత ఘోరమైన పరాజయానికి గురిఅయినారు. ఇంగ్లండును అవలీలగా ఓడించి ఉన్న ఆస్ట్రేలియా బృందాన్ని మన ఆటగాళ్లు ఓడించగలరని మన మిత్రులు సహితం కలలోఅయినా ఊహించి ఉండరు. అలాంటిది కేవలం ఒక్క టెస్ట్ మేడాల్లో మాత్రమే ఓడిపోవడంకాక ఒకసారి ఆస్ట్రేలియాను ఓడించినందుకు మన ఆటగాళ్ళను అభినందించక తప్పదు.

ఆఖరి టెస్ట్ మకుటప్రాయంగా ఉన్నది. అనేక కారణాలచేత చిరస్మరణీయమైనది. మొదటి ఇన్నింగ్స్‌లో మన ఆటగాళ్లు ఎదిరిపక్షం బౌలర్లను ప్రతిఘటించలేకపోయారు. ఆస్ట్రేలియా ఆధిక్యం సాధించినది. మన జట్టు ఓడిపోయే స్థితి ఏర్పడినది. అలాంటి సమయంలో హైదరాబాదు ఆటగాడు ఎమ్. ఎల్. జయసింహ బాటింగ్ ప్రారంభించాడు. పెట్టనికోటలా



ఎమ్. ఎల్. జయసింహ

తన దేశాన్ని అపజయంనుండి కాపాడి నిలిచినాడు. ఎంతో కొంతసేపు ఆటసాగిన అయిదు రోజులలోనూ బాట్ చేసినాడు.

కలకత్తాలో, అంతకుముందు మద్రాసులో మన లోపాలు బయటపడినవి. నారీ కంట్రాక్టర్ ఎన్నిక అయిన ఓపెనర్‌గా కీర్తి ఆర్జించితే పంకజ్ రాయ్ ఆ స్థానం ఆక్రమించ తగదని రుజావు అయినది. ఆ లోపాన్ని జయసింహ తీర్చగలడు. సుందరం సమర్థుడే అయినా ఓపెన్ చేయలేరు. కనుక తరువాతి స్థానాలకుమాత్రమే తగును. కేగ్, కెన్నీ, బోర్డే ఏదేశం తరఫున అయినా ఆడగలవారు.

బౌలింగ్‌లోనేమి, బాటింగులోనేమి అణుమాత్రం అయినా సామర్థ్యం ప్రదర్శించని జి. ఎస్. రామ్‌చంద్ ఇంతటితో టెస్టు క్రికెట్ నుంచి విరమించుకోవడం ఆయనకు, దేశానికి కూడా మంచిది.

ఫీల్డింగ్‌లో నిరంతర పరిశ్రమతో మన ఆటగాళ్ళు సముచితమైన ప్రజ్ఞ అలవరచుకోవడంకూడా అవశ్యకం.

నద్కర్ణి, దేశాయ్, బోర్డే బౌలింగులో నిజంగా సమర్థులు. పటేల్ సామర్థ్యం మాటింగ్ వికెట్ మీదనే అనేదికూడా కాన్పూర్ మినహాగా తతిమ్మా టెస్టులలో అతడు ఎదిరిపక్షం ఆటగాళ్ళను నిర్జించలేకపోవడంవల్ల స్పష్టం అయినది.

ఏమైనా సమర్థులు అయిన కొందరు ఆటగాళ్ళు ఆధారంగా అనతికాలంలో ఎన్నికైన జట్టు మనదేశంలో తయారు కాగలదని ఆశించవచ్చు. ఇందుకు ముఖ్యంగా యువకులమీదనే ఆధారపడవలసి ఉన్నది.

—కామరాజు.

చదరంగం

16 వ సమస్యకు పరిష్కారం

1. ఏ—మకు 2.
రా—ను 3 అయితే; 2. మ—గు 3 షా.
రా × గు అయితే; 2. ఏ—రా 2.
రా—రా 5 అయితే; 2. మ—క 3.
రా—ను 5 అయితే; 2. రా—క 5.

ఎన్. జి. వో.

(12 పేజీ వ తరువాయి)

అప్పన వొచ్చి కాళిదాసుతో 'బాబుగారు ఊళ్లో అంతా ఏమనుకుంటుండారో యిన్నారా?' అని అడిగాడు. కాళిదాసు ఉత్కంఠతో తలపైకెత్తి 'ఏమనుకుంటున్నారు?' అని అడిగాడు. అతడు ముసిముసి నవ్వులు నవ్వుతూ "మీరేమో బలే తెలివి గలవోళ్ళంటండి, మీకు జీతం కాస్తా జాస్తిగా వుంటదని అనుకుంటుండారు. అబ్బో యింకా కానా చెప్పుకుంటుండారు లేండి" అన్నాడు.

అదివిని కాళిదాసు దర్జాగా ఠీవిగా గర్వంగా నవ్వుకున్నాడు. అవతలివైపు గుమ్మంచాటున నిలుచుని వున్న ఆ అమ్మాయి అతడు తనవైపు తిరుగుతున్నాడని తెలుసుకుని గబగబా యింట్లోకి పోయింది.

మర్నాడు సాయంకాలం కాళిదాసు, విస్తృతంగా తను వేసుకున్న ప్రణాళిక ననుసరించి ఉపన్యాసం మొదలు పెట్టాడు,


"మనం మనదేశాన్ని గురించి తెలుసుకునే ముందు, మనం నివసిస్తున్న యీ భూమిని గురించి యితరదేశాలను గురించీ తెలుసుకోవటం చాలాఅవసరం. ఈభూమి (అంటూ బల్లమీదవున్న గ్లోబును చూపిస్తూ, వెలక్కాయవలె గుండ్రంగావుంది. అదిగంటకు వెయ్యిమైళ్ళ వేగంతో తనచుట్టూతాను తిరుగుతూ సూర్యుడిచుట్టూ తిరుగుతున్నది."

ఇంతవరకూ కాగానే శ్రోతలలోనుంచి ఒకడు 'ఓర్నాయినో' అని ఆశ్చర్యపోయాడు. వాడపేరు రంగన్న. ఇరవైరెండేళ్లవాడు. ఊళ్లో అందరూ అతన్ని మొండిఘటమని అంటూ వుంటారు. వాడు ఆశ్చర్యంతో కాళిదాసుతో 'అదేంది బాబుగారూ! భూమి ఎలక్కాయమల్లే ఉండి 'స్పీటు'గా దొల్లుతున్నదని అంటుండారే" అన్నాడు. కాళిదాసు అతనితో "అవును. నిజం. భూమి గుండ్రంగా వుంది. వెలక్కాయనెప్పుడూ చూలేదూ?" అన్నాడు. వాడు మళ్ళీ "అదిసరే. నే వెలక్కాయను చూసినాను. అది గుండ్రంగానే ఉంటది. అయితే ఎలక్కాయ గుండ్రంగా ఉందిగాబట్టి భూమి గుండ్రంగా ఎందుకుండాలి? మీరట్లా సెప్తున్నారు" అన్నాడు.

కాళిదాసు కొద్దిగా ఆశ్చర్యపోయాడు. అతనికి మళ్లీ తనస్నేహితుల మాటలు జ్ఞాపకం వచ్చాయి అతను తమాయించుకుని "అర్రే! నీకేం అర్థం అయ్యేందుకే అలా చెప్పాను. భూమి గుండ్రంగా వుందని మన పురాణాల్లో కూడా వ్రాసివుంది. 'కపిత్థాకారం భూగోళం' అని చెప్పారు. అంటే భూమి వెలక్కాయలా వుందని అర్థం."

రంగన్న మళ్ళీ "అయితే మనముండే యీ నేల వెయ్యిమైళ్ల 'స్పీటు' తో తిరుగుతా వుందని అంటిరే. మరి మనకు తెలవకుండా ఎట్టా తిరుగుద్ది? ఒకమడిసి 'బయస్కోల్' మీద పోతావుంటే, ఆ 'స్పీటు'కే మనకు కదులుతుండట్టు తెలుస్తాదికదా!" అని కాస్త గర్వంగా "నేను కాన్నాళ్ల కిందట మా బావమరిది 'బయస్కోలు' ఎక్కి తిరిగినా లేండి. మరి అట్టాంటప్పుడు భూమి కదులుతా వుంటే మనకెందుకు తెలవదూ అంట?" అని అడిగాడు.

ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 15



ఆధారాలు

అడ్డము

1. జారదు చివరకట్టిన పుష్పం.
4. పదకొండు అడ్డానికి మరో పేరు.
7. రుచిరము మధ్య.
8. గోదావరిలోటిలో ఉంటే సైరు
9. శైలము.
11. అట్నుంచి జరిగి సినిమాతార
13. నూతిలో ఊట.
14. అచ్చేసిన కావ్యం కాదోయ్. అది వ్రాసిన రచయిత ఎవ్వడు?
16. నాకటిలో తోట.
18. రజని విరోధిని కనుక్కోండి
19. తప్పించుకునే దారవు ఉంటే ఇది కలిగినా భయంలేదు.
21. ముదుసలి.
22. కరికి పులుల మందలో శత్రువులు.

నిలువు

1. ఇది చెరుపు కాదు.
2. వ్యాకరణములో ఖండించుట.
3. 21 అడ్డం తాలూకు గుణం.
4. ఉత్తరియంలో శిష్య పద్యవచ్చు.
5. ఎవడైతే నేం, దేవతల శత్రువు.
6. విరిసిన పుష్పం.
9. రుచి.
11. నూతికి ఉండాల్సింది.
12. ఇది 8 నిలువే.
13. కుటుంబములాంటిదేగాని కష్టమైనది.
15. వరగులు కానివారు.
17. నేల ఖరీదు.
19. బహిష్కారం.
20. గాడి పట్టణం.

14 వ నుడికట్టుకు జవాబులు

1పి	2నీ	వా	3రి	■	4కా	వ	5ర	ము
■	హా	■	6పి	7ల	క	■	భ	■
8మ	ర	■	■	త్మ	■	■	9ప	భ
10జా	ము	■	11శ	క	12లం	■	13ము	క్తి
■	■	14నే	త	■	15గ	తం	■	■
16రి	17అ	■	18కం	19గా	రు	■	20కు	21హ
22గి	త్రి	■	■	య	■	■	23తూ	ణం
■	గా	■	24మా	ని	25ని	■	హ	■
26త	రు	వా	త	■	27అ	క	లం	కం

ఎన్. ఇ. వో.

పడకవరసలో కూర్చుని "ఏం రామయ్యా! ఆ కొలనొడ్డున ఆరెకరం కొనాలనిపించిందంటగా." అని అడిగిన బంగారయ్యను, "ఇక చెప్పేదేముందయ్యా! అదెందో యిందాము" అని రామయ్య ముందలించాడు.

కాళిదాసు ఆనాడు చీకటిపడినా కూడా రంగన్నకూ మిగతావారికీ ఆ విషయం అర్థమయ్యేట్లు వివరించాడు. అందరూ లేచే సరికి చంద్రుడు చల్లని వెన్నెలను భూమి మీదికి ప్రసారం చేస్తున్నాడు.

రంగన్న గుడ్డ దులుపుకుని లేచిపోతూ "ఏందో వనుకున్నా ఈ పంతులు గట్టివాడే బాబాయ్!" అన్నాడు బంగారయ్యతో.

ఆ తర్వాత రోజూ పగటిపూట పిల్లలు క్యారమ్సు మొదలైన ఆటలు ఆడుకునేందుకు వొచ్చేవారు. పగలల్లా కాళిదాసుకు వారితో సరిపోయేది.

పదిరోజుల తర్వాత ఒకనాడు పిల్లలందరూ తలా వొక ఆటా ఆడుకుంటూ వుండగా ముగ్గురుపిల్లలు వాకిట్లో నిలబడి భయం భయంగా లోపలికి తొంగిచూస్తున్నారు. కాళిదాసు వాళ్లను గుర్తించాడు. తాను వూరికి మొదటి సారిగా వొచ్చిననాడు 'కరణంగారి యిల్లు చూపించమ'ని అడిగితే ఎవరిదో యిల్లు చూపించి తన భంగపాటు చూసి నవ్విన పిల్లలువారు. కాళిదాసు వారిని చూసి ఇక్కడకూడా అందరు పిల్లలూ ఆటలాడుకునేందుకు వొస్తూవుంటే వీరు ముగ్గురూ తన భయంవల్ల రాలేదని అనుకున్నాడు. ఆతడు తర్వాత వారిని బుజ్జగించి లోపలికి తీసుకుపోయి మిగిలిన పిల్లలతో చేర్చాడు. కొద్దిసేపట్లోనే బెరుకుతగ్గి వారు మిగిలిన పిల్లలతో ఆడుకోవటం ప్రారంభించారు.

రోజులు ఉత్సాహంగా గడుస్తున్నాయి. పౌర్ణమి మళ్ళీ నియమంలో వొచ్చేసింది. చంద్రుడు ఆకాశంలో తెల్లగా వెలిగిపోతున్నాడు. తెల్లని వెన్నెల పువ్వుపువ్వులా ప్రపంచమంతటా వ్యాపించింది, ఆ రాత్రి కాళిదాసు ఆ యింటి పెరట్లో సన్నజాజి పందిరి క్రింద కుర్చీలో కూర్చుని వుండగా 'భోజనానికి రమ్మంటున్నారు!' అంటూ ప్రమీల వచ్చింది. ఆ అమ్మాయి అప్సరసలా వుంది. తెల్లని వెన్నెలలో మెరుపుతీగలా వుంది. కాళిదాసు, ఏదో సినిమాలో డైలాగులు గుర్తుకు తెచ్చుకుని, ఆ అమ్మాయితో "నువ్వు దొంగవు. నా హృదయం దొంగిలించావు. బదులుగా నీ హృదయం నాకిచ్చెయ్యి. నాకు న్యాయం జరుగుతుంది. లేకపోతే నేను జీవించలేను" అన్నాడు. ఆ అమ్మాయి ముందు సిగ్గుపడి తర్వాత పకపక నవ్వి 'పిచ్చి' అంటూ పరిగెత్తిపోయింది.


మర్నాటి మధ్యాహ్నం ఆఅమ్మాయి కాఫీ తెచ్చి అతనికి యిస్తూ ఒక కవరు అతని చేతికిచ్చింది. కాళిదాసు 'ఏమిటిది?' అని అడిగాడు. "మా నాన్నగారు మీ నాన్నగారికి పంపించిన ఉత్తరం" అని చెప్పిందా అమ్మాయి.

కాళిదాసు ఉత్తరంతీసి యిట్లా చదువుకున్నాడు. "మిత్రుడు రామచంద్రయ్యకు ప్రసాదరావు వ్రాయునది. ఇక్కడ అంతా క్షేమం. నీ దగ్గరినుంచి జాబువచ్చి చాలా దినములైనది. ఈ సారి విశేషమేమంటే యీ ఉత్తరం తెచ్చిన చిరంజీవి మా పుత్రుడు. మొన్ననే బి. ఎ. ప్యాసై నిన్ననే ఉద్యోగం సంపాదించాడు. అదృష్టవశాత్తు గవర్నమెంటువారు మీ వూళ్లోనే N.E.O.గా వేశారు. నీవు ఆడపిల్ల పుట్టగానే రిజర్వు చేసుకున్నావు. కాబట్టి నాకు వీడి వివాహ విషయమై చింతలేదు. వాడు ఎంత తెలివి గలవాడో అంత అమాయకుడు. జాగ్రత్తగా చూసుకో. నీవు ఉత్తరం వ్రాసినప్పుడు రాగలవాడను, ఇట్లు, ప్రసాదరావు."

ఉత్తరం పూర్తిచేసి తలఎత్తేసరికి ప్రమీల అక్కడలేదు. కాళిదాసు సంతోషంతో కాఫీ తాగబోగా అతని నోరు కాలింది.

మరో వారంరోజుల్లో కాళిదాసు పాలిటి సింహంఅయిన వాళ్ళనాన్న వచ్చాడు. ఇప్పుడాయన సింహంలా లేదు. లేగదూడలను సముదాయిస్తున్న గంగిగోవులావున్నాడు. అవూళ్ళో వారికి అనుకున్నట్టుగానే భోజనాల రద్దీ తగిలింది. ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press6 & 7 Thambu Chetty Street Madras-1 Editor S. Sambhu Prasad..



మధుపాయి

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.